ఆంధ్ర సచిత్ర వార

పత్రిక

40 పైసలు

27-9-68



ఆ స్వచ్ఛమైన మనోహరమైన తెల్ల తనానికి



లయన్ బ్రాండ్

విక్టోరియా బ్లూ ఒ ఒ బి (OOB)


(ప్రశస్తమైన ముదురు నీలం)


అవును, కొంచం విక్టోరియా బ్లూ ఒఒబి మీ తెల్ల బట్టలకు అద్భుతమైన ప్రత్యేకత నిస్తుంది! వాటికి మిఱుమిట్లు కొలిపే తెల్లతనాన్ని చేకూర్చుతుంది. మీ చొక్కాలకు, చీరెలకు, దుప్పట్లకు అటివచ్చే విధంగా అదనపు తెలుపునిచ్చే పద్ధతి !

తయారుచేయువారు: అల్ట్రామరైన్ అండ్ పిగ్మెంట్స్ లిమిటెడ్ అంబత్తూర్, మద్రాస్-53.


సోల్ సెల్లింగ్ ఏజంట్సు: కెంమ్ డైన్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు-1.

VAPI:UP:2/68 TEL





మరఫీ
మున్నా
నుంచి
యిప్పుడే వెలువడినట్టి
గొప్ప
స్వల్పధరలో
రూ. 110/-*
murphy
munna
మున్నా
మోడల్ టిబి 0115
ఈదినమే
ఈ ఆనందదాయకమైనదానిని
మీ గృహమునకు గొంపోవుడు
మరఫీ యిప్పుడు మీకు చాల అందమైన మీడి యంవేవ్‌లో మరొక ట్రాన్సిస్టర్‌ను అనుగ్రహిస్తున్నది — మున్నా. స్టేషన్‌లను దోషరహితంగా, బిగ్గరగా ఆకర్షించును. చాలశక్తిగలది. యితరశబ్దములు లేనట్టి రిసిప్షన్ గలది. ప్రతిస్థలమందు తేలికగాదొరకుచున్నట్టి 4 బేటరీలు వాడ బడుచున్నవి.
*విక్రయపుపన్ను, మరియితరయే స్థానిక పుపన్ను లున్నా అదనము. (ధర బేటరీలు లేకుండానే)
NAS 331
మరఫీ — ఇంటిలో అందరి ఆహ్లాదమునకు!


త్వరలో!
అక్కినేని సోమేశ్వరరావు సమర్పించు
సూర్యచిత్రా వారి
పెళ్లిరోజు
దర్శకత్వం
మానాపురం
నిర్మాతలు
M.S. శ్రీరామ్
K. నాగేశ్వరరావు
నార్త్ ఆంధ్ర: తూర్పుగోదావరి, విశాఖపట్నం.
శ్రీకాకుళం జిల్లా: అప్సర పిక్చర్స్. రాజమండ్రి
సౌత్ ఆంధ్ర: పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు,
నెల్లూరు జిల్లా: శ్రీనటరాజ్ పిక్చర్స్ - విజయవాడ
సీడెడ్: గౌరి. గుంతకల్లు
SUVARNA

సినిమా

"తన నిశ్చితాభిప్రాయాన్ని పత్రికా ముఖంగా వెల్లడించానని" అంటూ, శ్రీ శ్రీనివాస్ 20.9.68 సంచికలో, నా లేఖకు సమాధానం వ్రాశారు.

శ్రీ శ్రీనివాస్ ఒక వ్యక్తియే గావచ్చుగాని, పరిశ్రమకు, మాలాంటి పారిశ్రామికులకు సంబంధించినంతవరకు విలువైన, గౌరవప్రదమైన ఆంధ్ర సచిత్రవారపత్రిక యొక్క విలేఖరి, పరిశ్రమ దృష్టిలో కూడ ఆయన పత్రికా ప్రతినిధే. ఆయన వ్యక్తిత్వంతో పరిశ్రమలో ఎవ్వరికి సంబంధం లేదు.

అందువల్ల ఒక పత్రిక తరపున వ్రాస్తూ, అసత్యాలయిన తన అభిప్రాయాలను ప్రకటించబూనటం నేను యీ తరుణంలో అభినందించాలా?

నాకు అందరిపట్ల సమానంగానే గాఢాభిమానం వుంది. కాని ధర్మాధర్మాల విచారణలో అభిమానాలకు, ఆత్మీయతలకు స్థానములేదు.

(యం.సత్యం,జైహింద్ స్టూడియోస్,మద్రాసు17)

కథలు

16—8—68 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన "ఒక్కగాడుగులు" కథ చాలబాగున్నది. సంక్షిప్తముగా ముగింపు బాగున్నది. ఇంత చక్కటి కథ రచించిన ప్రసాద్ గారు అభినందనీయులు.

—గుంటూరు సూర్యకాంతము. (విశాఖపట్నం.)

*   *   *

30—8—68 ఆంధ్రసచిత్ర వారపత్రికలో శ్రీ బి. వనజాశరణ్ వ్రాసిన ఉత్తరాన్నిబట్టి చూస్తే, అత్తలూరి వెంకటరత్నంగారి "సంస్కారానికి సంకెళ్ళు" పెద్దకథను సరిగా అర్థం చేసుకోలేదని చెప్పాలి. కోరిక అనేది మనిషిలోని మానవత్వాన్ని రూపు మాపి పశువుగా మారుస్తుంది. కోరికల్ని జయించిన నాడు మానవుడు మహోన్నతుడవుతాడు. మానవ సహజమైన కోర్కెలను అదుపులో పెట్టుకోలేక, వాటిని జయించలేక భర్త సంస్కారానికి సంకెళ్ళు వేసి తన నూరేళ్ళ జీవితాన్ని, పండంటి సంసారాన్ని పాడు చేసుకున్న శ్యామల ఈనాటి సంఘంలో చాలా మంది స్త్రీలకు ప్రతినిధి. భార్యను కేవలం వంటింటికుందేలుగాను తన అవసరాలకు ఉపయోగ పడే విలాసవస్తువుగాను చూడక, ఆమె వ్యక్తిత్వానికి, అభిప్రాయాలకు విలువనిస్తూ, అర్ధాంగిగా గౌరవించాలన్న రమణ మూర్తులు లేరనటం సమంజసం కాదు. శ్యామల ఆ సంస్కారానికి సరియైన రూపు రేఖలు దిద్దలేక, అర్థం చేసుకోలేక చెడిపోయింది. అంతేకాని శ్యామల వక్రమార్గం పట్టటానికి కారణం రమణమూర్తి అనటం భావ్యంగా లేదు. నేటి వివాహ వ్యవస్థమీద నమ్మకం కుదరని మనిషి జగన్నాథం. అంతే.

ఉత్తరాలు

శ్రీ వనజాశరణ్ వ్రాసిన ఉత్తరం చూసిన తర్వాత మీకు వ్రాయలనిపించింది. ఇంత మంచి కథను అందించిన అత్తలూరి వెంకటరత్నం గారికి నా ధన్యవాదాలు.

—దుర్గా ప్రసాద్ (విశాఖపట్నం.)

సీరియల్

ఉన్నవ విజయలక్ష్మిగారు రచించిన "సుజాత" సీరియల్ ప్రారంభంలోనే పాఠకుల హృదయమును మారగొన్నది. మొగలిపొదలు" సీరియల్ కూడ చక్కగ యున్నది.

దొడ్ల శకుంతల, (తిరుచానూరు)

*   *   *

ఈ వారం (6—9—68) సంచిక యందు, కార్టూనులు చక్కని హాస్యముతో వున్నవి. 'సిగ్గు తెరలు' కథలో సీత పాత్రద్వారా చక్కని హాస్యమును ద్వివేదుల సోమనాథశాస్త్రిగారు అందించినారు. వారికి మా అభినందనములు.

సీరియల్సులో ఉన్నవ విజయలక్ష్మిగారి "సుజాత" మొదటి నుంచి చాలా బాగుంటున్నది. మొగలి పొదలులోని శ్రీనివాస్, రాజేశ్వరి పాత్రలు బాగున్నవి.

వెలగపూడి బుజ్జి అండ్ ఫ్రండ్సు, (కశ్మీర్)

ముఖచిత్రం

20—9—68 ఆంధ్రసచిత్ర వారపత్రికలో నా ముఖచిత్రం ఎంతో బాగుంది కాని నా పేరు మాత్రం ప్రచురించలేదు. అందుమూలంగా మీకు నేను ఈ ఉత్తరం వ్రాసేను. ఎందుకు నా పేరు వేయలేదు?

బేబీ రోజా రమణి, (మద్రాసు)

గమనిక

ఆంధ్రసచిత్రవారపత్రిక 20-9-68 తేదీ సంచిక ముఖచిత్రం 'నిన్నే పెళ్ళాడుతా'లో భారతి అని కొన్ని కాపీలలో పొరపాటున ప్రచురింపబడినది. గతవారం ముఖచిత్రం బాలనటి బేబి రోజారమణి అని పాఠకులు గమనించ గోరుతున్నాము. పొరపాటుకి చింతిస్తున్నాము.

—సం.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 27—9—'68
కీలకనామ సం॥ ఆశ్వయుజ మాసం శు. షష్ఠి

సంపుటము : 61 సంచిక : 5

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్


సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


సరే, మేము దూరంగా వుంటాం
ప్రాంగ్ ప్రాంతం నుంచి రష్యా సైన్యాల తరలింపు
రాష్ట్రంలో రాష్ట్రం
అస్సాం
టిబెట్టు లాగా
అధికారం
టిబెట్
భారత దేశం
చిన్న కారు పథకం
OOMMEN

భయం - బుకాయింపు దేశవిధానాలా?

కొన్నిరోజుల క్రితం శ్రీమతి గాంధీ ఒక ముఖ్యమయిన ఉపన్యాసం చేశారు అదీ, మామూలులాగే, ఉత్తర ప్రదేశంలో (కాన్‌పూర్‌లో) జరిగింది. దాని ముఖ్యాంశాలు -

1. తమ ప్రభుత్వంమీద దేశం లోపలా బయటనుంచి కూడా వత్తిడి ఉంటోంది.

2. దేశ స్వాతంత్ర్యం పెంపొందించటానికి ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యలు కొన్ని వర్గాలవారికి కష్టం కలిగిస్తున్నాయి. అందుచేత ఆ వర్గం వారు ప్రభుత్వంమీద వత్తిడి తీసుకు వస్తున్నారు.

3 కొందరు మన దేశం ఏదో ఒక పక్షం వయిపు ఉండాలంటున్నారు. వీరి సలహాని పాటించకపోతేనే మనకి మంచిది. మనబలం వృద్ధి అవుతుంది

4 తటస్థ విధానాన్ని తాము ఎప్పుడయితే - కొందరి వత్తిడివల్ల — వదులుకుంటారో అప్పుడు తమకి నాయకులుగా ఉండే హక్కు పోతుంది.

5. తాము కాంగ్రెసుపార్టీ నాయకులుగా ఉన్నంతకాలం తమ మాట చెల్లవలసిందే.

ఎవరి వత్తిడి?

తమ ప్రభుత్వంమీద వత్తిడి ఉందన్నారు. దీనికి కారకులెవరు? ఆ వివరాలు ప్రధానమంత్రి ఎందుకు చెప్పరు?

మన నిష్పాక్షిక విధానాన్ని మార్చమని 'కొందరు' అంటున్నారుట. వీరెవరు? నాకు తెలిసినంతదాకా అమెరికా గాని, రష్యా గాని ఇలా అనలేదే!

బుకాయింపు ప్రయోజనం

లోపల భయాన్ని బుకాయింపుతో కప్పిపుచ్చే తటస్థ భారతదేశపు ప్రధాని నిష్పాక్షిక నాయకుని కన్నా ఉపయోగకరంగా ఉంటారని తెలియవలసిన వారికి తెలుసు. నిష్పాక్షిక విధానాన్ని ఎవరూ కాదనటం లేదు. తటస్థంగా ఉంటున్నానంటూ రష్యా వయిపు మొగ్గటాన్నే కొందరు విమర్శిస్తున్నారు, అంతే.

పాశ్చాత్య దేశాలకి నీతులు చెప్పటంలో భారతదేశానిదే అగ్రస్థానం — సామ్రాజ్య వాదాన్ని ఎప్పుడూ ఖండించటానికి మనం సిద్ధం. పోయిన నెలలోనే భారతదేశం వియత్నామ్ పయిన అమెరికా బాంబులు వెయ్యరాదని అన్నది. ఈ కోరికని ఉత్తర వియత్నామ్ గమనించినట్లు తోచదు.

1967 లో భద్రతా మండలిలో భారతదేశం రష్యాతో కలిసి ఇస్రాయిల్‌ని ఖండించింది.

1968 లో భద్రతా మండలిలో భారతదేశం రష్యాని ఖండించటానికి వెనుదీసింది.

ఇది నిష్పాక్షిక, తటస్థ విధానమా? మాటలకి అర్థాలు లేవా?

స్వార్థమా?

పోనీ స్వార్థమే ముఖ్యం అనుకుందాము. రష్యాని ఖండించటం భారతదేశానికి మంచిది కాదు, అని అనుకుందాము.

అయితే వియత్నామ్ విషయంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలని ఖండించటం మనకి లాభదాయకమా?

రష్యా భారత, పాకిస్తాన్‌లకి ఇరువురికీ ఆయుధాలు అమ్ముతోంది

అమెరికా భారతదేశానికి ఎంత సాయం చేసిందో వేరే చెప్పనక్కరలేదు — ఆహారం కానివ్వండి, ధన సహాయం కానివ్వండి.

దేశ స్వాతంత్ర్యం బలపడాలని శ్రీమతి గాంధీ అంటున్నారు. ఈ బలపడటం కొందరికి ఇష్టం లేదని శ్రీమతి గాంధీ అంటున్నారు, ఇదంతా దబాయింపు. ఎందుకంటే, రెండవ, మూడవ పంచవర్ష ప్రణాళికల వల్ల కొందరి చేతులలో ధనం పేరుకొనటాన్ని ప్రభుత్వం ఆపటం ఆలస్యం అయింది. ప్రణాళికల ఆర్థిక విధానాలు, లయిసెన్సులు, పెట్టుబడి మీద కంట్రోళ్ళు, స్థానానికి సంబంధించిన నిబంధనలు — ఇవన్నీ కొందరి ఆర్థిక బలాన్ని పెంచాయి.

1951 ఏప్రిల్‌నుంచి 1968 మే దాకా భారతదేశానికి లభించిన విదేశ సహాయం—అందులో వాడినది:

దేశం	లభించినది (కేటాయించబడినది) కోట్ల రూపాయలు	వాడినది కోట్లరూపాయలు	శాతం
అమెరికా సంయుక్త రాష్ట్రాలు	6361	5847	59.1
పశ్చిమ జర్మనీ	0802	0688	07.0
బ్రిటన్	0620	0553	05.6
రష్యా	1032	0546	05.5
ఇతర దేశాలు (ప్రపంచ బాంకులు వగయిరా కూడా)	3081	2258	32 8
మొత్తం	11,896	9892	100 0

బిర్లాలు

ఈ సందర్భంలో బిర్లా కుటుంబం వారి మీద ప్రచారం జరుగుతోంది.

ఇతరులు

కాని, శాంతిప్రసాద్‌జైయిన్, శ్రీరామ్, ఒబెరాయి — వీరిని గురించి ఎవరూ పట్టించుకోనటంలేదు.

శ్రీ ఒబెరాయి గురించి కొంచెం చెప్తాను. వీరు లోకసభకి ఎన్నిక అయ్యారు. హోటలు పరిశ్రమకి సంబంధించినంత వరకూ విదేశాలవారిని లోపలికి రానివ్వరాదనే విధానాన్ని బలపరుస్తూ వచ్చారు. పది మూడేళ్ల కృషివల్ల ఆయన సాధించినది ఏమిటంటే— హిల్టన్ హోటల్ సంస్థని రానివ్వకుండా దేశాన్ని కాపాడారు. ఈ కృషికి శ్రీమతి గాంధీ నిష్పాక్షిక, తటస్థ విధానం బాగా సాయపడింది. ఇది అమెరికా ప్రతికూల విధానమే కదా? భారతదేశంలో వీరి సాయం అనవసరమని వారిని బయటికి తోసేశారు. కాని, శ్రీ ఒబెరాయి తమ 'ఇంటర్ కాంటినెంటల్' హోటల్‌ని పెట్టినప్పుడు డబ్బుకోసం, ఇతర సాంకేతిక సహాయం కోసం 'పాన్ అమెరికన్' కంపెనీ వారిని ఆశ్రయించారు బొంబాయిలో తాము నిర్మించే మరొక హోటలుకి 'షెరాటన్' సంస్థ వారి సాయం పొందుతున్నారు. హోటలు పరిశ్రమకి ప్రత్యేక నిధి కావాలని ఇప్పుడొక కోరిక.

ఆత్మరక్షణ-విధానాలు

సంగతులు తెలియటానికి ఇదంతా చెప్తాను. శ్రీమతి గాంధీ తమ నాయకత్వాన్ని కాపాడుకోనటానికి మాత్రం దేశ స్వాతంత్ర్యానికి ప్రతికూలంగా ఉండే ఆర్థిక విధానాల (అనబడే వాటి)కి విరోధంగా ప్రవర్తించటానికి వెనుక ఆడరు. రష్యా కొలువులో ఉన్న కమ్యూనిస్టు వర్గాలు బలపరుస్తాయనే ఉద్దేశంతో శ్రీమతి గాంధీ కొందరు — దేశ స్వాతంత్ర్య— విరోధులు అనే బూచి వాడిని సృష్టిస్తూ ఉంటారు.

పెద్ద పంటలవల్ల వెలల హెచ్చింపా?

తమ ఆజ్ఞ ఎల్లకాలాలకి వర్తిస్తుందన్నట్లు మాట్లాడుతారు శ్రీమతి గాంధీ. ఫలితాలు ఆమెకి అనవసరం. ఉదాహరణకి దేశంలో ఆర్థిక పరిస్థితి తీసుకోండి. భారతదేశంలో 'వ్యవసాయ విప్లవం' వచ్చిందని ప్రపంచానికి చాటారు. పెద్ద పంట పండింది అన్నారు. ఫలితం ఏమిటంటే ధాన్యాల ధరలు పెరుగుతున్నాయి. 65 లక్షల టన్నుల ధాన్యం దిగుమతికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ వారం గోధుమ వెల ఇండెక్సు పయికి వెళ్లింది:

దేశంలో ఆహార వస్తువుల వెలలని పెంచే వర్గం ఏమిటి? ఆహార మంత్రి శాఖ అని వేరే చెప్పనవసరం లేదు. ఈ శాఖవారు క్రమంగా వెలలని పెంచుతున్నారు. పట్నాలలో ఉండేవారు పన్నులు కడుతున్నారు. ఎంత పెద్ద పంట పండినా వారికేమి లాభం, ధరలు పెరుగుతున్నంత కాలం?

ఆహార వస్తువుల ఇండెక్సుని కరువు భత్యానికి ముడిపెట్టారు. దీనివల్ల ఎన్నో చిక్కులు, కార్మికుల అసంతృప్తి. అందరూ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద కత్తి కట్టారు. ఇదంతా ఇలా ఉంటే పారిశ్రామిక కార్మికశాఖ మంత్రి శ్రీ జయసుఖలాల్‌హాథీ టోకియాకి వెళ్లారు. (వారికి అక్కడ కిళ్లీలు ఎవరు సరఫరా చేస్తున్నారో!) న్యాయశాఖమంత్రి న్యూయార్కు వెళ్లారు. యాత్రాశాఖమంత్రి ప్రపంచ యాత్రమీద ఉన్నారు. రవాణాశాఖమంత్రి యాత్రా సన్నాహాలు చేస్తున్నారు. శ్రీమతి గాంధీ దక్షిణ అమెరికా పర్యటించపోతున్నారు.

ఈ పరిస్థితి త్వరలో చెయి తప్పిపోయే ప్రమాదం ఉంది.

ఒక ఉదాహరణ—

'గురువారం, సెప్టెంబరు 12,1968 నాడు 12-30 గంటలకి న్యూఢిల్లీ స్టేషన్ (ప్లాట్‌ఫారమ్ 11) నుంచి కుటుంబనియంత్రణ ప్రణాళిక ప్రచారం స్పెషల్ రయిలుబండి బయలుదేరుతుంది. ఈ వేడుకకి ఆహార, కుటుంబనియంత్రణ, పట్న ప్రాంతాభివృద్ధి మంత్రిశాఖవారు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు.

కార్యక్రమం

12-35. స్వాగతోపన్యాసం: శ్రీ జి.డి. ఖండేల్వాల్, రయిల్వేబోర్డు అధ్యక్షుడు.

12-38. ఉపోద్ఘాతం: డా. ఎస్. చంద్రశేఖర్ (కేంద్రమంత్రి).


12-45. ఆవిష్కరణ: శ్రీ సి.ఎమ్. పునేచా రయిల్వేమంత్రి.

12-50. బండిపయనం: జయ్‌హింద్.'

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం. తిరుమల రామచంద్ర

శక్తిదేవుడు విద్యాధరుడైన కథ



శక్తిదేవుడు ఉత్పల ద్వీపం చేరాడు. దాశరాజు సత్యవ్రతుని కుమారులు అతనిని గుర్తుపట్టారు. "ఇతడే మన తండ్రిని కనకపురికి పిలుచుకొని పోయినవాడు. ఇతడే చంపివేసి వుంటాడు." అని వారు అతనిని నిందించరు. అతడు జరిగిన సంగతిని చెప్పాడు. సత్యవ్రతుడు బడబాగ్నిలో మిడుత లాగ పడిపోయాడని తెలియ జేశాడు. వారు అతని మాట నమ్మలేదు. కోపంతో అతనిని పట్టి బంధించి, [illegible] యజ్ఞానికి బలి పశువుగా వేయ నిశ్చయించారు. అతనిని దేవి ఆలయంలో సంకెలలతో గట్టిగా కట్టి పడవేశారు.

అలసిపోయిన శక్తిదేవునికి నిద్ర పట్టింది. నిద్రలో ఒక కల వచ్చింది. కలలో కాత్యాయనీ దేవి ప్రత్యక్షమై "శక్తిదేవా, నీవు భయపడ వద్దు. నా ఆజ్ఞతో విద్యాధరి ఒక్కతె, రహస్యంగా నీ బంధనాలు విడిపిస్తుంది. తర్వాత నీవు దాశరాజ పుత్రి బిందుమతి వద్దకు వెళ్ళు" అని ఆజ్ఞాపించింది.

కాత్యాయని చెప్పినట్టుగానే, శక్తిదేవుని సంకెలు వూడిపోయాయి. తర్వాత అతడు దాశరాజ కన్యక వద్దకు వెళ్లాడు. ఆమె పేరు బిందుమతి. ఇద్దరూ పరస్పరం మోహించు కున్నారు. పెండ్లాడినారు. చెల్లెలి మీది ప్రీతితో సత్యవ్రతుని కుమారులు అతనిని ఏమీ అనలేదు.

ఒకనాడు శక్తిదేవుడు బిందుమతితోపాటు అంతఃపురం మేడమీద వున్నాడు. రాజ మార్గంలో ఒకశ్వపచుడు మోయలేక మోయలేక గోమాంసం మోసుకొని దాని భారంతో బుజాలు వంగిపోగా వెళ్లుతున్నాడు. దాశరాజకుమారి అతనిని తన ప్రియునికి చూపుతూ, "ఆవుకు సంబంధించిన చిన్న వస్తువును తాకడం వల్లనే నేను ఈ అనుచితమైన కులంలో పుట్టాను. గోమాంసభక్షణం వల్ల ఇతనికి ఏగతి కలుగుతుందో నాకు తెలియకుండా వుంది. నేను వీణ వాయిస్తూ ఆవునరాన్ని నోటితో కొరికాను. దానివల్ల నాకు పల్లెకారుల కులంలో పుట్టుక కలిగింది." అన్నది.

దానిని విని, శక్తిదేవుడు ఆశ్చర్యపడి, "చాల వినోదంగా వున్నదే? ఆ కథ చెప్పు" అని అడిగాడు. బిందుమతి ఆ మాటలకు సమాధానంగా "ప్రియుడా ఇక్కడ నీకు మరొకతె భార్య అవుతుంది ఆమె గర్భం ధరించిన తర్వాత, నీవు ఆమె గర్భాన్ని భేదించాలి. అప్పుడు నీకు నా కథ తెలుస్తుంది" అని అన్నది. బిందుమతి మాటలకు శక్తిదేవునికి ఆశ్చర్యం, కుతూహలం కలిగాయి.

ఇంతలో ఆ ప్రాసాదం ముందు వీధిలో కలకలం బయలు దేరింది. దానిని విని శక్తిదేవుడు విల్లు ఎక్కుపెట్టి వీధిలోకి వచ్చి చూచాడు అక్కడ కాటుకలాగ నల్లగా, తెల్లని కోరలతో, చంద్రలేఖతో వున్న అంధకారంలాగ కనిపించే ఒక పంది కనిపించింది. దాని చుట్టూ జనం మూగారు. అది అదివరకే చాల మందిని కూల్చి చంపింది. శక్తిదేవుడు దానిని వాడిబాణంతో గాయ పరచాడు.

ఆ పంది, శక్తిదేవుని బాణం తగిలి, పరుగెత్తి పోగింది. శక్తిదేవుడు దాని వెంట పడ్డాడు. అదొక పెద్ద గుహలో ప్రవేశించింది. అతడూ దానిని అనుసరించాడు. దానివెంట అతడు రసాతలం ప్రవేశించాడు. అక్కడ అతని కొక పట్టణం, దాని సమీపంలో ఒకబావి కనిపించాయి. ఆ బావి పక్కనే ఒక కన్య కనిపించింది.

శక్తిదేవుని ఆ కన్య చూడగానే, "మహాభాగా, నీవు కొట్టిన ఈ పంది రాక్షసుడు. నేనొక రాజ పుత్రిని. నన్ను ఈ సురద్వేషి అపహరించుకొని వచ్చాడు. నాకు నీవు తగినవాడివి. నన్ను పెండ్లాడు." అన్నది. శక్తిదేవుడు దానికి అంగీకరించి, ఆమెను స్వీకరించి, తన ప్రాసాదానికి తిరిగి వచ్చాడు ఆమె పేరు బిందులేఖ.

కొంతకాలానికి బిందులేఖ గర్భిణి అయింది. పిండాన్ని నా వద్దకు తీసుకొనిరా. త్వరగా తీసుకొనిరా."

దేవదత్తుడు ఆ మహావ్రతి మాటవిని, మళ్లీ యక్షసుత వద్దకు వెళ్లాడు. గర్భ పాటనంవంటి పాప కర్మను ఎలా చేయుడమని విచారంతో తల్లి తలచుకొని వున్నాడు. అతని ముఖంలోని మాటవ్ర

...బృహత్కథామంజరి

జ్యేష్ఠ భార్య బిందుమతి, శక్తిదేవుడ్ని రహస్యంగా పిలిచి, "ముందే నీకు నేను చెప్పాను. ఆమె గర్భిణి కాగానే, ఆమె పొట్టను చీల్చి వేయాలని. ఇప్పుడు ఆమె పొట్టను చీల్చివేయి" అని కోరింది. శక్తిదేవుడు, ఆ మాటలకు ముడుచుకొని పోయాడు. ఏమి చేయడానికి తోచక, చింతాపరాయణుడై ఆలసించాడు.

ఈ సంగతి బిందులేఖ గ్రహించింది. భర్త ఖిన్నుడుగా వుండడం చూచింది. తల వంచుకొని ఇలా అన్నది— "వల్లభుడా, నీవు సంకోచపడ వద్దు. బిందుమతి చెప్పినట్లు నా గర్భాన్ని చీల్చు. బిందుమతి చెప్పిన మాట చేయి." ఆమె ఏ మాటలకు శక్తిదేవుడు ఆశ్చర్యపడ్డాడు. తన మనసులోని సంగతి ఆమెకు ఎలా తెలిసిందో అతనికి అర్థం కాలేదు. ఆమె సర్వజ్ఞురాలని భావించి, రెండు చేతులూ జోడించి, "ఈ ఘోరమైన, పాపిష్ఠమయిన పనిని నా బోటివాడు ఎలా చేస్తాడు? ఆ పాపపు పని తెలిసి నీవు ఎలా సమర్థిస్తావు?" అన్నాడు. అతని మాటలకు బిందులేఖ నవ్వి "ప్రియుడా, ఇది శ్రేయస్కరం కాని పనికాదు. ఒక విచిత్రమైన కథ చెబుతాను విను" అంటూ ఇలా అన్నది.

"పూర్వం కంచుకస్థానమనే పట్టణంలో దేవదత్తుడనేవాడు ఉండేవాడు. అతనికి ద్యూతం వ్యసనం. జూదంలో తన సర్వస్వం పోగొట్టుకొని తిండిలేక, నిలువ నీడలేక, ప్రపంచమంతా తిరిగాడు.

ఒకచోట అతనికి జాలపాదుడనే మహావ్రతి కనిపించాడు. అతడు మహా మంత్రతంత్రజ్ఞుడు. అతనిని ఆశ్రయించాడు. అతడు చెప్పిన ప్రకారం ఒక మంత్రాన్ని సాధన చేశాడు అతని ఆజ్ఞ ప్రకారమే శ్మశానానికి వెళ్ళి, అక్కడ ఉన్న ఒక వటవృక్షానికి నిత్యమూ, అర్ఘ్యపాద్య ధూపదీప బలి కుసుమాదులతో పూజ చేశాడు కొంతకాలానికి అతనికి సిద్ధి కలిగింది.

అతడొకనాడు ఆ వటవృక్షం సమీపానికి పూజకై వెళ్ళాడు. ఆ వట వృక్షం రెండుగా చీలింది. ఆతడు దానిలో ప్రవేశించాడు. అక్కడ ఒక సౌధం కనిపించింది. దాని ముంగిట తన కార్యసిద్ధి లాగ వున్న యక్షకన్యక ఒకతె కనిపించింది. ఆమె సుందరి. హిరణ్యవర్షుడనే యక్షరాజు కుమార్తె. పేరు విద్యున్మతి. అతనిని చూడగానే విద్యున్మతి ప్రేమకు లోబడిపోయింది అతడామెను స్వీకరించి కొంతకాలం అక్కడ గడిపాడు. తర్వాత ఆమె వద్ద సెలవు పుచ్చుకొని, జాలపాదుని వద్దకు తిరిగి వచ్చాడు.

జాలపాదుడు అతని రాకకు సంతోషించాడు. అతని నుంచి వృత్తాంతమంతా విని, సిద్ధిని గురించి తెలిసినవాడు గనుక హర్షంతో పులకించిపోయాడు. అతనితో ఇలా అన్నాడు. 'నాయనా, ఇప్పుడు వెళ్ళు. ఆమె గర్భం ధరించింది. ఆ గర్భాన్ని చీల్చి,

యక్షరాజకన్య గ్రహించింది. అతనితో "ప్రియుడా, నా గర్భాన్ని త్వరగా భేదించు ఎలాటి సంశయమూ పడవద్దు." అన్నది. అతడు కరుణామయుడు గనుక, ఆ నృశంసకర్మను చేయలేకపోయాడు. అప్పుడు విద్యున్మతి తానే తన గర్భం భేదించి, పిండం పైకితీసి అతనికి అందించి, "నా స్వామీ, దీనిని భక్షిస్తే విద్యాధరపతి పదవి లభిస్తుంది." అని అన్నది.

అమాయకుడైన దేవదత్తుడు ఆ గర్భపిండం తీసుకొని వెళ్ళి, జాలపాదునికి అప్పగించాడు. వంచకుడైన జాలపాదుడు దానిని యథావిధిగా వండి, హోమంచేసి, దానిని అగ్ని హోత్రునికి చరువు (ఆహుతి) గా సమర్పించి, మిగిలినవి తానొక్కడే భుజించాడు. అతనికి దానివల్ల విద్యాధర పదవి లభించింది. దానివల్ల అతనికి గగనగమనాది శక్తులు కలిగాయి.

(64 వ పేజీ చూడండి)

ఎందులకో ప్రేమకానుక! ఇదిగో నిజమైనట్టి ప్రతిఫలము!!

జీవన్‌టోన్ సేవించుటకు ఆరంభించి ఎక్కువ లాభమును, మిక్కిలి ఎక్కువ బరువును, శక్తియు పొందినటువంటి ప్రేమికుల ప్రశంసలు ప్రోగుటు. వేలకొలది ఉత్తరములు ప్రతిదినము పొందియు కాని అన్నిటిని ఇక్కడ ఇచ్చుటకు వీలులేక కొన్ని ఉత్తరములను మాత్రము మీ ముందు పెట్టుచున్నాము మేలిన ఉత్తరములను వ్రాసినవారికిని, ఈ స్నేహితులకును కృతజ్ఞతలు.

ఒక డబ్బా మందు సేవించియు, దానివల్ల ఏ లాభమును పొందలేదు. ఉండుచున్నానే తిరిగి ఉత్తరము వ్రాయుచున్నాను మీ ఉత్తరము ప్రకారము 7 డబ్బాలు సేవించితిని. ఇప్పుడు నాకు మంచి ఆరోగ్యమును, బరువును చేకూరినది. 99 పౌండ్లు వుండిన నా బరువు ఇప్పుడు 130 అయినది మీరు చెప్పిన ప్రకారము ఫోటోను పంపించెదను. దాసన్, 17, సిల్కువీధి, బొంబాయి—20.

డాక్టర్ సార్, నేను 6 డబ్బాలు వేరొక మందుకొని సేవించితిని. కాని ఏ లాభమును పొందలేదు. నా స్నేహితుడు చెప్పిన ప్రకారము 'జీవన్‌టోన్' సేవించుటకు ఆరంభించితిని. 4 డబ్బాలు సేవించినవెంటనే 27 పౌనులు అధికమైనది. ఇంకను ఎక్కువ బరువు కావలెను. అందువలన ఇంకను 3 డబ్బాలు కావలెను పంపవలయును (వి. పి. పి. మూలముగా) సి. పి పాల్, 27, మేదావీధి, కలకత్తా—19.

మేనేజర్ సార్, 1000 రూపాయల బహుమానమును, చిత్రములో నటించుటకు అవకాశమును దొరకును—మా యొక్క మందును ఉపయోగించినయెడల—అని పత్రికలో చూచి ఆరోగ్యమును, అధిక బరువును, సినిమాలో నటించుటకు మంచి అవకాశమును దొరుకునను ఆశలో మేము అందరము కలిసి 10 డబ్బాల మందును తెప్పించితిమి. మేము నుగ్గురు స్నేహితులము సేవించియు లాభము ఏమియు దొరక లేదు. తిరిగి ఆ మందు 10 డబ్బాలు సేవించియు దానివల్ల దేహము మిక్కిలి బలహీనమైపోయినది. మాకు ముందుగనే తెలుసు. 'జీవన్‌టోను' సేవించినయెడల బలమైన శరీరము లావు అగునని. అదేవిధము గానే ఆ మందు అని తలచి సేవించితిమి. కాని ఏమారిపోయితిమి. మేము దానితరువాతనే నమ్మకమైన మందు జీవన్‌టోన్ అని తెలుసుకొని జీవన్‌టోనును సేవించుటకు ఆరంభించితిమి. జీవన్‌టోను కంపెనీ ప్రకటనను బట్టి 6 డబ్బాలు నేనును, 8 డబ్బాలు నా స్నేహితులును, సేవించితిమి. వారు చెప్పినట్లుగను, పటములో చూచినట్లుగను బలమైన శరీరము లావైనది. కావలసిన బరువును లభించినది. మమ్ములనువేసి ఒక చిత్రమును తయారుచేయుటకు మిగుల కృతజ్ఞతలు. పాంఫూట్ కంపెనీ చెప్పినటుల 1000 రూ. అవసరములేదు. కాని నిజంగా మీరు లభియించిన చిత్రములో నటించుటకు అవకాశము దొరికినందుకు కృతజ్ఞతలు.

పి. సుబ్బయ్య, 132, వెంగోలై.

అయ్యా వైద్యుడా, నా స్నేహితులను నాలాగ చాల బలహీనముగా నుండిరి. జీవన్‌టోనును వదలక సేవించుటవలన కలిగిన లాభమువే వారు గుర్తుపట్టుటకే తెలియలేనంతగా మిక్కిలి లావుగా పెరిగిపోయినారు. ఒక్కెళ్లే నాకును బరువు కావలెనని ఆశతో ఒక డబ్బా కొని సేవించి ఏ లాభమును యిచ్చలేదు వారికిని ఏ లాభమును దొరకలేదు. 5 డబ్బాలు వదలక సేవించుటవలననే దేహము కొంచెము లావు అయినది. నా స్నేహితులు 8 డబ్బాలు సేవించిన వెంటనే శరీరము బాగుగా లావైనది. అదే మాదిరిగా నాకును 3 డబ్బాలు పంపవలసినది. సి ఎం మత్తాయి, మధుర.

ప్రియమైన డాక్టరునకు, మీరు చెప్పిన ప్రకారము ఫోటో పంపియున్నాను. నేను 9 డబ్బాల మందు సేవించితిని మొట్టమొదట 2 డబ్బాలు సేవించినవెంటనే ఫలము లభించలేదు. అప్పుడు కొంతమంది చెప్పినట్లు వదలక సేవించుటవలన మంచి బరువు లభించినది. 38 పౌనులు అధిక బరువును లభించినది ఫోటోను పత్రికలో ప్రచురించుటకు నా పూర్ణసమ్మతము. పి. ఎం. సుందరం, శివలింగప్పవీధి, కోవై.

వైద్యులగారికి, నా స్నేహితులు మీ యొక్క జీవన్‌టోనును సేవించి, అనుభవించి, అదేమాదిరిగానే నాకును వారివలె లావును బరువును లభించిన మంచిది. జీవన్‌టోనును సేవించి మిక్కిలి అధికమైన లావును పొందిన వారినిచూచి, తరువాత భుజింపనుంటిని. అదే మాదిరిగ నా స్నేహితులకు లభించినది. వారికి దొరికిన మాదిరిగా అధికమైన బరువును, లావును నాకు దొరికిన మంచిది. అందువలన వెంటనే 4 డబ్బాలు వి. పి. పి. మూలముగా పంపవలయును. రు 10—00 దీనితో అడ్వాన్సుగా పంపియున్నాను. ఎం. శివం, మేరైన్ డ్రైవ్, బొంబాయి.

సార్, నాకు ముందుగా పసుపు పిత్తము పట్టియుండినది. వాటినప్పటిని కుటుంబ డాక్టరు సరిచేసినారు కాని దేహము మిక్కిలి బలహీనమైనది. నా శరీరపు బరువు 72 పౌనులుగా వుండినది నా కుటుంబ డాక్టరు జీవన్‌టోనునే వదలక సేవించుమని చెప్పిరి. అదే మాదిరిగా 7 డబ్బాలు జీవన్‌టోనును వదలక సేవించితిని. ఇప్పుడు 109 పౌనుల బరువువున్నాను. మంచి ఆరోగ్యముగను వున్నాను. ఇప్పుడు సేవించుటను డాక్టరు ఆపివేయుమని చెప్పినారు. మీరు చెప్పినట్లు దీనితో నా ఫోటోను పంపియున్నాను. జడ్ జార్జి. 7/32, రిచ్ మవుంటవును, బెంగుళూరు.

సార్, 5 డబ్బాల మందు సేవించియైనది. కాని నేను తలచిన విధముగా 150 పౌనుల బరువు రాలేదు. 23 పౌనులు మాత్రమే కూడియున్నది ఇంకను నాకు 18 పౌనులు కావలెను వెంటనే 2 డబ్బాలు వి. పి. పి. మూలముగా పంపవలెను. రవికుమార్, బోర్డుస్లేయర్, అండమాన్.

వైద్యులగారు, నేను జీవన్‌టోనును సేవింప తలచి 3 మాసములు అయినది. కాని నా స్నేహితులు చెప్పినట్లు వేరొక మందు ఉపయోగించి చూచితిని. అందువలన లాభమేమియు దొరక లేదు వదలక జీవన్‌టోనును సేవింప ఆరంభించితిని. 2 డబ్బాలు మాత్రమే సేవించిన వెంటనే 15 పౌనుల బరువు అధికమైనది. వెంటనే నా స్నేహితులకును చేరి 10 డబ్బాలు టి. వి. యస్. లారీ మూలముగా పంపవలసినది. ఎం. డేవిడ్, Opp చర్చి, మండియా, మైసూర్ స్టేట్.

డాక్టరునకు 2 సీసాల మందు దొరికినది. కాని 2 సీసాలు విరిగి పోయినవి వెంటనే 2 డబ్బాలు పంపవలెయును. ఇప్పుడు నేను 3 వ సీసానే సేవించుచున్నాను. నాకు 32 పౌనుల బరువు మాత్రమే అధికరించినది. ఇంకను అధిక బరువు కావలెను. పైన చెప్పినట్లు 2 డబ్బాలు వెంటనే పంపవలెయును. సి. మహమ్మదుకుట్టి, అత్తింకానా సత్రపాతము, తిరువళ్ళింగాడి, కేరళ.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. వి. పి. ఆర్, ఖర్గపూరు

తొందరపాటుతో శ్రీమతిమీద చెయ్యి చేసుకొని తరవాత పశ్చాత్తాప పడడం, కోపంతో ఏదో అనేయిడం తరవాత బాధ పడ్డం ఇలాంటివారిని ఏమని పిలవాలి?

ఎంత కోపం వస్తే మాటుకు తనంత మనిషి మీద చెయ్యి చేసుకోవడం ఏమిటి? అయినా పగలు కొట్టి రాత్రి పక్కలోకి పిల్చే భర్తల మానసిక స్థితి నేను అర్థం చేసుకోలేను బ్రదర్, అది నా ఊహ కందనిది

కె. ఆర్. ఆర్, దేవరాపల్లి

అక్కయ్యా, ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలలో ఏ ఉద్యోగం మంచిదంటారు?

వస్తే మినిష్టరు పని లేకుంటే అవసరానికి దొరికితే ఏ ఉద్యోగమైనా మంచిదే సోదరా.

ఆర్. వి. ఆర్, కాకినాడ

9–8–68 పత్రికలో వి బి. హెచ్ ఆర్. ఇచ్ఛాపురం వారి ప్రశ్నకి మీ సమాధానం తప్పు డోన్ట్ గో నియర్ డేంజర్ అనాలి..

అలాగా? వెనకటికి తోటకూరకి ఇంగ్లీషేమిటి అంటే "గార్డెన్ టు కర్రీ' అన్నట్టు వో పెద్దమనిషి. వాక్యాని కలా అర్థం తీస్తారా? "డోంట్"కి 'వోన్ట్' అర్థం చెప్పుకుంటే ఎలా? "డోన్ట్ యు గో నియర్ డేంజర్!" అంటే అపాయం దగ్గరకి వెళ్ళేవు జాగ్రత్త! అన్న అర్థం చెప్పుకోండి అది వ్యాకరణ దోషం కాదు మీ గురువులని అడిగి చూడండి బ్రదర్

సి హెచ్. ఎల్, పెద్దపల్లి

నేను అయిదారు కథలు వ్రాశాను ఎక్కడా పడలేదు చదివిన స్నేహితులు బాగున్నా యన్నారు మీకు పంపితే పరిశీలిస్తారా?

నాకేం తెలుస్తుంది సోదరీ, నేనూ మీలాగే రాసి పంపేస్తాను! తిరిగివస్తే నిరుత్సాహపడకుండా పంపుతూ ఉండడమే.

వి. వి. ఆర్, ?

మా కుటుంబంలో అందరికీ, ఆధునికమైనవో పాతవోగాని గొప్ప గొప్ప ఆదర్శాలున్నాయి వాటిని గురించి ఎల్లప్పుడూ తర్జన భర్జనలు జరుగుతూ ఉంటాయి. కాని అటువంటి ఆదర్శాలు ఎదురైనప్పుడు ఆచరించలేక పోతున్నారు ఏదో డొంకతిరుగుడు సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు ఇటువంటిది మేం ఎలా ఆదర్శప్రాయమైన జీవితం గడపగలం ?

ఆదర్శాలు ఎంతటి ఉన్నతమైనవైనా ఉండవచ్చు. కాని కొన్నే ఆచరణీయమైనవై ఉంటూ ఉంటాయి మానసికంగా దారుఢ్యం కలవాళ్ళు పరిస్థితులను తోసిరాజని ఆదర్శాన్ని అందుకో కల్గుతారు లేనివాళ్లు మీరు చెప్పినట్టు కుంటి సాకులు చెప్పి తమని తామే మోసం చేసుకుంటూ ఉంటారు

ఎస్. ఎస్. ఆర్, సాలూరు

అందానికి నిర్వచనం అడిగితే అదొక ఊహ అని సింపుల్‌గా కట్ చేసారు. అందానికి సరైన నిర్వచనం ఆకర్షణ ..

ఆకర్షణ అందం ఎలా అవుతుంది తమ్ముడూ!

పి. ఎస్. ఎన్. హెచ్, పూరి

ఉల్లి పొరలవంటి దుస్తులు ధరించే స్త్రీలపై మీ అభిప్రాయం ఏమిటి?

లోపలి దుస్తులు తగినవి ధరిస్తే పల్చని బట్టలు కట్టుకోవడం పాపం కాదనే నా నమ్మకం.

ఎన్. ఆర్. ఎన్, దుగ్గిరాల

ప్రతిసారీ మీరే జవాబులిస్తున్నారు. ఇది ఘోరం. ఇంకెవరిచేతనైనా జవాబులు ఇప్పించవచ్చుగా ఎడిటర్‌గారు? మీ చేతే ఎందుకు ఇప్పిస్తున్నారు?

ఎడిటర్ గారికి మీ కార్డు చూపెట్టాను! పదమూడో 'ఎక్కం అప్పచెప్పూ' అన్నారు. గడ గడ అప్ప చెప్పేసాను. 'సరే నువ్వే రాయిగా' అన్నారు. క్షమించండి బ్రదర్!

టి. ఎల్. డి, ఖర్గపూరు

అవకాశాల కోసం ఎదురు చూడ్డంతోనే జీవితం సగం తీరిపోయింది. అసలు జీవితానికి అర్థం అంటూ ఒకటి ఉందా?

ఇంత ఎదురు చూసినా మన కన్ను కప్పి అవకాశాలు సాగిపోతూ ఉంటాయి ఆ అవకాశం తలుకే తట్టకుండానే తలుపు తెరవ కల్గిన అవకాశవాదిపు జీవితానికి బోలెడు అర్థం కన్పిస్తుంది!

సి. జె, హైద్రాబాదు

ప్రేమంటే అర్థం ఏమిటి?

అదొక నిప్పు నీ ఇంటిని వెచ్చగా ఉంచుతుందో. మొదలంటా భస్మం చేస్తుందో— చెప్పలేం. అదే చిక్కు.

ఎస్. టి. పి. ఎస్, గొల్లపల్లి

మీకు భగవంతుని మీద నమ్మకం ఉందా?

ఆఁ రానురాను నమ్మకం గట్టి పడుతూంది.

పి. ఎస్. కె; ఎస్. ఎన్. వి, తిరుపతి

నేటి కళాశాల విద్యార్థినులు కళాశాలలో చేరునది చదువు కొరకు కాక ఎవరైనా విద్యార్థితో ప్రేమాయణం జరుపుటకని నా మిత్రుని వ్యాఖ్య...

దూడ గడ్డికోసం తాటి చెట్టే ఎక్కాలా ఏం? ప్రతి ఏటా వస్తున్న పట్టాదారుల సంఖ్య చూస్తూ వాళ్లకు వస్తున్న క్లాసులు చూస్తూ కూడా మీ స్నేహితుడు అలా అనుకోవడం ఏమిటి? ఆయన గాని కాలేజీలో అందుకు చేరాడా ఏం కొంపతీసి!

ఎస్. ఎస్. కె, హిరమండరం

జీవితంలో ఎప్పుడు వెలుగు వస్తుంది? వస్తుందో రాదో కూడా తెలియదు కాని ముందీ చీకట్లు దాటాలి ముఖ్యంగా పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందో అని భయమేస్తుంది. అందుకనే ఈ సంసార సాగరం ఈదడం మహాకష్టం అని పిస్తూంది—అక్కయ్యా.

అందుకే కదూ— సంసారం సాధ్యమైనంత చిన్నదిగా ఉంచుకోమంటున్నారు చెల్లెలా! ఉత్సాహమే సంసార నౌకకి వెల్గు. అది లోపిస్తేనే కష్టం అనిపిస్తుంది.

బి. ఆర్. ఆర్, బరంపురం

అంతా ఉడికిస్తూ ఉంటే నేను నాకు కాదనుకున్నా ఊరుకోలేక పోతున్నాను. ఏం చేయి మంటావు

పట్టించుకోకుండా ఉండడం అలవాటు చేసుకోవాలి. అంతే

కె. ఆర్, పెనుకొండ

ఒకసారి తప్పుచేస్తే జీవితాంతం దెప్పి పొడుస్తూ రెండుచేత నంటారు అక్కయ్య గారూ

అది మానవనైజం సోదరీ

అసభ్యత చలన చిత్రాలలో మాత్రమేనా ? (చర్చ)

చెప్పేవి శ్రీరంగ నీతులు...

మీ (మా) పత్రిక 23—8—68 లో ''అసభ్యత చలన చిత్రాలలో మాత్రమేనా'' అను వ్యాసం, రచించినవారు సి. వి. రమణగారికి, నా ధన్యవాదములు నిజముగా వారు చాలా సహజంగా, పరిశీలించి వ్రాసినదని నే వేరే చెప్పనలవిలేదు

కాని చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి పొందిందంటే అది కేవలం అసభ్య వస్త్రాలంకరణేకాదు మూల కారణం. ప్రస్తుతము చలన చిత్రాలు కేవలం వ్యాపార దృష్ట్యా తప్ప, కళాత్మక దృష్ట్యా తీయునవికావని సందేహము లేకుండా చెప్పవచ్చును ''బెంగాలీ'' చిత్రాలలో మనకు అంతగా ''అసభ్య వస్త్రాలంకరణ'', ''సెక్సు'' కానరాదు. కాని వారెంతయో చలన చిత్ర పరిశ్రమలో అభివృద్ధి పొందియున్నారు చలన చిత్రములు చూచి అందు నటించిన నాయికా, నాయకులవలె తాము ఉండిన బాగుండునను వూహ ప్రతీ మానవునకు సహజంగా ఏర్పడు భావమే అందు వారు ధరించిన వస్త్రాలను, వారు నటించిన తీరును, వీరు కూడా అనుకరిస్తున్నారు నేటి యువతీ యువకులు.

అనేకులు ''సెక్సు'' పుస్తకాలు చదువుతున్నారు. చాలా మంది వివాహితులే కాకుండ, అవివాహితులు నేడు హెచ్చు సంఖ్యలో ఈ పుస్తకములను చదువుతున్నారు వారు తాము చదివిన ప్రకారము, నిజ జీవితములో కూడా ఆశించి, ఆశించిన విధంగా వారు పొందక, బజారులవెంట తిరుగుట, భార్యపై అనుమానపడుట మొదలుగాకలవి నేడు జరుగుచున్నవే! మన చలన చిత్రాలలో సెక్సుకు ప్రాధాన్యత హెచ్చుగా ఇస్తున్నారు కథకు ఎటువంటి ప్రాముఖ్యత లేకపోయినను, ఏదో హీరోగారి జన్మదినమనో లేక పార్టీలనో లేక పిక్‌నిక్‌లనో, ఏదోవిధంగా ఈ అసభ్య వస్త్రాలంకరణలను ప్రవేశపెడుతున్నారు ఎంతో మంది తారలు—'అబ్బే! మాకు ఇటువంటివి నచ్చవని' బాహటంగా పైకి చెప్పడం—తీరాచూస్తే వారే ఇటువంటివి చేస్తూ వుంటారు అందుకే కాబోలు. మన పూర్వులు ఒక నానుడిని 'చెప్పేవి శ్రీరంగ నీతులు. '?అని మరేదో అన్నారు ఇటువంటి వారిని చూచే కాబోలు వారు నటించగా లేనిది, చూచుటకే మా కసభ్యమా, అని ప్రజలుచూస్తే అది తప్పా! మన చలన చిత్ర నిర్మాతలు, పెద్దలకు మాత్రమే అను చిత్రాలను తీయుచున్నారు. సహజంగా, చిన్న పిల్లలకు, అందేమున్నదో అను కుతూహలము ఏర్పడుతుంది అటువంటి చిత్రాలను, పెద్దలకన్నా పిన్నలే నేడు చూచుట హెచ్చు ఇటువంటి చిత్రాలు చాలా రోజులు ఆడి ప్రజాదరణ పొందాయి అంటే, అది పిల్లల వలనే అని చెప్ప వచ్చును.

రాను రాను మన చలన చిత్రాలు దిగజారిపోతున్నాయి. ప్రచురించు పుస్తకములలో భాష ఐతే ఇక చెప్పనలవికాదు ఇక ముందైన మనలో మార్పు రావాలని ఆశిద్దాము.

పట్నాయిక్ (భూభనేశ్వర్)

రహస్యంలోనే ఆనందం

నేటి చిత్రాలలో వస్త్రాలంకరణయే ప్రాముఖ్యముగా తీసుకొని చూపిస్తున్నారనుటలో సంశయములేదు

సినిమా ఒక వ్యాపారం ఎక్కువగా మన ప్రేక్షకుల ఆదరాభిమానములు బట్టియే ఇటువంటి చిత్రాలు నిర్మిస్తున్నారు రాబడి గూడా చాలా బాగుంటుంది.

నేటి చిత్రాలలో ప్రేమ ఘట్టాల్లోని స్త్రీ పాత్రధారులను అసహ్యకరమైన టైట్‌ప్యాంట్సుతో నాభిని ప్రదర్శింపడం, అరజానెడు జాకెట్సుతో వక్షాలను ప్రదర్శించడం, గతులు తప్పిన వస్త్రాలతో క్లబ్ డాన్సులు మొదలగునవి మరీ అసభ్యంగా చూపిస్తున్నారు దాదాపు వివస్త్రలను చేసి చూపిస్తున్నారు. ఇటువంటి దృశ్యాలు భారత స్త్రీ సహించలేదేమో?

ఈమధ్య ఇటువంటి దృశ్యాలు చూపించేటప్పుడు ప్రజల్లో అలజడి లేచి హాల్లో బెంచీలు విరగగొట్టడం, కేకలు, ఈలలతో థియేటర్సు ధ్వంసం చేస్తున్నారు.

'స్త్రీ పురుష సంబంధానుభవాన్ని ప్రతీవారు కోరతారు. కానీ అది ఒక రహస్య స్థలములో జరిగినప్పుడే అందరి ఆనందాన్ని అనుభవించగలరు అంతేగాని ఇతరుల సమక్షంలో అటువంటిది జరుగదు.

నేటి చిత్రాల్లో ''సెక్సును'' చూపకుండా అది ఉన్న ''ఎఫెక్ట్''ను కల్గిస్తున్నప్పుడు తెరపై మరీ అంత అసభ్య వస్త్రాలంకరణతో చూపించవలసిన అవసరం ఏముంది?

సినిమా చూసేది కేవలం వినోదంతోపాటు విజ్ఞానసముపార్జనకుగాని అక్కడఉన్న కాస్సేపు విరక్తి కల్గడానికిగాదు.

మరీ అంత అసభ్యంగా చూపించకపోతే తనివి తీరదేమో?

మన ప్రజానీకం ఎన్నో అనవసరమైన ఆటుపోట్లు చేస్తారు కానీ ఇటువంటి చిత్రాలు ఎందుకు తిరస్కరించరు?

దొమ్మేటి జయలక్ష్మి (ఇరగవరం.)





లలిత వంటింట్లో పనంతా ముగించుకొని తన గదిలోకి వచ్చింది. హాల్లో గడియారం పది గంటలు కొట్టింది. ఆ నిశ్శబ్దంలో గంటల చప్పుడు ఒకటికి నాలుగింతలైనట్టుంది. యిల్లంతా ప్రతిధ్వనించింది.

లలితకివాళ ఒంట్లో ఒకే బడలికగా వుంది. రకరకాల ఆలోచన్లతో తలవేడెక్కి అలసిపోయి నొప్పెంది.

లైటార్పి పరుపుపై పడింది. వెల్లకిలా పడుకొని కళ్ళు మూసుకుంది. పక్కలకు పొర్లింది. "ఉహూ!" లాభంలేదు. తనకు నిద్దరరాదనుకొంది. "ఏం చెయ్యాలి?"

విసుగుతో లేచి కూర్చొంది. లైటువేసి సగం చదివిన నవల తీసుకొంది. పేరు "మూగప్రేమ" బాల్యవితంతువైన ఒక అబల ప్రేమగాథ. యవ్వనం అంకురిస్తూనే ప్రకృతి సహజంగా, ఆగర్భ శ్రీమంతుడు, అందగాడు, ఐన ఒక యువకుణ్ణి వలచింది. అతనిపట్ల తన ప్రేమను మూగగా చూపుతూంది. అతడుకూడా ఆమెను అర్థం చేసుకొని, తన హృదయంలో ఆమెపట్ల జాలి, సానుభూతి నిండుగా నింపుకొన్నాడు. అయితే విధి నిర్ణయాన్ని బట్టి అతనికి యింకొక అమ్మాయితో పెళ్లైంది. భార్య లేడి డాక్టరు. భార్యాభర్తల్లో ఒకరి భావాలు ఒకరికి సరిపోలేదు. పెళ్లై ఆరు నెలలు తిరగకుండానే విడాకులు యిచ్చుకొనే దాకా వచ్చింది వారి దాంపత్యం. కథానాయకి ఆ విడాకుల పర్యవసనాన్ని వూహించుకొని గాలిలో మేడలు కట్టుకొంటోంది. ఆ తర్వాతైనా తన ప్రేమికుడు తన్ను దగ్గరికి తీసుకుంటాడని ఆమె ఆశ.

లలిత రెండు పేజీలు చదివింది. చదివిందేమో తల కెక్కలేదు. అస్సలు అర్థంకాలేదు. అంతులేని విసుగుతో పుస్తకం మూసి మళ్ళీపడుకొంది. ఈసారి ఆమె ఆలోచన్లు తన జీవితం చుట్టూ పరిభ్రమిస్తున్నాయి.

"అమ్మా నాన్నలకు తాము నలుగురు బిడ్డలు. తను అందరికంటే చిన్నది. అక్కయ్యకు పెళ్ళైంది. ఎంత కాలమైనా పిల్లల్లేరు. అదొక్క బెంగ తప్పిస్తే వారి సంసారం సుఖసంతోషాల నిలయం. ప్రస్తుతం ఢిల్లీలో వుంటున్నారు, అక్కా బావా"

"పెద్దన్నయ్య ప్రకాశ్ బాంకులో ఆఫీసర్. చేతినిండా వచ్చే జీతంతో, అందమైన వదినతో, ముద్దులు మూటగట్టే యిద్దరు పిల్లల్తో హైదరాబాదులో వుంటున్నాడు. వాడి జీవితం వడ్డించిన విస్తరిలాంటిది. వారి సంసారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వుంది."

"రెండో అన్నయ్య రమేశ్. వాడికి చదువు సంధ్యలు వంటబట్టలేదు. నాన్నతో తగువుపెట్టుకొని యింటిలోంచి అలిగి వెళ్లిపొయ్యాడు మిలిటరీలో చేరాడు. ప్రస్తుతం ఫ్రంట్‌లో వుంటున్నాడు. అక్కణ్ణుంచి వాడు వ్రాసే వుత్తరాల్లో చైనా వాళ్ల దాడిని మనవాళ్ళ ధర్మయుద్ధాన్ని వివరించేవాడు. ఆ సంఘటనలు, ఫలితాలు చదువుతుంటేనే ఒళ్ళు చెమటలు పట్టేవి. ఒకసారి యిరవైముప్పై మంది చైనా వాళ్ళమధ్యపడి కోతుల్లాగ కిచకిచలాడుతూ నవ్వుతూ వుండే వాళ్ళు ఐపులేకుండా పోయార్ట. ఇంకొక్కసారి అన్నయ్య స్నేహితుడు నవ్వుతూ మాట్లాడుతూ అల్లాగే ఒరిగి పొయ్యాడట. చూస్తే తలలో బుల్లెట్ దూరిందట! యిల్లాంటివెన్నో.. ... పాపం! చిన్నన్నయ్య అనుక్షణం మృత్యుదేవత గుప్పిట్లో వున్నాడు."

"ఇక తాను. అభాగ్యురాలు. పెళ్ళైన సంవత్సరానికే భర్త తిరిగిరాని చోటికి వెళ్ళిపోయాడు. తన బ్రతుకు ఎండిన మోడైంది. అత్తింటివాళ్ళ భర్తను పొట్టపెట్టుకున్న అమ్మవారని తన్ను తన్ని తగిలేశారు. అసలు తనకు వివాహమైనపుడే అన్యాయం జరిగింది. మెట్టినింట్లో యింట్లో వాళ్ళు, వచ్చే పొయ్యేవాళ్ళతో సహా పాతికమంది వుండేవాళ్ళు. వాళ్ళందరికి దినదినం వంటావడ్డన చేసి ముగించేటప్పటికి తన నడుములు విరిగి పొయ్యేవి. భర్త పుట్టి అర్భకుడు. రోగిష్ఠి. రాత్రింబగళ్ళు ఆయన సేవల్తో కూడా ఆరు నెలల్లో తాను ప్రాణాలు కళ్లల్లో పెట్టుకొని పీనుగయ్యింది. దీనికితోడు చిన్నాపెద్దా అనకుండా అందరితోను దెప్పులు, చివాట్లు సంవత్సరకాలం నరకం అనుభవించింది. మంచికో, చెడుకో అంతలో విముక్తి లభించింది."

"భర్త చనిపోతూనే పుట్టింటికి వచ్చేసింది. తన్నూ, చిన్నన్నయ్యను తల్చుకొని అమ్మానాన్నా కంటనీరు పెట్టని రోజులేదు. కాలంగడచిపోతుంది. తానిప్పుడు ఇరవై ఎనిమిదేళ్ళ ప్రౌఢ జీవితం ఎటువైపునుంచి చూసినా అంధకారమయం అయినా మొండి ధైర్యంతో రోజులు గడుపుతోంది. ఏమివ్వక పోయినా దేవుడు ఆపాటి గుండెనిబ్బరం యిచ్చాడు."

లలిత ఆలోచన్లు ఒక మలుపు తిరిగాయి.

"సుజాత తనకు వరుసలో చెల్లెలవుతుంది. పిన్ని కూతురు. ఆమెకు పెళ్ళై రెండు సంవత్సరాలవుతోంది. మొగుడు శేఖర్. ఇంజనీరు. సుజాతకు నెల తప్పినా ఆమెను పురిటికి పంపనని మొండికేసుక్కూర్చొన్నాడు. సుజాత కూడా పుట్టింటికి రానంది. పిన్నికి, చిన్నాన్నను వదిలి యిక్కడికి రావడానికి మనస్సు ఒప్పదు. అందుకే కాన్పైన తర్వాత జాబు వ్రాస్తే పదిహేను రోజులు గడిపించి వెళ్ళుతానందిట."

"సుజాతకేం తోచిందో ఏమో తనకు జాబు వ్రాసింది రమ్మని. అమ్మా నాన్నా కూడ వెళ్ళమన్నారు తన్ను."

"తను బొంబాయికి వచ్చి వారం రోజులు గడిచి పొయ్యాయి. తనకు కూడా సరదాగానే వుంది. ఎందుకో?" లలిత మనస్సు సమాధానం చెప్పటానికి నిరాకరించింది.

"శేఖరం మరీ పసి పిల్లవాడిలాగ వుంటాడు. మాటల్లోను, చేతల్లోను. యింట్లో వుండేంత వరకు సుజాతను సరిగ్గా వూపిరి సలుపుకోనివ్వడు. 'సుజా! సుజా!' అంటూ నిమిషానికోసారి పిలుపు. పొద్దున లేచినప్పటినుండి ఆఫీసుకు వెళ్లేంతవరకు సుజాత భర్తని, స్కూలుకు పంపించే పసిపిల్లవాడి కిలా బుజ్జగించి, అలంకరించి భోజనంపెట్టి సాగనంపుతుంది. మధ్య మధ్య చీవాట్లతో సహా. సుజాత చివాట్లు పెడ్తుంటే మరీ పెట్రేగిపోతాడు శేఖర్. పాపం! నిండు గర్భిణిఐనా ఎంతో నెమ్మదిగా భర్తకి పరిచర్య చేస్తూనేవుంది సుజాత!"

సాయంకాలం శేఖర్ తిరిగొచ్చేటప్పటికి, సుజాత అలంకరించుకొని అతనికోసం ఎదురు చూస్తుంటుంది. భర్తకి కాఫీ, టిఫిన్ అందించి, నవ్వుతూ, తుళ్ళుతూ, అతని అలసటనంతా మాయం చేస్తుంది. కాస్సేపటికి యిల్లు తన కప్పచెప్పి చేతులు కలుపుకొని బైటకు వెళ్తారు. రెండు మూడు దినాలు తానూ వెళ్ళింది, వచ్చిన కొత్తల్లో వాళ్ళతోపాటు. తర్వాత వారితో కలసి వెళ్ళటానికి మనసు రాలేదు. ఎనిమిది గంటలకు తిరిగొస్తారు, వాళ్ళిద్దరు. వాళ్ళకు వడ్డించి, తాను భోంచేసి, వంటింట్లో పని ముగించి బైట పడేటప్పటికి పది గంటలవుతుంది రోజూ."

"తను బొంబాయికి వచ్చిన రోజు సుజాతా శేఖర్ యిద్దరూ వచ్చారు స్టేషనుకు. ట్రైను లోంచి చూస్తే ఎంత ముచ్చటగా వున్నారని. దేవుడు వీరిద్దర్ని ఒకరి కోసమే యింకొకర్ని సృష్టించాడేమో అనిపించింది. శేఖర్ పక్కన నిలబడివుండే సుజాత మరీ అందంగా నిండుగా కనిపించింది."

"అక్కా! వదినా!" అంటూ తన్ను యిద్దరు నోరార పిలుస్తుంటే తనకు ఏదో కొత్తగా వుంది. వారిద్దరి మధ్య వుంటూంటే తనకు ఉత్సాహం బలం అవంతట అవే వస్తున్నాయ్. బ్రతుకంటే ఆశ చిగురిస్తోంది."

ఆ మర్నాడు పొద్దున లలిత వంటింట్లో వుంది. సుజాత శేఖరం మాటలు వినపడుతున్నాయ్.

"ఆహా! దేవుడు కాస్త ఎర్ర మూతి నిచ్చాడని ఎంతసేపు అద్దంలో చూస్కొని నిలబడడం. లెండి! లెండి! అవతల ఆఫీసుకు టైమవుంది." అంటోంది సుజాత.

"ఏయ్! నేనేదో క్రాపింగు కుదరక అవస్థ పడుతూంటే! ఐనా నీవు మెచ్చిందేకదా ఈమూతిని. నీకు మంచి బహుమతి యిస్తాగాని, రా యిలా! దువ్వి పెడుదువుగాని!"

"హు! తప్పుతుందా! తలకాయ వంచండి. అబ్బ! ఏమిటీ వెంట్రుకలు. లక్షణంగా జడవేసి పూలు పెట్టొచ్చు. యిదో! కదుల్తున్నారు. నా క్కోపం వస్తుంది."

"ఏ సుజీ! ఎంత గట్టిగా మొట్టికాయపెట్టడం, చూడు నొప్పితో నా కళ్లల్లో నీళ్ళు తిరుగుతున్నాయి."

"నా బుజ్జీ! నొప్పెడుతోందా? సాయంకాలం వరకు జ్ఞాపకం పెట్టుకొని త్వరగా యింటికి వచ్చేయండి. అదో! అలా ముఖం పెడ్తే నేనివ్వాళ్ల మిమ్మల్ని ఆఫీసుకు వెళ్ళనివ్వను."

"ఏం చేస్తావో? వెళ్ళనివ్వక!"

"ఏదో చేస్తాను పూజ చేసుకొంటాను! చాలా? ఊ! త్వరగా తెమలండి మరి."

"పెంద్రాళే వస్తేనో! ఏమిస్తావు?"

"మీ మామూలు వుండనే వుందిగా!"

"మరిప్పటిది!"

"యిస్! యెన్నేమిటి! వదలండి."

"రామచంద్రా! వదల్రు! అదో అక్కయ్య వచ్చింది."

అంటూ తుర్రున పరిగెత్తుక వచ్చింది ఆయాసపడుతూ. వంటింట్లోవున్న లలితను చూసి అమాయకంగా నవ్వింది.

రెండ్రోజుల తర్వాత వారిద్దరు లలితను సినిమాకు రమ్మన్నారు. లలితకు సినిమాకు వెళ్ళాలని వున్నా వారితోపాటు వెళ్ళటానికి మనస్కరించలేదు తలనొప్పని రాలేనంది. వాళ్ళూ వద్దనుకొంటే తానే బలవంతం చేసి పంపించింది, లలిత.

సుజాతా శేఖర్లు సినిమా నుంచి వచ్చేటప్పటికి లలిత భోంచేసి గదిలో పడుకొనుంది. వారు భోజనాలకు కూర్చొంటుంటే లలిత వెళ్ళింది వడ్డిస్తానని. ఐతే సుజాతా శేఖర్లు వద్దంటే వద్దని బ్రతిమాలి ఆమెను పడుకొమ్మని పంపించారు. ఇక తప్పనిసరిగా తన గదిలోకి వచ్చేసింది లలిత. వారి మాటలు వినపడుతున్నాయ్.

శేఖర్ అంటున్నాడు "సుజా! నాకు మజ్జిగన్నం అక్కర్లేదు. కడుపు నిండిపోయింది."

"వద్దంటే వినవా? నేను తిన్ను. నువ్వేతిను."

"ఏయ్! ఏమిటది? మజ్జిగన్నం తినకపోతే వేడిచేస్తుంది వూ! త్వరగా కానివ్వండి. అర్ధరాత్రి అయింది."

"వూహు! నేను తిన్నంటే తిన్ను."

"సరే, నామాట వినరన్నమాట! ఏలా తినిపించాలో నాకు తెల్సు. వూ! నోరు తెరవండి. ఇప్పుడు చూడు అబ్బాయిగారికి ఎలా మ్రింగుడు పడ్తున్నదో!"

"సుజా! మరి నేను నీకు!"

నన్ను క్షమించవూ!

"అమ్మోమ్! ఇదేమిటీ? వేలు కొరికావ్!"

"అది మీవేలా? నాకు ఆవకాయ ముక్కని పించింది. అబ్బ! ఎంత రుచిగావుందో!"

"నిన్ను! నిన్ను.. ....."

"ఆ! అవన్నీ తర్వాత. ముందిక్కణ్ణుంచి లేస్తారా? నాకింకా బోలెడు పనుంది"

"సుజా! పది నిముషాలు టైమ్. రాకపోయావో అస్సలు నీతో మాట్లాడను, మళ్ళీ."

"అబ్బ! వస్తున్నా! పదండి"

లలితకు ఆ దంపతుల దాంపత్యం చూసి సంతోషం, తనపై అంతులేని జాలి, విధిపై వుక్రోషం, ఒక్కసారి కలిగాయి.

"సుజాత సంసారంలో అమృతం చిందులొలుకుతూంది. స్త్రీగా, భార్యగా సుజాత తన జీవితాన్ని సార్థకం చేసుకొంటూంది. తనే సుజాతయ్యుంటే!" లలిత ఆలోచన్లకు అవధుల్లేవు.

మర్నాడు పొదు న కాఫీ చేస్తుంటే వెనుక ఏదో చప్పుడు అయింది. లలిత వెనక్కు తిరిగిచూసింది. శేఖర్ నీరసంగా నిస్సహాయంగా నిలబడి వున్నాడు

"వదినా! సుజాతకి సుస్తీగా వుంది మిమ్మల్ని రమ్మంటోంది" అన్నాడు శేఖర్ విచారంగా.

లలిత వెళ్ళి చూసింది. సుజాత ఒళ్ళు వేడిగా వుంది. నవ్వుతూనే "అక్కయ్యా! కాస్త ఒళ్ళు నొప్పులు, జ్వరం పోతుందిలే!" అంది సుజాత

"సుజా! డాక్టర్ని పిలుచుకొస్తా" అన్నాడు శేఖర్.

"డాక్టరూ వద్దు, యాక్టరూ వద్దు మీరు ఆఫీసు కెళ్ళండి. నాకేం ఫర్వాలేదు" అని శాసించిందామె.

"చూడండి వదినా! తన్ను యిలా వదలి నేను ఆఫీసు కెళ్ళాలట! ఎలా వెళ్ళడం?" అన్నాడు శేఖర్ దీనంగా.

"అక్కయ్యా, నీవైనా చెప్పు. ఈ కాస్త జ్వరానికే యింత గాభరా పడితే ఎల్లాగ? ఇంకా ముందున్నది ముసళ్ళ పండుగ" అంది సుజాత నవ్వుతూ

"సుజా! నువ్వలా మాట్లాడకు. నాకు భయమేస్తుంది." అన్నాడు శేఖర్ ప్రార్థిస్తున్నట్టుగా

కొసకు లలిత "ఫర్వాలేదు లెండి మీరు వెళ్ళండి నేనున్నాగా!" అంది ధైర్యం చెపుతూ

శేఖరం అయిష్టంగా కదిలాడు అక్కణ్ణుంచి సుజాతను వదల్లేక వదల్లేక వెళ్ళాడు ఆఫీసుకు ఆరోజు భర్తని బతిమాలి పంపించేటప్పటికి సుజాతకు తలప్రాణం తోక కొచ్చినట్టయింది.

సాయంత్రాని క్కూడా జ్వరం తగ్గలేదు డాక్టర్ని వెంటపెట్టు కొచ్చాడు, శేఖర్

డాక్టర్ సుజాతను పరీక్షించి, యేదో విషజ్వరమన్నాడు. ఆమె గర్భవతని తెలుసుకొని తమ నర్సింగ్‌హోమ్‌లో చేరిస్తే మంచి దన్నాడు

శేఖర్ అవస్థ వర్ణనాతీతం! కళ్ళలో నీళ్ళు నింపుకొన్నాడు. సుజాత అతన్ని బుజ్జగిస్తూ, వోదారుస్తూ, మధ్య మధ్య మందలిస్తూ ధైర్యం చెపుతూవుంది డాక్టర్ చెప్పిన మేరకు సుజాత వద్దని ఎంత చెప్పినా వినకుండా, శేఖర్ ఆమెను నర్సింగ్ హోమ్ చేర్పించాడు.

నర్సింగ్ హోమ్‌కు అందరూ వెళ్ళారు అక్కడ సుజాత మూడు నాలుగు రోజులువుంటే చాలన్నారు

"అక్కయ్యా! నీ కెంత కష్టం యిస్తున్నాం!. ఏమండీ! అక్కకు మరీ ఎక్కువ పని పెట్టకండి. ఈ మూడు నాలుగు రోజులు ఎలాగో సర్దుకోండి" అనింది సుజాత

"ఏమిటి సుజాతా! నువ్వు మరీను, నాకేం కష్టం మధ్య. నువ్వు హాయిగా విశ్రాంతి తీసుకో" అంది బాధ పడుతూ లలిత

సుజాతను ఒక పట్టాన వదిలి రాలేదు శేఖర్. సుజాతకూడా భర్త వెళుతున్నాడంటే కళ్ళలో భయాందోళనలు నింపుకొని దిగాలుగా వుంది వాళ్ళిద్దరి ఆవేదనను చూడలేకపోయింది కొనకు డాక్టర్లు వచ్చి ఏం భయంలేదని శేఖర్ని సాగనంపారు

ఆ రాత్రి భోజనానికి హోటలుకు వెళ్ళారు యిద్దరూ శేఖర్ మనసు సుజాత దగ్గరే వదిలేసి వచ్చాడు. విస్తట్లో ఎక్కడి వక్కడే వదిలేశాడు. విధిలేక కాస్త ఎంగిలిపడ్డాడు

లలిత రెండు రూపాయలు దండుగంది.

అతను దిగాలుగా నవ్వాడు.

పొద్దున శేఖర్ ఎంతసేపటికీ లేవనే లేదు.

లలిత అతనికోసం ఎనిమిది గంటలవరకు ఎదురు చూసింది, రూము నుంచి బైటికి వస్తాడేమోని. కొనకు విసిగిపోయి తనే కాఫీ తీసుకొని వెళ్ళింది, రూములోనికి

శేఖర్ మేల్కొనే వున్నాడు. కళ్ళంతా ఎర్రగా వున్నాయ్ రాత్రంతా నిద్రపోయినట్టు లేదు. ఏదో ఆలోచిస్తూ ఎక్కడో చూస్తున్నాడు, వెల్లకిలా పండుకొని. సిగరెట్ పీకలు ఒక కుప్పగా పడి వున్నాయ్

ఆతని వాలకం చూసి లలిత కాస్త వెనక్కు తగ్గింది కాస్సేపు చూసి "కాఫీ తీసుకోండి" అంది మెల్లగా

కాఫీ తాగుతూంటే అతనిలో కాస్త చైతన్యం వచ్చింది

మళ్ళీ లలిత "మీరు స్నానం చేసి వస్తే నేను టిఫిన్ రెడి చేస్తాను" అంది

టిఫిన్ తినేటప్పుడు శేఖర్ హుషారుగా వున్నాడు. సుజాతను చూడ్డానికి వెళ్తున్నాననేమో!

లలిత అతనో "ఆస్పత్రికి మీ రొక్కరే వెళ్తారా! నేనూ రావాలా?" అంది.

"వదినా! నేను సుజాతను చూసి ఆఫీసు కెళ్ళిపోతాను. సాయంకాలం వద్దురుగాని! అది సరే గాని వదినా! నేను మీకంటే చిన్నవాణ్ణి కదా, వరుసలో నాకు మీరు గీరు అనడం బాగోలేదు. దయచేసి సుజాతను సుజా అని పిలిచినట్టుగా, మీరు నన్ను శేఖర్ అనండి చాలు" అన్నాడు శేఖర్.

లలితవూరికే నవ్వింది అతను బైటికి వెళ్లేటప్పుడు మళ్ళీ ఆమె "సుజాతకు కాఫీ టిఫన్ పట్టుకెళ్ళండి" అంది

"ప్? వదినా! నేనసలు మీతో మాట్లాడను. మళ్ళీ ప్రారంభించారు. అండి అని."


ఇక సుజాతకు తప్పలేదు. "సరేలే! శేఖర్! సాయంకాలం త్వరగా వచ్చెయ్" అంది ఆమెకేమిటో కొత్తగా వుంది అతన్ని పేరుపెట్టి పిలుస్తుంటే గుండెల్లో ఏదో మధురంగా వుంది

శేఖర్ వెళ్ళిపోయాడు. లలిత "శేఖర్!" "శేఖర్" అని ఎన్నోసార్లు తనకుతాను చెప్పుకుంటూంది.

సాయంకాల మయ్యేటప్పటికి, ఎన్నో యుగాలైనట్లైంది లలితకు శేఖర్ వస్తూనే "వదినా త్వరగా బయల్దేరాలి" అంటూ తొందరపెట్టాడు. లలిత యెక్కడి పన్లక్కడే వదిలి బయల్దేరేటప్పటికి పది నిముషాలైంది.

అంతలోనే శేఖర్ "అబ్బ! ఎంతసేపు వదినా! త్వరగా! ప్లీజ్! టైమైపోతోంది. అస్సలు మీ ఆడవాళ్ళంతా ఒక్కటే. వూ! అయిందా? ఇంకా ఎంతసేపు వదినా?" అంటూ రకరకాలుగా గునుస్తూ లలితకు చేతులు కాళ్ళు ఆడకుండా చేశాడు.


అతనలా తన్ను ఆత్ర పెడుతుంటే, లలితకు





మీ చర్మాన్ని పుష్పదళం లాగ మెత్తగా, మృదువుగా యౌవనంగా వుంచుకోండి...

ఇందుకు మీ-చర్మమందలి స్వాభావిక తేమను మీరు నిలబెట్టుకోవాలి. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌లోగల ఒక ప్రత్యేకమైన పదార్థము 'హ్యూమెక్టెంట్' చర్మపు తేమను నిలబెట్టి మీ చర్మాన్ని దుమ్ము, వాతావరణమునుండి రక్షిస్తుంది. తేలికైన, మంచువంటి పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మిమ్మలిని సొగసుగా కనబడేటట్టు వుంచి మీ చర్మాన్ని ఎల్లప్పుడు అందంగా, మృదువుగా, యౌవనంగా వుంచుతుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మాత్రమే రాసుకొంటే మీ ముఖము సహజ మనోహరత్వముతో వుంటుంది. లేకపోతే అది రాసుకొన్న తరువాత పౌడర్ అద్దుకోవచ్చును. అప్పుడు పౌడర్ గంటల కొలది ఏక రీతిగా అంటుకొని వుంటుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్: ప్రపంచమంతటా అందకత్తెలు వాడే క్రీమ్!



పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ పౌడర్ అద్దుకొనుటకు ఉత్తమమైనది

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

నన్ను క్షమించరూ!

చెప్పలేనంత హుషారుగా వుంది.

"ఆ సాయంత్రం సుజాతకు జ్వరం తగ్గుముఖం పట్టింది శేఖర్, భార్యకు పళ్ళు పాలు అందిస్తూ, ఆమె కేవో విషయాలు చెప్తూ నవ్విస్తూ హడావిడి చేస్తున్నాడు.

మాటల్లో కాలం యిట్టే గడిచిపోయింది. ఇద్దరికీ సుజాతను వదలి బైటికి వచ్చేసైంది. శేఖర్ సుజాతను వదలి రావటానికి ఒక పట్టాన యిష్టపడలేదు. "సుజా! డాక్టర్నడిగాను. మర్నాడు పొద్దున నిన్ను పిల్చుకొని వెళ్ళమన్నారు. రేపు పొద్దున్న వచ్చేస్తాను. హాయిగా నిద్రపో! ఏం?" అంటూ శేఖర్, భార్యకు పదేపదే చెప్తున్నాడు.

సుజాత నవ్వుతూ "అల్లాగే" అంటూ లలిత వైపు చూస్తోంది. లలిత ఆమె కళ్ళల్లోని దిగులు, వ్యథనీ స్పష్టంగా చూసింది.

"అక్కయ్యా! పొద్దుటి నుంచి సాయంత్రం వరకు నేను లేకుండా ఒంటిగా ఎలా వుంటున్నావో యింటో! ఏమండీ! ఒక్కమాట. రేపు అక్కకు సినిమా చూపెట్టండి. ఆమెకు కాస్త రిలీఫ్‌గా వుంటుంది" అంది సుజాత.

"ఎందుకులే? సుజా? నీవు వచ్చిన తర్వాత అందరం పోదాం!" అంది లలిత అప్రయత్నంగా.

అంతలో శేఖర్ "వద్దొదినా! సుజీ చెప్పిం తర్వాత నేను మిమ్మల్ని సినిమాకు తీసుకెళ్ళ వలసిందే" అన్నాడు. సుజాత కూడా "వెళ్ళిరా, అక్కా! ఫర్వాలేదు" అంది.

ఇంటి కొచ్చిన తర్వాత శేఖర్ భోంచెయ్య నన్నాడు

"శేఖర్! అన్నం తినడం ఎందుకు మానడం, సుజాత మరీ మరీ చెప్పిందిగా. తిను మరి" అంది లలిత లతనో మందలిస్తున్నట్టుగా. ఆమె స్వరంలో చనువు అపేక్ష మిళితమై వున్నాయి.

"వద్దొదినా! నాకాకలి లేదు. నీవు తినెయ్" అన్నాడతను.

"ఏమిటి శేఖర్ నీ పిచ్చి! చెబితే వినవు కదా, సరే, నేనూ అన్నం తినను పో!" అంది అలుగుతున్నట్టుగా.

"వదినా అల్లాంటి పని మాత్రం చెయ్యకు. నీకు పుణ్యం వుంటుంది పద వడ్డించు" అంటూ శేఖర్ లలిత వెనుక దారి తీశాడు వంటింట్లోకి.

అతనికి లలిత కొసరి కొసరి వడ్డించింది. ఆమెలో వద్దు వద్దని చెప్పి శేఖర్ అలసిపోయాడు. భోజనం ముగిస్తూనే తన గదిలోకి వెళ్ళిపోయాడతను.

ఆ రాత్రి లలితకు ఎంత సేపటికీ, నిద్ర రాలేదు.

"ఏమిటి శేఖర్ మనస్సు. అతని భావాలు తన కంతు పట్టకుండా వుంది. అతనంటే ఎందుకు తనకీ వుత్సుకత అతన్ని దగ్గిరగా, ఒంటరిగా, చూస్తుంటే తనలో శిథిలమైన కోర్కెలు మళ్ళీ కొత్తగా పుట్టుకొస్తున్నాయి. మనస్సు వశం తప్పుతోంది. ఎంత దిగాలు పడిపోతాడు మనిషి, తన దగ్గర కూడా. తన బతుక్కి అతనికి ధైర్యం చెపుతోంది. అతన్ని పసిపాపలా దగ్గరకి తీసుకొని లాలించాలనిపిస్తుంది. అతనితో ఏకాంతం, రేపొక్క దినమే! శేఖర్... శేఖర్."

లలిత కెప్పుడు నిద్ర పట్టిందో?

అమర్నాడు పొద్దున శేఖర్‌లో ఉత్సాహం పరవళ్ళు తొక్కుతోంది. వంటింట్లో కూర్చొని లలితతో కబుర్లు చెప్తున్నాడు. ఆమెను నవ్విస్తున్నాడు. ఆమె గలాగలా నవ్వుతూ వుంటే తనామెను చూస్తూ, కొత్తగా.

అతని మాటలు వింటూంటే లలితకు మనస్సు పరవశమవుతూంది. అంతులేని ఆవేశంతో, ఆశగా, మనస్ఫూర్తిగా నవ్వుతూ ఆతనికి పూర్తిగా ప్రోత్సాహమిస్తోంది.

ఉన్నటుండి లలిత "అమ్మా" అని అరచింది.

శేఖర్ "వదినా! ఏమైంది. ఏమైంది" అంటూ దగ్గర కొచ్చాడు.

లలిత కుడిచెయ్యి విదలిస్తోంది. బాధతో ఆమె కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

శేఖర్ చటుక్కున ఆమె చెయ్యి పట్టుకొని చూశాడు. రెండు వేళ్ళు కాలి ఎర్రగా వున్నాయి. అప్పుడే బొబ్బలెక్కుతున్నాయి.

"అరెరె ఎంత పనైంది వదినా! ఆగు" అంటూ పరుగుతో పోయి కొబ్బరినూనె తెచ్చాడు. నూనె రాసి ఏదో ఆయింట్‌మింట్ పూశాడు. రెండు వేళ్ళకు విడివిడిగా కట్లు కట్టాడు.

అతనలా తన చెయ్యి పట్టుకొని, శుశ్రూష చేస్తూంటే లలిత తన బాధ మరచిపోయింది. అతన్నే చూస్తున్నది, రెప్పలార్పకుండా.

కట్టు కట్టడం ముగించి శేఖర్ "ఎంత పని జరిగింది వదినా! ఇదంతా నా మూలానే! నానుంచే నీవు పరధ్యానంగా వున్నావు" అని ఎంతో చింతిస్తున్నట్టు కనబడ్డాడు. అతని ముఖం ఎర్రగా తయారయింది, సిగ్గుతో.

లలిత ఆతని ముఖం కొన్నిక్షణాల పాటు తదేకంగా చూసింది. శేఖర్ కూడా ఆమెనే చూస్తున్నాడు.

ఆతని ముఖంలో అదే అమాయికత, చూపుల్లో అదే నైర్మల్యం! లలిత వూహించుకుంటున్న భావాలు ఏవీ కనపడలేదామెకు.

"ఏమిటి వదినా! అలా చూస్తున్నావ్! నొప్పిగా వుందా? ఇక నీవు వంటింటి చాయలకు పోవటానికి వీల్లేదు. ఆఫీస్‌బాయ్‌తో హోటల్ నుంచి భోజనం పంపిస్తాను. పూర్తిగా రెస్టు తీసుకో. సాయంకాలం సుజాతను చూడడానికి వెళ్తాంగా! అక్కడే డాక్టర్ దగ్గిర మంచి మందు వేళ్ళకు పూయిస్తే సరి. వదినా నాక్కాస్త పనుంది నేనిప్పుడే వెళ్ళాలి యేం?" అంటూ శేఖర్ ఆవేళ త్వరగా వెళ్ళిపోయాడు, యింటి నుంచి.

ఆదినమంతా లలిత ఒంటరితనంతో, ఎన్నో ఆలోచనలతో, ఎంతో బాధపడింది. ఆమె కావేళ చెయ్యటానికి పనులేవు. ఏం చెయ్యాలో తోచ లేదు. హోటల్ భోజనం బాగానే వుంది.

రాబిన్ బ్లూ
ప్రపంచమంతటా చాలా
హెచ్చుగా అమ్మబడుతున్న
నీలి

ప్రపంచమంతటా స్వచ్ఛమైన అల్ట్రా మెరైన్ నీలి. వస్త్రాలకు తెలుపుదనాన్ని చేకూర్చడంలో సాటిలేనిదిగాను రాబిన్ బ్లూ బహుళ ప్రఖ్యాతి పొందివున్నది.

ప్రకృతిసిద్ధమైన కంటికింపుగావుండే తెలుపుదనాన్ని చేకూర్చగల నికార్సయిన నీలి రాబిన్ బ్లూ. ఒక పొట్లంతో ఎన్నోసార్లు వస్త్రాల ఉతుకవచ్చు. రాబిన్ బ్లూ వస్త్రాలకు చెరుపు చెయదని జ్ఞాపకం వుంచుకోండి.

నకిలీ వాటిని గమనించండి. అచ్చమైన రాబిన్ బ్లూ కోరి తీసికోండి.





మీ వస్త్రాలకు ప్రకృతిసిద్ధమైన,
కంటికింపుగావుండే తెల్లదనాన్ని
రాబిన్ బ్లూ
చేకూర్చగలదు



ARBC-29 TEL

నన్ను క్షమించరూ!

అనాలోచితంగా శేఖర్ సుజాతల గదిలోకి వెళ్ళింది. అల్మెరా నిండా సుజాత చీరలు లెక్కకు మించి వున్నాయి. వాటిలో లలితకు ఎరుపు రంగు షిఫాన్ చీర నల్లటి లేసు బార్డర్‌తో ఎంతో నచ్చింది. భుజంపై వేసుకొని, అద్దంలో చూసుకొంటూ ఎలా వుంటుందో పరీక్షగా చూసుకొంది. దాంతో ఆమెకు తన అందం యినుమడించినట్లు కన్పడింది.

సాయంకాలం నాలుగ్గంటల నుంచి శేఖర్ కోసం ఎదురు చూస్తోంది లలిత. ఎల్లాగైతేనేం, ఐదు గంటలకు ఆమె తపస్సు ఫలించినట్లుగా శేఖర్ తిరిగొచ్చాడు.

వస్తూనే "వదినా, ఎలా వుందినొప్పి." అంటూ అడిగాడు.

లలితకు ఆ నొప్పి ఎప్పుడో తగ్గిపోయింది. అదే మాట చెప్పిందతన్తో.

ఐనా శేఖర్‌కు తృప్తి కలగలేదు. డాక్టర్‌కు చూపించి మంచిమందు వేయిద్దాం! వదినా! ఎందుకైనా మంచిది.' అన్నాడు ఎంతో ఆపేక్షతో.

శేఖర్ తన గదిలోకి వెళ్ళి డ్రెస్ చేసుకొని వచ్చాడు కాస్సేపటికి. లలిత అలాగే కూర్చొనుంది, పరధ్యానంగా ఏదో ఆలోచిస్తూ. శేఖర్ కాస్త చిరాకు కనపరచాడు. "లే వదినా! త్వరగా పోవాలి, నర్సింగ్ హోమ్‌కు వెళ్ళాలి. సుజాతను చూసి సినిమాకు వేరే వెళ్ళాలి. అప్పుడే ఆరు కావస్తోంది" అన్నాడామెతో.

లలిత అతన్నే తదేకంగా చూస్తోంది. మనిషి ఎర్రగా నిండుగా వున్నాడు. నున్నటి కోలముఖం అద్దాల్లా మెరిసే స్వచ్ఛమైన కళ్ళు గిరిజాల జుత్తు, తెల్లటి టెర్రిలిన్ సూట్‌లో అతని అందం యినుమడించింది. అతనిలోని ఆకర్షణకు లలిత లొంగిపోతూంది.

శేఖర్ యికవుండలేక పోయాడు. లలిత దగ్గరగా వచ్చి ఆమె చెవి దగ్గర నిల్చొని గట్టిగా అరచినంత పని చేశాడు.

"హో వదినా! నిద్రపోతున్నావా? బాగానే వుంది అమ్మాయిగారి పని! లే!లే!" అన్నాడు.

అతని వూపిరి లలిత చెంపలకు వెచ్చగా తగులుతూంది. లలిత ఒళ్ళు పులకరించింది. ఏదో ఆవేశం ఆమెనావహించింది. ఆమెలో నిద్రపోతున్న వాంఛలు మేల్కొని పడగలు విప్పాయి. చల్లారిపోయిన రక్తం ఒక్కసారిగా సలసలా కాగజొచ్చింది ఆమె నరాలన్నీ కోర్కెలతో అల్లల్లాడసాగాయి.

అంతలోనే శేఖర్ "హో! పర్సు మర్చిపోయాను" అంటూ దూరంగా జరిగి తన గదిలోకి వెళ్ళాడు.

మళ్ళీ కాస్సేపటికి అతను లలితను చూసేటప్పటికి తన కళ్ళను నమ్మలేకపోయాడు.

లలిత ఎరుపురంగు షిఫాను చీర కట్టుకొంది దానికి మాచ్ అయే చోళీ వేసుకొంది. కోర్కెలతో వూగిపోతూ లలిత అతని ముందొచ్చి నిలుచొంది

ఆమెను చూస్తూ, "ఎంత బాగుంది వదినా!మీ నుంచి ఆ చీరకు అందం యినుమడించింది. పోదాం పద, టైమైపోతోంది." అంటూ బయటికి దారి తీశాడు.

సుజాత లలితను చూసి ఎంతో సంబర పడింది. "అక్కయ్యా! ఎంత ముద్దొస్తున్నావు" అంటూ తెగ పొగిడింది.

లలిత సిగ్గుతో కుంచించుకు పోయింది చెల్లెల్తో మనసువిప్పి మాట్లాడటానికి ఆమెకు ధైర్యం చాల్లేదు

శేఖర్ సుజాతను చూస్తూనే సినిమా సంగతి గాని, తదితర విషయాలు గాని, పూర్తిగా మరచి పొయ్యాడు భార్యతో 'సుజా! నీవిక్కడికి వచ్చి మూడురోజులైంది అబ్బ! నాకు మాత్రం మూడు యుగాలైనట్టుంది రేపు నిన్ను డిశార్జి చేస్తారట. సుజా! జన్మజన్మలకీ వద్దు మనకీ ఎడబాటు. నీవు యింట్లో పూర్తిగా రెస్టు తీసుకోవాలి. లేదా నాపై ఒట్టే, ఏం? అన్ని పన్లనే చేస్తాగా! నీవు హాయిగా పండుకొని నేనేమిచెయ్యాలో ఆజ్ఞాపిస్తూండు! ఏం సుజీ!" అంటూ గునుస్తున్నాడు.

సుజాత నవ్వుతూ "అల్లాగేం? సరేలెండి. ముందు మీ పన్లు మీరు నా సహాయం లేకుండా చేసుకోడం నేర్చుకోండి తర్వాత నా సంగతి చూద్దురు గాని!" అంది

శేఖర్ ఉక్రోషంతో "హో! సుజా! నీ కెప్పుడూ వేళాకోళమే! ఐనా చూస్తావుగా? నేను పూర్తిగా మారాను! నీవే ఆశ్చర్యపోయి నీ ముక్కుమీద వేలు వేసుకొని బొమ్మలా నిలబడాలి" అన్నాడు ధీమాగా.

"సర్లెండి! ఇదే కళ్ళతో చూస్తానుగా!" అంది సుజాత.

వాళ్ళిద్దరు మాటల్లోపడి లలిత ధ్యాసే మరిచి పొయ్యారు, కాస్సేపు లలితకేం పాలుపోలేదు. వచ్చిపోయే నర్సులను, డాక్టర్లను గమనిస్తోంది. ఐతే ఆమె మనసుమాత్రం ఏమేమిటో ఆలోచిస్తోంది. శేఖర్‌పై కసి పుట్టుకొస్తోంది. "ఏమిటి? ఇతని వాలకం! ఇక్కడి కొచ్చేదాకా ఎంత వూరించాడు. భార్యను చూస్తూనే ఈ లోకంలోనే వున్నట్టులేదు. ఐనా భార్యంటే ఎందు కింత పిచ్చి ఈతనికి. ఇంతకీ ఏముంది సుజాతలో, అంత ఒళ్ళు మరచి పోవడానికి. ఛ! ఛ! ఈతన్ని నమ్మకోడం తనదే బుద్ధి తక్కువ! మళ్ళీ సినిమాకు పిలిస్తే రానని బాగా గట్టిగా అతనికి బుద్ధి వచ్చేట్టు చెప్పాలి. తనంటే ఎందు కింత నిర్లక్ష్యం శేఖర్‌కి!" లలితకు ఆవేశం ముంచుకొస్తోంది. ముఖం కందగడ్డలా తయారైంది.

సుజాత, లలితను గమనించింది తాము చేసిన తప్పు తెలిసొచ్చింది. "పాపం! ఆమెను ఒదిలి తాము చేస్తున్నదేమిటి? అక్క ఎంత బాధపడ్తోందో? ఏం చెయ్యాలి?"


తక్షణం భర్తతో యిలా అంది "ఇంత మతి మరపైతే ఎల్లాగండి? అవతల సినిమాకు టైమవుతోంది అక్కయ్యను జాగ్రత్తగా తీసుకెళ్ళండి. నాకు నీరసం వస్తోంది మీతో మాటలు పెంచుకొని" లోలోపల ఆమెకు బాధగా వున్నా

సుజాత మాటలకు శేఖరం దెబ్బతిన్న పక్షిలా గిలగిలలాడాడు దీనంగా లేచి నిల్చొని "అల్లాగే సుజీ! మేం వెళ్తాం! నీవు హాయిగా పడుకో!" అంటూ లలితతో "రా వదినా! వెళ్దాం! ఇంకాస్సేపే వుంది" అన్నాడు మెల్లగా.

అతన్నా స్థితిలో చూసేటప్పటికి సుజాతకు, శేఖరాన్ని తన గుండెల కదుముకొని వోదార్చాలనిపించింది ఆమె కళ్ళల్లో నీళ్ళొకటే తక్కువ. మనస్సు నిశ్శబ్దంగా యేడుస్తోంది

లలితతో "వెళ్ళిరా! అక్కయ్యా రేపట్నుంచి నీకు ఎలాగు తప్పదు యింటి చాకిరి" అంది బలవంతంగా నవ్వు తెచ్చుకొంటూ, సుజాత

తన ఆలోచన్లని పక్కకినెట్టి సినిమాకి బయల్దేరింది ఆమెలో ప్రవేశించిన విషపు ఆలోచన, "ఇంత మంచి సమయం మళ్ళీ నీకురాదు. చేజిక్కిన అవకాశాన్ని వదులుకోకు ఛో! ఛో!" అంటూ లలితని ముందుకు తోస్తోంది.



అహం అడ్డొస్తున్నా, "వెళ్లొస్తాం, సుజా! నీవు రెస్టు తీసుకో!" అంటూ లలిత, శేఖర్‌కంటే ముందుగా బయల్దేరింది.

సినిమాచూసి రాత్రి పదకొండు గంటలకు యిల్లు చేరారు యిద్దరూ. సినిమాలోగాని, యింటికొచ్చిం తర్వాతగాని శేఖర్‌లో మొదటవున్న ఉత్సాహం, చురుకు తనం అంతగా వున్నట్టు కనపళ్లేదు లలితకు.

ఎల్లాగైతేనేం, "సినిమా బాగుందా వదినా?" అంటూ అడిగాడు శేఖర్.

లలిత మర్మ గర్భంగా నవ్వి బాగానే వుందంది.

సినిమాలో నాయకీ నాయకుల ప్రణయ సన్ని వేశాలుచూసి, లలిత ఎప్పుడు లేనంత పరవశించి పోయింది. ఆమె మనస్సు తహతహలాడుతోంది, శేఖర్ పొందుకోరుతూ. అదేపనిగా, సినిమాలో పక్క పక్కన కూర్చొన్నపుడు, శేఖర్ చేతికి తన చేయి తగిలించింది రెండు మూడుసార్లు. అతనే భావమూ వ్యక్తం చేయకపోగా ఆమెలో తొందర పాటు యింకా ఎక్కువయింది.

అన్నంతింటూనే, శేఖర్ తన గదిలోకివెళ్ళి పోయాడు, పడుకోవటానికి.

లలిత మనస్సు, మనస్సులో లేదు. త్వరత్వరగా తనపన్లన్నీ ముగించింది. సాయంకాలం ధరించిన డ్రస్సులో ఒళ్ళంతా చీకాకుగా వున్నా, అల్లాగేవుంది చీర మార్చుకోకుండా.

అడుగులు తడబడుతుండగా, మెల్లగా శేఖర్ గది వైపు వెళ్ళింది. లోపలనైపులైటు వెలుగు తూనే వున్నట్టుంది. లలితకు అనుమానం కలిగింది. శేఖర్ నిద్రపోకుండా తనకోసం ఎదురు చూస్తు న్నాడాని.

బరువెక్కుతున్న గుండెలతో అతని గదిలోకి ప్రవేశించింది.

ఆమెకంతులేని ఆశాభంగం కలిగింది. శేఖర్ అప్పుడే నిద్రలో మునిగి పోయివున్నాడు.

నిద్రాదేవి ఒడిలో ఆడుకొంటున్న పసిపాపలా వుందాతని ముఖం. ఫాన్‌నుండి వచ్చే గాలికి, ఆతని వుంగరాలజుత్తు, అదేపనిగా, అలల్లా కదుల్తు న్నాయి.

లలితకు కాళ్ళు ఒణుకుతున్నాయి. అంత చల్లని గాలిలో కూడా, ఒళ్ళు చెమటలు పడ్తూంది. ఏం చెయ్యాలో తోచడంలేదామెకు. అదేపనిగా శేఖర్‌ని చూస్తూవుంది. మొండిధైర్యంతో ముందుకు సాగింది.

శేఖర్ వెల్లకిలా పండుకొని, రెండుచేతుల్తోను పుస్తకాన్ని, ఎదపై ఆనించుకొని వున్నాడు.

లలిత మెల్లగా ముందుకు ఒంగి అతని ముఖాన్ని తనివిదీరా కొన్ని నిమిషాలు చూసింది. మెల్లిగా శేఖర్ పట్టుకొన్న పుస్తకాన్ని తన చేతుల్తో విడ దీసింది. ప్రక్కనేవున్న టేబిల్‌పై, దాన్ని చప్పుడు చెయ్యకుండా వుంచడానికి పక్కకి తిరిగింది.

"సుజీ! నా సుజీ!" అంటూ గొణుగుతూ పక్కకు తిరిగాడు శేఖర్ అంతలోనే.

ఆ మాటలు చెవిని పడ్తూనే, లలితకు సిగ్గు భయం నరనరాల్లో వ్యాపించి పోయాయి. చేష్టు లుడిగి ఒక్క క్షణంపాటు శిలైంది. అంతలోనే, ఆమెకు తెలీకుండానే ఆమె కాళ్ళు బలాన్ని కూడ గట్టుకున్నాయి. కొన్నా క్షణాల్లో, తన గదిలోకి పరి గెత్తి వచ్చేసింది లలిత.

ఆమె గుండెలు యింకా వేగంగా కొట్టుకుంటు న్నాయి. ఎంతప్రయత్నించినా, లలితకు శరీరం వశం తప్పుతుంది.

దాదాపు పిచ్చిదాన్లా తయారయ్యింది, లలిత.

ఆమె అనాలోచితంగా చేతులు చూసుకొంది. శేఖర్ పట్టుకొన్న పుస్తకాన్ని పట్టుకొచ్చేసింది,

నన్ను క్షమించరూ!

ఆతని గదిలోనుండి వచ్చేటప్పుడు.

పేజీలు తిప్పి చూసింది. శేఖర్ డైరీ. కాస్తే పైన తర్వాత ఆమెలో ఉత్సాహం ముంచుకొచ్చింది డైరీని చూడడానికి. పేజీలు తిప్పుతూ శేఖర్ డైరీ చదవసాగింది లలిత.

"సుజాత చెప్పింది, వాళ్ళక్క లలిత వస్తోందని యిక్కడికి ఆమె ఎలా వుంటుందో నేను సరిగ్గా చూడ్లేదు. ఐనా సుజాత జాబు వ్రాసిన తక్షణం ఆమె ఇక్కడికి వస్తుందంటే, నాకెంతో గౌరవం కలుగుతోంది ఆమె పట్ల. సుజాతకు యికనుంచి కాస్త విశ్రాంతి లభిస్తుంది."

"ఈ వేళ వదినను చూశాను. ఆమెను చూస్తూనే వదినా అని నోరారా పిలవాలనిపించింది. ఆమె అందమైన కళ్ళల్లో దిగులు, నిరాశ గూడుకట్టుకొని వున్నాయి. దేవుడు ఎంత అన్యాయం చేశాడు వదినకు. అతని లీలలకు, అమాయికత్వం, అసహాయత మూర్తీభవించిన ఈమేనా గురి! ఛ! విధి ఎంత క్రూరమైంది"

"వదిన్ని యింట్లో చూస్తుంటే నాకు ఎంతో ధైర్యంగా వుంది సుజీని గురించి యిప్పుడు నాకె లాంటి చింతగాని, భయంగాని లేవు. ఆఫీసులో నిశ్చింతగా పని జరిగిపోతోంది. ..."

".. వదిన శేఖర్ అని నన్ను పేరెట్టి పిలవమని ఒప్పించేటప్పటికి ఎంతో కష్టమయింది. ఐనా, ఆమె ఏమండీ! మీరు, గీరని పిలుస్తుంటే నాకు సిగ్గుగా వుంది, ఎవరో పరాయి వాణ్నని, ఆమెకు ఏమి కానని పిస్తోంది .."

"... .. వదినా! వదినా! అని పిలవడం కంటే ఆమెను సుజీ పిల్చినట్లు అక్కయ్యా! అని పిలవాలని పిస్తోంది . . ."

"శేఖర్ అని పేరుపెట్టి పిలుస్తుంటే నాకు ఎక్కడో దూరంగా వున్న అమ్మా, అక్కా గుర్తుకు వస్తున్నారు. వారిద్దర్నీ వదిన్లో చూసుకొంటు న్నాను . ..."

ఇక చదవలేక పోయింది లలిత. ఒక్కక్షణం తన గుండె ఆగి పోయినట్లనిపించింది భూమి బద్దలౌ తున్నట్టుంది. ఆకాశం విరిగి మీద పడుతున్నట్లు అనిపించింది.

శేఖర్! శేఖర్ అంటూ అస్పష్టంగా గొణిగింది. శేఖర్ రూపం ఆమె వూహలో నిలిచింది. "వదినా! నీకు దేవుడు ఎంత అన్యాయం చేశాడు!" అంటు న్నట్టున్నాడు. నిశ్శబ్దంగా రోదిస్తున్నట్టు కనిపించాడు ఆతని ముఖం బంగారంలా మెరుస్తోంది.

అప్రయత్నంగా చేతులెత్తి నమస్కారం చేసింది లలిత. "తమ్ముడూ! నేను పాతకిని, కళంకినిని. నీ మంచితనం నేను భరించలేను చెల్లీ! సుజా! నీకెంత కీడు తలపెట్టాను. నన్ను క్షమించు. హే భగవాన్! నన్ను క్షమించు! క్షమించు!!" అంటూ పశ్చాత్తా పాగ్నితో, వొళ్ళెల్లా దహించుకు పోతుంటే, కన్నీళ్ళు కారిపోతుంటే నిశ్శబ్దంగా విలపించసాగింది, లలిత.●


జి-11 తో
తయారయిన
సింథాల్
మిమ్ములను, మిగతవానికంటె,
కాపాడును
(సింథాల్ టాయిలెట్ పౌడరుయందు గల జి-11
(హెక్సాక్లోరోఫీన్) హానికరమైన, క్రిములను
నిర్మూలించు, అసమాన పదార్థము. చెమటతో
కూడిన దుర్గంధమును నిరోధించును. మిమ్ములను
రోజల్లా సువాసనతో హాయిగా ఉంచును.
NEW
CINTHOL
INTERPUB/GCP/15

సీరియల్

సుజాత

ఉన్నవ విజయలక్ష్మి



జరిగిన కథ

సుజాత టీచరుగా పని చేస్తూ మానేసి టైపు నేర్చుకున్నది అన్నపూర్ణా ఇంజనీరింగు వర్కు్సలో టైపిస్టుగా చేరింది. ఆ కంపెనీ అధిపతి నీలకంఠం. అతని కొడుకు శ్రీధర్. శ్రీధర్‌ని ఎక్కడో చూసి నట్టు అనిపిస్తుంది సుజాతకి. సూర్యం సుజాతకి మేనబావ. ఆమెని వెతుక్కుంటూ వస్తాడు. వాళ్లిద్దరికీ పెళ్లి చెయ్యాలని తలిదండ్రులు చిన్నప్పుడే అనుకున్నారు సూర్యం అందంగా వుండడు చదువు కూడా అబ్బలేదు సుజాత అతన్ని తప్పించుకు తిరుగుతూ వుంటుంది. మొదటో ఏదో అనుకున్నా, తర్వాత్తర్వాత సుజాతని సూర్యానికివ్వాలనే ఆలోచనని విరమించుకున్నారు ఆమె తల్లిదండ్రులు శ్రీధర్ సుజాతతో పరిచయం పెంచుకోవాలని చూస్తుంటాడు.

7

సీతాపతిగారు చెప్పిన గుర్తులని చూసుకుంటూవచ్చి, వో యింటిముందు రిక్షా ఆపమని దిగింది సుజాత.

'సందు మొదట్లో పాలడబ్బా దాని ప్రక్కనే ఎలక్ట్రిక్‌పోలు--కుడివేపుకి తిరుగుతే నాలుగో యిల్లు, ఎర్రమేడ. ఇదే అయి వుంటుంది' అనుకుంటూ రిక్షా అబ్బికి డబ్బు లిస్తోంది.

పంచె మీదికి ఎగదోపి, బనీనయినా లేకుండా బుజంమీద వో తువ్వాలు వేసుకుని 'తననా' అంటూ కూనిరాగాలు తీస్తూ వీధి గుమ్మంలోకివచ్చి సీతాపతిగారు చటుక్కున పాట ఆపి 'వచ్చావామ్మా, నీ మాటే అనుకుంటున్నాం' అన్నాడు---బోలెడు సంబరపడి పోతూ గేటుదగ్గరికి వచ్చాడు. 'యిల్లు కనుక్కోటం కష్టంకాలేదు కదా' అని అభిమానంగా ఆయన అడిగినదానికి,

'లేదండీ, మీరు గుర్తులన్నీ చెప్పారుగా —ఇదే అయివుంటుందని లోపలికి వద్దామనుకున్నాను. ఇంతలో మీరే కనిపించారు' అంటూ ఆయనతోపాటు లోపలికి వెళ్లింది.

'ఏమేవ్, నే చెప్పలే—సుజాత అని—' హడావిడిగా ఆయనవేసిన గావుకేక విని సత్యవతమ్మగారు వీధి గదిలోకి వచ్చింది.

'నమస్కారం' అంటూ వినయంగా రెండుచేతులూ జోడించింది సుజాత.

ఎంతో కాలంనుండి పరిచయం వున్నదానిలా చిన్నగానవ్వుతూ ఆప్యాయంగా సుజాత చెయ్యి అందుకుని లోపలిగదిలోకి తీసుకు వెళ్లిందావిడ.

అక్కడవున్న మంచంమీద అటు తిరిగి కూర్చుని పిల్లవాడికి పాలు కుడుపుతున్న కాంతం తలప్రక్కకి తిప్పి వోసారి చూసి మళ్లీ అటు తిరిగిపోయింది.

చాపమీద కూర్చున్న సుజాత ఇంటిని పరికించటంలో మునిగిపోయింది.

గదిలో మధ్యగా ఉయ్యాలా, దాని ప్రక్కనే లోమంచం — అటు ప్రక్కగా గోడకి ఎత్తిపెట్టిన మరో నవారు మంచం —రెండు గోడలకి మేకులుకొట్టి వో మూలగా కట్టిన తాడుమీద చీరలు పరికిణీలు అన్నీ వేళ్లాడుతున్నాయి చిందర వందరగా —గోడలనిండా కేలండర్లు, ఫోటోలు తగిలించి ఉన్నాయి---కొన్ని కొన్ని గ్రూపు ఫోటోలని చూస్తుంటే అవి మూడుతరాల క్రిందటివి అయివుండొచ్చుననే వూహ వస్తుంది ఎవరికైనా — వో ప్రక్కగా మూడు పెద్ద పెట్టెలు ఒకదానిమీద ఒకటి పెట్టివున్నాయి. పైదానిమూత సరిగ్గా పడటానికి వీలులేకుండా నిండుగా బట్టలు కుక్కేసినట్లున్నారు — అందులోంచి ఓ ఆకు పచ్చచీరకొంగూ ఎర్రజాకెటు తొంగి చూస్తున్నాయి

'ఇల్లు చాలదమ్మా' సత్యవతమ్మగారి మాటలు వినిపించి, దిక్కులు చూడటం మాని ఆవిడ వంకతిరిగింది సుజాత.

'వంట గదికాక, మూడుగదులున్నాయి. కాని పదిమంది ఉన్నామా మరి— సరే వీధి గదిలో ఎవరైనావస్తే కూర్చోటానికి నాలుగుకుర్చీలు వేశాం — ఇంక ఈ రెండు గదుల్లోనూ సర్దుకోవాలి—అక్కడికీ ఆవీధి గదిలోకూడ రాత్రిళ్లు పక్కలు వేసుకుంటారు పిల్లలు.' అని చెప్తూ ఇల్లంతా చూపించింది.

మళ్లీ వచ్చి చాప మీద కూర్చున్నాక సంభాషణ సుజాత కుటుంబ విషయాల మీద సాగింది.

'అదేమిటోనమ్మా—మంచివాళ్లకే భగవంతుడు ఎప్పుడూ కష్టాలు కల్పిస్తూంటాడు.' అంటూ హృదయపూర్వకంగా సానుభూతి చూపించింది. ఆ కుటుంబ విషయాలు కొన్ని చెప్పుకు వచ్చింది సుజాత అడగకపోయినా---ఈలోగా పాలు తాగటం అయిన పసివాడిని కాంతం ఉయ్యాలలో పడుకోబెట్టబోతుంటే—

'ఇలా యియ్యి.' అంటూ సుజాతని చూపించింది.

నెలరోజులయినా నిండకపోయినా చక్కగా బొద్దుగా ముద్దొస్తున్నాడు — ఆ మాట పైకి అంటే వాళ్లేమయినా అనుకుంటారేమోనని, ఒడిలో పడుకోబెట్టుకుని ముద్దుగా వాడి బుగ్గలు నిమురుతూ వుండిపోయింది సుజాత.

'అలా కాదు. మెడ క్రింద కూడ ఓ చెయ్యి వెయ్యండి.' ప్రాణం తల్లడిల్లి పోతుంటే పైకే అనేసింది కాంతం

'బాగుందే అపురూపం — ఆవిడికి మాత్రం తెలియదూ, సరిగ్గానే ఎత్తుకున్నారు' నవ్వుతూ కూతుర్ని మందలించింది సత్యవతమ్మగారు

'ఎలా తెలుస్తుందమ్మా వాళ్ళింట్లో చంటిపిల్లలెవరున్నారు — అయినా పది మంది ఉన్నవాళ్ళకయితే అలవాటవులాయి' అంది కాంతం

సుజాత చిన్నగా నవ్వి వూరుకుంది వాడి ఒళ్ళు నిమురుతూ.

ఎక్కడికో వెళ్ళిన సూరీడు కనకం కన్నతల్లీ అంతా బిలబిలాడుతూ వచ్చారు లోపలికి—కొత్త మనిషిని చూస్తూనే ఎవరూ అన్నట్లు కళ్ళతోనే సంజ్ఞచేశారు తల్లికి.

'నాన్నగారు చెప్తూంటారే — సుజాత గారు' అందావిడ.

'ఎలా వున్నాడండీ మా అక్కకొడుకు?' ప్రక్కనే కూర్చుంటూ చనువుగా అడిగింది సూరీడు

'చక్కగా వున్నాడు' మాట వరసకి కాకుండా మనస్ఫూర్తిగా చెప్పింది సుజాత.

'నాకంత నచ్చలేదు—ముక్కు, చామన చాయరంగు, చిన్న కళ్ళు అన్నీ మా బావ పోలికలే—మా అక్క పోలిక వచ్చుంటే ఇంకా అందంగా వుండేవాడు.' అంది వాడి బుగ్గలు నలిపి ముద్దు పెట్టేసుకుంటూ

సుజాత కళ్ళు అప్రయత్నంగా కాంతం వంక తిరిగాయి అదివరకు చూసిన మనిషే అయినా—సూరీడు మాటల్లో అబద్ధం ఏంలేదు—కాంతం తెల్లటి తెలిపే, చెంపకి చారెడేసి కళ్ళు అన్నట్లుగానే వున్నాయి —అవి, అందగత్తె లక్షణాలు అని ఇంచుమించు అందరు కవులూ రచయితలూ వర్ణించి చెప్పారు—కాని ఆ లక్షణాలతో తన ఎదురుగా వున్న వ్యక్తిని మాత్రం అందగత్తెగా సుజాత అంగీకరించలేకపోతోంది—తెల్లగా పిండిబొమ్మలా —భయంకరంగా కనిపించే పెద్ద పెద్ద కనుగుడ్లతో చూడటానికి ఎలాగోవుంది—ఎవ్విరి రూల్ హేస్ ఎసెక్సెప్షన్ అన్నది ఇక్కడ కూడా వర్తిస్తుంది కాబోలు అనే వూహ వచ్చి నవ్వుకుంది—ఏమీ అనలేక 'ఇప్పుడయినా బాగానే వున్నాడు' అంది నవ్వుతూ.

వో చేత్తో మంచినీళ్ల గ్లాసు, మరో చేత్తో వో ప్లేటులో వో మిఠాయివుండ కాస్త కారప్పూస పట్టుకుని వచ్చింది సత్యవతమ్మగారు.

'మీరవి తీసుకోండి. నేను వీడిని ఎత్తుకుంటాను' అంది సూరీడు.

'నువ్వెళ్లి కాఫీ కలిపి తీసుకురా— ప్రొద్దుటి నుండి పనితోనే సరిపోయింది. ఇవాళ అసలు ఎత్తుకున్నట్లే లేదు — మళ్లీ మడివేళ అవుతుంది.' అంటూ ఆవిడే తీసుకుంది పిల్లవాడిని.

టిఫిను కాఫీ తీసుకుని మరో నిమిషం కూర్చుని, 'వస్తానండీ' అంటూ లేచింది సుజాత

'ఇది మీ బాబుకి' అంటూ పేకట్టు కాంతం చేతిలో పెటి , వెళ్తున్నానని



అందరికీ మరోసారి చెప్పి వచ్చేసింది—పసి వాడు కళ్లల్లో మెదులుతున్నట్లే వున్నాడు. సామాన్యమైన బట్టలేవో కొని తీసుకు వెళ్లి అవి వాడికి తొడిగిచూడాలనీ అందరితోపాటు తనూ సంబరపడాలనీ ఏవేవో అనుకుంది—కాని అనుకోకుండా అంత ఖరీదైనవి తేవటంతో అవి యివ్వాలంటేనే తనకెలాగో అనిపించి అలా ప్రక్కనే పెట్టుకుని కూర్చుంది—ఇప్పుడు వాళ్లు ఏమనుకుంటారో—తాహతుకు మించిన వరుగులు పెట్టింది అనుకుంటారేమో — ప్చ్ ఆ శ్రీధర్ ఒకడు అనుకోకుండా తటస్థపడి తనని ఇరుకున పెట్టేశాడు—

శ్రీధర్ గుర్తుకు రాగానే అవ్యక్తమైన అనుభూతితో ఆమె మనస్సు ఉలిక్కిపడింది— కాస్సేపటి క్రితం కొద్ది క్షణాలు అతని చేతిలో వుండిపోయిన తన చేతిని చూసుకుంది అప్రయత్నంగానే—ఆ స్పర్శలోని వెచ్చదనం ఇంకా అనుభవంలోనే వున్నట్లుంది—

'రామనాథంగారూ భార్యా వచ్చారు—ఇందాక.' రాత్రి కూతురికి అన్నంవడ్డిస్తూ అంది మీనాక్షమ్మ.

పరధ్యానంగా కూర్చున్న సుజాత తల్లి మాటలు వినిపించుకోక పోవటంవల్ల,

'ఆ.' అంది తల ఎత్తి.

'అదే రామనాథంగారూ, భార్యా వచ్చారు నువ్వు వచ్చేముందే వెళ్లారు...'

'అవును నాకూ కనిపించారు—రిక్షా దిగి మాట్లాడలేదనుకో—ఏమిటికబుర్లు.'

'ఆ మధ్య మనం వాళ్లింటికి వెళ్లినప్పుడు వాళ్ల బంధువులబ్బాయి ఎవరో అక్కడున్నాడు—జ్ఞాపకం వుందా...'

సుజాత మాట్లాడలేదు తల వంచుకుని కంచంలో అన్నం కలుపుతూ కూర్చుంది.

'అతని పేరు సాంబశివరావని పూనాలో వుద్యోగం అని చెప్పారు కదూ — మనం వచ్చేసేయగానే నీ గురించి యాధాలాపంగా అడిగినట్లే అడిగాడుట—అప్పుడు చెప్పటానికి మొహమాటపడ్డాడో ఏమో వెళ్లాక ఉత్తరం వ్రాశాడుట—ఇంతకన్నా మంచి సంబంధం మనం తేలేం—'

సుజాత కళ్లల్లోనుంచి జారి పడిన అశ్రు బిందువులు నెయ్యాఅన్నంలో కలిసి పోయాయి. చమర్చిన కళ్లు ఒత్తుకుంటున్న మీనాక్షమ్మకి వాటిని గమనించే అవకాశం లేకపోయింది. అందుకే మళ్లీ మొదలుపెట్టింది. 'నా మాట కాదనకు సుజా—పిల్లవాడు వో ఛాయ తక్కువే అనుకో—వయస్సూ కాస్త ఎక్కువే.'

'అమ్మా, నేనిలా బ్రతికివుండటం నీ కిష్టం లేదా?' కంచంలో చెయ్యి కడుక్కుని లేచి వెళ్లిపోయింది సుజాత.

* * *

'త్వరగా ఫ్యాక్టరీకి వెళ్లాలి — మళ్లీ వచ్చేసరికి ఆలస్యం అవుతుందేమో — ఈ వుత్తరాలు ముందు అర్జెంటుగా పంపించండి.' అని శ్రీధర్ చెప్తూంటే,

'ఇవాళ ఇంకా సుజాత రాలేదు — ఆలస్యంగా వచ్చే అలవాటు కూడలేదు—అసలు ఇవాళ వస్తుందో రాదో,' ఫిర్యాదు చేస్తున్నట్లుగాకుండా పరిస్థితిని తెలియ చేశాడు సీతాపతిగారు.

శ్రీధర్ కనుబొమలు ముడుచుకున్నాయి— మనస్సులో కలిగిన ఉలికిపాటుని పైకి కనబడనీయకుండా, 'నిన్న ఏమైనా చెప్పిందా,' అన్నాడు మామూలుగా.

'ఏం చెప్పలేదు —సాయంకాలం దాకా బాగనే వుంది. మా యింటికి వచ్చింది కూడ—రాత్రి హఠాత్తుగా ఏ జ్వరమైనా వచ్చిందో ఏమో లేకపోతే ఆ మాత్రం ఈ మాత్రం జలుబు భారం అయితే ఆఫీసు మానేసి ఇంట్లో కూర్చునే రకం కాదు,' మెచ్చికోలుగా అన్నాడు సీతాపతిగారు.

'సరే అయితే ఇవాల్టికి ఆ అర్జెంటు లెటర్సు రామారావుని టైపు చెయ్యమనండి—తప్పులు ఎక్కువ రాకుండా కాస్త జాగ్రత్తగాచెయ్యమంటే సరి.' ఏదో ఒకటి చెప్పి ఆయన్ని వదుల్చుకుందామన్నట్లు గబ గబ అనేసి, ఆ తరువాత సుజాతని గురించి ఆలోచిస్తూ వుండిపోయాడు.

'ఎందుకు రాలేదు — నిజంగా జ్వరం ఏమైనా వచ్చిందా—లేకపోతే నిన్నటి నా ప్రవర్తనకి ఏమైనా అనుకుని కోపగించుకుని మానేసిందా—అంతే అయివుంటుంది. నేనలా నలభై రూపాయలు ఇవ్వటం ఆమెకి అవమానకరంగానూ అనుమాన హేతువూ అయివుంటుంది. నాలాంటి వాడిదగ్గర పని చెయ్యటంవల్ల తన గౌరవం మర్యాద దక్కవని భయపడిందేమో—ఇంక ఇప్పుడు ఏ క్షణంలోనయినా వచ్చి ఆ నలభై రూపాయలు వాటితోపాటు తన రాజీనామా కాగితం నా మొహాన్న పడేస్తుందేమో—నా వెర్రికాని అవి ఇవ్వటానికి తను రావటం ఎందుకూ—పోస్టు బంట్రోతులు చాలు—ఛ, వేనూరికే లేనిపోనివి వూహించుకుంటున్నాను పరిచయం అంటూ వున్నప్పుడు ఏదో మాటాడుతూ షాపులోకి వెళ్ళటం తప్పని ఎలా అనుకోగలదు. యధాలాపంగా డబ్బు తీసి ఇచ్చానేకాని ఆమెని అవమానించాలనే ఉద్దేశ్యంతో కాదని గ్రహించుకోలేదా—అయినా ఆ తరువాతకూడ మామూలుగానే మాట్లాడిందిగా—' అతని మనస్సంతా వికలం అయిపోయింది.

కాస్సేపటి తరువాత సీతాపతిగారు తీసుకొచ్చిన ఉత్తరాలు అందుకున్నాడు. ప్రతీ ఉత్తరంలోనూ అయిదారు కరెక్షన్లు ఉన్నాయి. కామాలు ఫుల్‌స్టాపులు అసలతను టైపు చెయ్యనేలేదులా వుంది. పెన్నుతో గుర్తుపెట్టి ఉన్నాయి విసుగ్గా మొహం చిట్లించి ఉత్తరాలు చదువుకుంటున్నాడు.

కాలింగ్ బెల్ మ్రోగి ఆ వెంటనే మెల్లిగా తలుపులు తెరుచుకున్నాయి—మూర్తీభవించిన శోకదేవతలా గుమ్మంలో నిలబడివుంది సుజాత — ఎండలో రావటంవల్ల మొహం వాడిపోయి వుంది — కళ్లు ఎర్రగా అలసటగా వాలిపోతున్నాయి జుట్టు రేగిపోయివుంది—ఆమె రూపాన్ని చూస్తూనే శ్రీధరం హృదయం విలవిల్లాడి పోయింది—ఏం జరిగిందో అన్న భయంతో అణువణువూ ఆత్రపడి పోయింది — అంతటి ఉద్విగ్న పరిస్థితిలోనూ సీతాపతిగారు అక్కడే వున్నారు, అన్న స్పృహేకనక లేకపోయినట్లయితే ఒక్క ఉదుటునలేచి ఆప్యాయంగా ఆమెచెయ్యి అందుకుని అసలు విషయం ఏమిటని అడిగేవాడే—

'అరే వచ్చారా — వంట్లో బాగుండక పోతే సెలవు తీసుకోక ఇప్పు డెందుకొచ్చారు —ముందిలా కూర్చోండి.' సంతోషం ఆదుర్దా, అభిమానం అన్నీ కలగాపులగం చేసి గబగబ అన్నాడు.

'అమ్మకి వంట్లో బాగుండలేదు'

కంఠాన్ని కంఠాన్నిగా రాబోతున్న దుఃఖాన్ని ఆపుకుంటూ ఎలాగో చెప్పింది.

'అయితే ఆవిడ దగ్గర వుండకుండా ఇప్పుడు ఇంత ఎండలో ఎందుకు వచ్చారు— అంతగా అయితే ఎక్కడ్నించయినా ఫోన్ చేస్తే సరిపోయేదిగా—అమ్మగారికి ఏమిటి సుస్తీ ?' సుజాత వాలకం చూస్తూంటే మనస్సు కీడు శంకిస్తున్నా అది వ్యక్తం కాకుండా మామూలుగానే అడిగాడు.

'నిన్న సాయంకాలందాకా, సాయంకాలం ఏమిటి రాత్రిదాకా బాగనేవుంది—వో రాత్రి వేళ హఠాత్తుగా గుండెనొప్పి వచ్చింది— నాకు భయంవేసి ఇంటివాళ్ళని లేపాను. ఆయన వెళ్ళి డాక్టర్ని తీసుకొచ్చారు. ఆతను చూసి ఇంజక్షను ఇచ్చి, ఆస్పత్రిలో చేర్పిస్తే మంచిదని చెప్పి, ఉత్తరం వ్రాసి ఇచ్చాడు—ఉదయం వాళ్ళ సహాయంతోటే ఆస్పత్రిలో జేర్పించాం. కొద్దిరోజులు నేను ఆఫీసుకి రాలేను......' సీతాపతిగారు శ్రీధర్ మొహాలు చూసుకున్నారు. 'ఆ మాట చెప్పటానికి వచ్చారా — ఫరవాలేదు — మీ అమ్మగారిని యింటికి తీసుకువచ్చి ఆవిడ మళ్ళీ మామూలుగా లేచి తిరిగేదాకా మీరు శలవ తీసుకోండి.' సానుభూతీ అభిమానం నిండి వుంది అతని గొంతులో.

'థ్యాంక్యూసర్ — మరో రిక్వెస్టు, క్యూబికల్ ఏదీ ఖాళీ లేదు, జనరల్‌వార్డు అయితే మరీ ఇదిగా వుంటుందని స్పెషలు వార్డులో తీసుకున్నాం—మందులకీ వాటికీ డబ్బు......'

మీరు డబ్బు విషయం ఏం ఆలోచించ వద్దు. కావలసింది తీసుకు వెళ్ళండి మొహమాటపడకుండా—అసలు జనరల్ వార్డులో అయితే మీరు వుండలేరు. ఏ ఆస్పత్రిలో చేర్పించారు...'

సుజాత చెప్పింది.

'అలాగా — అక్కడ డాక్టరు చలపతి రావనే ఆయన మాకు బాగా తెలుసు—మీ వార్డు డాక్టరుకి కాస్త చెప్పమని ఆయనకి ఫోను చేస్తా...' అని శ్రీధర్ అంటూంటే,

'నిజమే, కాస్త పలుకుబడి లేకపోతే ఈ రోజుల్లో ఆస్పత్రిలో పేషెంట్ల అవస్థ ఎలా వుంటుందో మొన్న మా అమ్మాయి ప్రసవించినప్పుడు స్వయంగా అనుభవించి తెలుసుకున్నాం — అబ్బెబ్బె అంతకంతకు 'మరీ ఘోరంగా తయారవు తున్నాయి మన పరిస్థితులు.' అంత వరకూ వాళ్ళ ఇద్దరి సంభాషణకీ కేవలం శ్రోతగా నిలబడిపోయిన సీతాపతిగారు తన ఉనికిని చాటుకుంటూ, ఆస్పత్రుల వ్యవహారాలపట్ల తనకిగల అసంతృప్తిని ప్రకటించారు. తనకి ఆ అవసరం కలిగినప్పుడు శ్రీధర్ పలుకుబడిని ఉపయోగిం

మకో వచ్చును అన్న ఆలోచనే రానందుకు కాస్త బాధగాకూడ వుందాయనకి.

'మీరు మరిచిపోకుండా చెప్పండి కొంచెం —నాకీ ప్రపంచంలో అమ్మతప్ప ఎవ్వరూ లేరు. ఈ జబ్బుపేరు వింటూంటేనే…'

'అబ్బే అంత భయపడాల్సిందేంలేదు— గుండెనెప్పి వచ్చి తగ్గిన తరువాత ఏళ్ల తరబడీ బ్రతికి బాగున్నవాళ్లని లక్ష మందిని చూశాను నేను—మీఅమ్మగారికేం భయంలేదు.' అన్నాడు సీతాపతిగారు పెద్దరికంతో కూడిన ఓదార్పుతో.

'తప్పకుండా చెప్తాను—నేనుకూడ వచ్చి చూస్తాను.' అంటూ శ్రీధర్ డ్రాయరు తెరిచి డబ్బుతీస్తుంటే,

'ప్రస్తుతం ఒకవంద ఇవ్వండి చాలు —అసలు ఇప్పుడు అంతకూడ అవసరం లేదేమో — అయినా దగ్గరుంటె మంచిదని.' అంది సుజాత.

'ఫరవాలేదు ఉంచండి.' అంటూ రెండువందలు టేబిలుమీద పెట్టాడు. వాటిని తీసుకుని అతనికి మరోసారి కృతజ్ఞత చెప్పుకుని వాళ్లిద్దరిదగ్గర శెలవు తీసుకుని వెళ్లిపోయింది సుజాత.

సుజాత

ఆమె వెళ్లినవైపే చూస్తూండి పోయిన శ్రీధర్ సీతాపతిగారి మాటలతో ఈ లోకంలోకి వచ్చాడు.

'చూస్తూంటే జాలేస్తుంది—ఆ తల్లి కాస్త కన్ను మూసిందంటే ఒక్కతే, దిక్కులేనిదయి పోతుంది పాపం' అంటున్నాడాయన.


'డబ్బు దస్కం అదీకూడ అట్టే వున్నట్లు లేదు — సరే అదివుంటె ఇలా ఉద్యోగాని కెందుకొస్తుంది...'

శ్రీధర్ మౌనంగా వినటం తప్ప ఏం మాట్లాడలేదు—సీతాపతిగారి వ్యాఖ్యానం కొనసాగి పోయింది.

'అంత డబ్బు లేనప్పుడు జనరల్ వార్డులో వుంచకుండా ఈ స్పెషల్ రూమూ అదీ ఎందుకో—అసలు మనిషికి డబ్బంటే లక్ష్యంలేదు. నిన్న మాయింటికి వచ్చిందా, వస్తూ పిల్లవాడికో గిలక్కాయో చొక్కాగుడ్డో పట్టుకురాక బోలెడు డబ్బుపోసి పూలు స్వెట్టరు మేజోళ్లు తీసుకువచ్చింది—' ఇచ్ఛకాలు చెప్పబోయిన సీతాపతిగారు శ్రీధర్ చివ్వు తలతిప్పి చూడటంతో ఆ చూపులకి తట్టుకోలేక చటుక్కున తలవంచేసుకుని మాటలు ఆపేశాడు—

'మహా కోపిష్టివాడయిన నీలకంఠంగారి దగ్గరే ఏళ్లతరబడి సర్వీసులో వుండిపోగలిగాడు తను. ఆయన చిరాకులో నాలుగు కేకలు వెయ్యటం, తను వాటిని అప్పటికప్పుడే దులిపేసుకోటం అలవాటయిపోయింది. కాని ఇలా గుండెల్లోకి బాకు దింపినట్లు పదునుగా తీక్షణంగా చూడటం, మనస్సులోవున్న తృణీకార భావాన్ని, లక్షమాటలతో వ్యక్తం చేయలేని ఏవగింపుని ఇలా ఒక్కచూపుతోవ్యక్తం చేయటం అన్నది తన జీవితంలో ఇవాళే మొదటిసారిగా అనుభవంలోకి వచ్చింది'— బిక్క చచ్చిపోయి పిల్లిలా జారుకోబోయిన సీతాపతిగారు సంతకాలు పెట్టించుకోవలసిన ఉత్తరాలు ఇంకా ఉన్నాయన్న సంగతి గుర్తువచ్చి బల్లమీద వుత్తరాలు అందుకుని అతనిముందు పెట్టాడు.

(ఇంకా ఉంది)



సమస్య
ఏ ఆహార పానీయాన్ని సేవించాలి!
నిర్దుష్టమైన టానిక్ ఆహారం
కోకో మాల్టీన్
మీరు సేవించాలనడానికి 5 సవ్యమైన కారణా లివిగో!
COCOA MALTINE
ఆహారపు విలువ ఎక్కువ
బార్లీ పిండి, మీగడ పాలు, గ్లూకోజ్, కోకో మిశ్రమంతో తయారు చేయబడినందున కోకో మాల్టిన్‌లో పుష్టిని చేకూర్చే ప్రొటీన్‌లు కార్బొహైడ్రేట్‌లు, మినరల్ సాల్ట్‌లు, విటమిన్‌లు చాలా ఎక్కువగా గలవు
మంచి రుచి
పుష్టిని చేకూర్చే దినుసులను సరియైన మోతాదులో సమ్మిళితం చేసినందున కోకో మాల్టీన్ విశిష్టమైన రుచి కలిగివున్నది.
చక్కని వాసన
పరిశుభ్రమైన వెన్న, మంచి తేనె, మేలిరకం కోకో కలిగివున్నందున కోకో మాల్టీన్ ఆహ్లాదకరమైన వాసనతో పేదచేకూర్పుగల పానీయం.
ఎక్కువ ఆదాయకరం
ఒకే ఒక స్పూన్ (పిల్లలకు సగం మాత్రమే) కోకో మాల్టీన్‌ను ఒక కప్పు పాలలో కలుపుకొని సేవిస్తే చాలు. మంచి హుషారు రాగలదు.
కుటుంబం మొత్తానికి
పుష్టికరమైన కోకో మాల్టీన్ అన్ని వేళలా సేవింపతగిన
ఉపయోగించే పరిపూర్ణ పానీయం
కుటుంబంలోని సభ్యులందరూ, పరిపూర్ణ పానీయం.
వేడిగాగాని, శీతలంగాగాని కోకో మాల్టీన్ స్వర్ణసమానం
కోకో మాల్టీన్ లేబొరేటరీస్ (ప్రొప్రయిటర్సు ట్రేడ్ లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 46, పూసా రోడ్, న్యూ ఢిల్లీ.
ఏరియా సేల్సు ఆఫీసు: 43, జనరల్ ప్యాటర్స్ రోడ్, మద్రాస్—2. ఫోన్: 85982.

పెద్దకథ

ఆకర్షణ

పెళ్ళకూరు జయప్రద



'మీరు...మీరు... నే ననుకోలేదు. మీ దగ్గరనుండి దీనిని నే నందుకోవలసి వస్తుందని' నేనిచ్చిన నా వివాహ శుభ లేఖను తదేకంగా చూస్తూ గొణిగాడతను. అతని కనురెప్పల వెనక కనుపాపల చలనం స్పష్టంగా తెలుస్తోంది. నా గుండె దడదడ కొట్టుకుంది. నాకు తెలుసు ఈ క్షణాన్ని నే నెదుర్కోవలసి వుంటుందని. అందుకు సంసిద్ధురాలయ్యే వచ్చింది. తెలిసే ఇంత కఠినమైన నిర్ణయం చేసుకుంది. ఈక్షణం దాటేంతవరకే బాధ. ఆ తర్వాత ఆ క్షణాన్ని మర్చిపోతుంది. కానీ ... కానీ, ఇప్పుడతను కనురెప్పలెత్తి నల్లటి కనుపాపలతో తనవైపు సూటిగా చూస్తే భరించే దెలాగ? ఇలా ఎందుకు చేసావని అడిగితే ఏమి జవాబు చెప్పాలి?'

అతను మెల్లిగా, నిశ్చలంగా కళ్లెత్తాడు. 'ఎంత అయస్కాంతశక్తి అతని కళ్ళలో!' నా ఇష్టానికి వ్యతిరేకంగా నా కనురెప్పలు వాలిపోయాయి. మరలా వాటిని ఎత్తడానికి సాధ్యం కాకపోయింది. అతను ఏమీ మాట్లాడలేదు. కానీ నాకు తెలుసు అతని చూపులు నన్ను వెంటాడుతున్నాయని 'భగవాన్! ఎంతసేపిలా? అతని ఆకర్షణను ఎదుర్కొనే శక్తినివ్వు నాకు!'

అతను కదిలాడు. 'హమ్మయ్య! అతను వెళ్లిపోతాడు. తను పారిపోవచ్చు'''కానీ నేననుకున్నట్లు అతను వెళ్లిపోలేదు. ఎదురుగావచ్చి రెండుభుజాలమీద చేతులువేసాడు. ఒళ్లంతా తీగలా ఏదో ప్రాకింది. చప్పున గుండెల కత్తుకున్నాడు. ఒక్కక్షణం మరేదీ కన్పించలేదు. అంతా నిరామయమయింది. ఎదురుగా అతను. సర్వప్రపంచం అతనిలోనే ఇమిడిపోయింది. తనకు అలా వుంటే కొన్నిగంటలయినా బాహ్యస్మృతి కలిగేదికాదు. కానీ అతను వెంటనే నన్ను దూరంగా జరిపి అంతదూరాన నిలబెట్టి సూటిగా నాకళ్లలోకి చూస్తూ అన్నాడు.

'ఇదే నీ నిర్ణయమైతే నేనేమంటాను గోపికా! సుఖంగా జీవించు' ఆమాట అని తొందర తొందరగా మెట్లుదిగి వెళ్ళిపోయాడతను.

నాఆలోచనాశక్తి దిగదుడుచుకపోయింది. శూన్యంగా నిల్చున్నాను. కొన్ని నిముషాలు గడిచాక చైతన్య మొచ్చింది. ఇదే మొదటి మారు ప్రభుదాసు తనను స్పర్శించడమూ, 'నువ్వూ' అని సంబోధించడమూనూ. ఈ అనుభూతిలో ఇంత మధురత వున్నపుడు తనెందుకు అంత నిర్లక్ష్యంగా దానిని కాదనుకుంది?'

హృదయం నిండా ఏదో ఆక్రమించుకుంది. ఆ 'ఏదో' తాలూకు హస్తాలు చాలా బలంగా వున్నాయి. క్రమంగా హృదయమంతా ఖాళీ అయిపోతున్నట్లనిపిస్తోంది. విద్యుత్తులాగా నీరసం నాశరీరాన్నంతా ఆక్రమించింది. కుప్పలా,

కూలబడి పోయాను. చటుక్కున ఒక ఆలోచన వచ్చింది. ఈ క్షణాన అనుకుంటే ఈ పెళ్లి రద్దు చేసుకోవచ్చు, కానీ 'ఎంత అవమానం అది?' దుఃఖం ఉప్పెనలా ముంచుకొచ్చింది. ఎప్పుడూ, నవ్వించే అతని మాటలు కలతబెడుతున్నాయి ఈనాడు. ఎవరి ఒడిలోనైనా తలదాల్చుకుని గట్టిగా—ఏడవాలనిపిస్తోంది. కానీ అటువంటి స్నేహితులెవ్వరూ ఆక్షణంలో గుర్తుకు రాలేదు. అంతా కలసి ఒక్క ప్రభుదాసుగా ఎదురుగా నిల్చుంటున్నారు. 'భగవాన్!' ఒక్కపరుగున మెట్లన్నీదిగి వాకిలి చేరాను. అప్పటికే అతను వెళ్లిపోయాడు. అతను వెళ్లిన దారివైపే చూస్తూ ఆసాయంత్రం వాకిట్లో ఎంతసేపు నిల్చున్నానో తెలియదు. అక్కవచ్చి తట్టిపిలిచింది 'ఇదేమిటి పాపా ఏడుస్తున్నావా?' ఉలిక్కిపడ్డాను. 'అతని కొఱకు ఏడుస్తున్నానా నేను!' అక్కను తప్పించుకుని గదిలోకెళ్లి భళ్ళున తలుపులు వేసుకుని పరుపుమీద వాలిపోయాను అతనికి ఉత్తరం వ్రాయాలనిపించింది. 'ప్రభూ!' ఆగిపోయింది కలం. సంతతధారగా కన్నీరు కారడం మొదలెట్టింది. ఆకాగితాన్ని గుప్పెట్లో మడచి గుండెల కదుముకుని దిండులో తలదాచుకుని వెక్కి వెక్కి ఏడ్చాను. కొద్దిసేపటికి హృదయం తేలిక పడినట్లనిపించింది. తేలిక పడిన హృది ఆలోచనల్లోకి జారిపోయింది —

తెలుగుస్కూల్లో చదువుతున్న తమ్ముణ్ణి ఒక్కమారుగా—నాగరికత పెరిగిపోయి ఇంగ్లీషు స్కూల్లో చదివించాలనే ఊహ ఆ ఇంట్లో ప్రతి ఒక్కరికి కలిగింది. దానిఫలితంగా కృష్ణుణ్ణి కాన్వెంటులో ఒక క్లాసు తక్కువలో వేయించడం జరిగింది. అప్పటికే వాళ్ళ స్టాండర్డ్సు అందుకో లేకపోయాడు వాడు. అందుకుగాను ప్రయివేటు చెప్పించాల్సి వచ్చింది. ఎమ్. ఏ. చదివే ఒక బీదబ్బాయి అందుకు నియమించబడ్డాడు తనెప్పుడూ అతనిని చూడలేదు కానీ కృష్ణుడి గదిలో నుండి ఒక శ్రావ్యమైన కంఠం గంభీరమైన ఉచ్చారణతో వినవచ్చేది. తను బి ఎ పాస్ అయిందిగాని, ఎవరితోనైనా ఇంగ్లీషులో మాట్లాడాలంటే కంఠంలో రాళ్ళు గలగలలాడ్తాయి. అందుకే ఒకరోజు నిర్ణయించుకుంది కృష్ణుడితోపాటు తనూ విని నేర్చుకోవాలని. ఆమాటే నాన్నగారితోచెప్తే 'ఇంతమాత్రానికే నన్నడగాలా పాపా' అన్నారాయన.

ఆరోజుకూడా రోజులాగే గంభీరమూ, శ్రావ్యమూ అయిన ఆ కంఠం కృష్ణుడి గదిలోనుండి వినిపిస్తోంది. క్రొత్త ఉత్సాహంతో, జిజ్ఞాసతో ఆగదిలో అడుగు పెట్టాను.

'నమస్తే మాస్టారూ!'

క్రొత్త కంఠస్వరానికి ఉలిక్కిపడి తలెత్తాడు.

'నమస్తే' అతని పెదవులమీద సన్నటి హాసరేఖ మెరిసింది ఆహ్వానసూచకంగా.

అంతే—

అడుగు ముందుకు వేయడమే మర్చిపోయాను. అతని కళ్లల్లో మెరుపు, పెదవులమీద చిరునవ్వు స్పృహ కోల్పోయేలా చేసాయి.

'రా అక్కా కూర్చో' ప్రక్కకు జరిగి అక్కకు చోటిచ్చాడు కృష్ణుడు తనతో అక్కకూడా చదువుకుంటుందంటే గర్వంగానూ, సంతోషంగానూవుంది వాడికి.

అడుగులో అడుగువేసుకుంటూ వచ్చి కూర్చున్నాను, తలవంచుకుని. అదేం ఖర్మమో ఎప్పుడూ గలగల మాట్లాడే తనకు మాటలే కరువయ్యాయి. కృష్ణుడు పరిచయం చేసాడు, వాడికి తెలిసిన కొద్దిపాటి సంస్కారంతోకూడిన నాగరికతతో.

'మా చిన్నక్క మాస్టారూ. గోపిక బి. ఏ.'

బలవంతంగా కళ్లెత్తింది. అతని పెదవులమీద చిరునవ్వు తాలూకు ప్రతిబింబం ఆకళ్లలో స్పష్టంగా కన్పించింది.

'నమస్తే'

తిరిగి చేతులు జోడించాను. ఆవేళ్ల కొసల వణుకును దాచుకోవడానికి వెంటనే పిడికిలి బిగించాను. తలవంచుకుని సన్నని కంఠాన అన్నాను.

'మీదగ్గర ఇంగ్లీషు నేర్చుకుందామని వచ్చాను.'

అలాగే గోపికా! తప్పకుండా రోజూ వచ్చి వినండి. నాకు వచ్చినంత వరకు మీరు నేర్చుకుందురుగాని' అతని పెదవులు విచ్చుకున్నాయి.

అతని నోటివెంట 'గోపికా!' అని విన్నపుడు ఆ పిలుపు చాలా మధురంగా వుందనిపించింది మొదటిమారుగా.

అతను కృష్ణుడికి పాఠం చెప్పడంలో మునిగిపోయాడు. తలవంచుకుని పుస్తకంలోకి చూస్తున్న అతనిని కన్నార్పకుండా చూస్తూ కూర్చున్నాను. ఆక్షణంలో అంతకంటె నేను చేయగల్గింది మరేదీ లేదనిపించింది. సర్వం మరపింప చేయగల చిరునవ్వు అతనిది. అతని కనురెప్పలు కొద్దిగా చలించాయి. గుండె వేగంగా కొట్టుకుంది. ఒళ్లంతా చెమటలు పట్టాయి. అక్కడ వుంటే ఈ సంచల నానికి తట్టుకోలే ననిపించింది.

'రేపువస్తాను మాస్టారూ' ఆమాటలు పూర్తిగా అన్నానో లేదో తెలియదు. అతను ఏమన్నాడో విన్పించుకోకుండా ఒక్క పరుగున గదిలో కొచ్చి పడ్డాను.

'మాస్టారూ!' మధురంగా ఉచ్చరించాయి నా పెదవులు. ఏదో మధురానుభూతి నాశరీరాన్నంతా ఆక్రమించింది. ఇది సరిక్రొత్త అనుభూతి. కొద్దిసేపయ్యాక ఆలోచించడం మొదలెట్టాను. అతనిని చూచి తనలో ఎందుకింత కలవరం చెలరేగింది? ఇంతమంది అబ్బాయిలతో ధమాయించి మాట్లాడగలిగిన తను అతని ముందు మూగదయిపోయిందేమి? కాలేజీలో 'రవుడీపిల్ల'పేరు గడించిన తనకు ఏమిటీ భంగపాటు? ఏముందని అతనిలో అంత ప్రత్యేకత?' అతనిరూపాన్ని కళ్ళముందుకు తెచ్చుకున్నాను.

'నల్లగా, పొట్టిగా, బలంగా వున్నాడు. గుండ్రటి ముఖం...ఏముందని అతనంటే ఇంత ఆకర్షణ!...'

'ఆ మెరిసే కళ్ళు, నవ్వే పెదాలు... ఆలోచనలు ఆగిపోయా యక్కడే. క్రింద పెదవిని కొద్దిగా ముందుకువంచి అతను సన్నగా నవ్వడమే వింతగా వుంటుంది.

ఆ తర్వాత నాలుగురోజుల వరకు అతనికి ఎదురు పడలేదు. అసలు వింత ఏమంటే అతని ఎదురుగా తను వెళ్ళలేదు. అతను పలకరిస్తే తప్ప తను పలకలేదు. ఒక్కొక్కప్పుడు స్నేహితురాలితో సినిమాకెళ్లాలని ఒక్కగంట ముందుగానే ప్రత్యేకంగా తయారయ్యి, స్నేహితురాలి కొఱకు ఎదురు చూస్తున్నట్టు వాకిట్లో నిల్చుని ఊహల్లోకి జారిపోయేది. కొన్ని నిముషాలు తన ప్రక్కన స్నేహితురాలికి

బదులు అతనిని ఊహించుకునేది. తీరా అతనువస్తే తుర్రున ఇంట్లోకి జారుకునేది. ఒక్కొక్కప్పుడు అతను సమయానికి వచ్చేవాడు కాదు. నిరీక్షించి నిరీక్షించి అలసిపోయేది.

కాలం గడిచేకొలదీ అతనిదగ్గర కొద్దిగా చనువయ్యింది. అతను చాలా కలుపుగోలుగా మాట్లాడేవాడు. తన స్వంత విషయాలుకూడా చెప్పేవాడు.

'రాత్రి నిద్రలేదు, ఈ రోజు త్వరగా వెళ్ళి నిద్రబోవాలి గోపికా !'

'ఎందుకని నిద్రలేదు ?' సంభాషణ పొడిగించడానికి అడిగేది.

'క్లబ్‌లో డ్యాన్స్‌వుంది నిన్న చాలా ప్రొద్దుపోయే వరకు ఫ్లోర్ లో వుండిపోయాను'

'ఆశ్చర్యం ! ఈ సాధారణమైన బుద్ధిమంతుడైన అబ్బాయి క్లబ్‌కెళ్తాడా ?'

'మీకు క్లబ్‌లంటె ఇష్టమా ? ఆ, నాగరికత అంటె వ్యామోహమా ?'

అతను నవ్వాడు

'వ్యామోహం లేదుకాని, ఇష్టంకూడా లేకపోలేదు కాకపోతే బిడియానికి, దానికి లంకె కుదరదు కాబట్టి ఎవరైనా స్నేహితులు తీసుకెళ్తేనే వెళ్ళడం' తనకు సిగరెట్ కాల్చేవాళ్ళంటేనే అసహ్యం. అటువంటిది ఇతని నోటివెంట ఈ మాట విన్నప్పటికీ ఇతనంటే అసహ్యం కలగడంలేదెందుచేతనో ?

ఆలోచనమధ్యలో ఒక చిన్న అనుమానం.

ఆకర్షణ

'క్లబ్‌లో అందరూ తాగుతారటకదా ! మీరూ తాగుతారా ?'

అతని జవాబుని ఉలిక్కిపడింది

'కంపెనీకోసం తాగుతాను మనశ్శాంతి కోసరం తాగే అవసరం ఇంకా రాలేదు అలాంటి అవసరమేవస్తే బహుశ మీరు అనుకునేలా తాగుతానేమో !'

ఆశ్చర్యంగా అతని కళ్ళలోకి చూచి వెంటనే అక్కడనుండి వెళ్ళిపోయింది. వెళ్ళేముందు ఒక్కక్షణం అతని పెదాల వైపు చూచింది అవి సన్నగా నవ్వుతున్నాయి

ఒకరోజు స్నేహితురాలింటికెళ్ళి తిరిగి వస్తూ రిక్షాకోసం ఎదురుచూస్తున్న సమయంలో అదే వీధిలోవున్న ప్రభుదాసు రూముకాహ్వానించాడు అప్పుడు కృష్ణుడు కూడా ప్రక్కనలేడు అంతవరకు తనతో వచ్చి మధ్యలో వాడి స్నేహితుడు కన్పిస్తే, 'అక్కా ! ఇల్లు దగ్గరేకదా ! నువ్వు రిక్షాలో వెళ్ళిపో నేను వీడి ఇంటికెళ్ళి ఇప్పుడే వస్తాను' అనేసి తుర్రుమన్నాడు

'రండి గోపికా నన్ను నిరాశపర్చకండి ప్లీజ్' నాపట్లవున్న ఆరాధనంతా ఆ కళ్ళల్లో కన్పిస్తోంది. కాదనలేక అతని వెంట నడిచాను కానీ అతని రూముమెట్లు ఎక్కుతున్నపుడుమాత్రం కాళ్ళు వణికాయి

'ఏదేమిటి ? పరాయిపురుషుడి రూముకు ఒంటరిగా వెళ్తోంది' అక్కడేమయినా జరిగితే! అసలే అతని ఆకర్షణ తనను బలంగా కట్టిపడేస్తోంది'

వెంటనే నిర్ణయించుకుంది తను బలహీనురాలు కాకూడదని, కానీ మరలా అదే క్షణంలో కలిగిన భయంకరమైన ఊహ నన్ను ఆమెట్టుమీదనే నిలబెట్టేసింది.

'అతను క్లబ్ కెళ్తాడు, డ్యాన్సు చేస్తాడు, తాగుతాడు. అటువంటివాడు మరేదోచేయడని గ్యారంటీ ఏమిటి ?'

'నిలబడిపోయారేం గోపికా! నామీద నమ్మకంలేదా ?'

అతని కళ్ళల్లో ఎదుట వ్యక్తిని వివశుల్నిచేసే శక్తివుంది నిశ్శబ్దంగా అతని వెంట నడిచాను

'మా రూము చూచి భయపడకండి' నవ్వుతూ ఒక 'మోడా' తెచ్చివేసాడు కూర్చోమన్నట్టు రూము చాలా చిందరవందరగా వుంది. ఒక చిన్న స్టూలును, కుర్చీని దానిమీదవున్న బట్టల్నీ, కాఫీ పౌడర్ డబ్బాను అన్నిటినీ ఆ ఇరుకు రూములో చాలా కష్టంమీద తప్పించుకుని వెళ్ళి తలుపుదగ్గరగావేసి ఫ్లాస్కులో కాఫీ గ్లాసులో ఒంచి తెచ్చిచ్చాడు

'మీరూ తీసుకోండి' అన్నాను నా భయాన్ని దాచుకోవడానికి శతధా ప్రయత్నిస్తూ. అతను నవ్వాడు

'ఉండేది ఒక కప్పే' అని ఆగి.

'నేను తాగేదానికంటే ఈరోజు మీరు తాగుతుంటే, నేను ఉపవాసమైనా సరే చాలా సంతోషంగావుంది. ఇన్నిరోజులుగా నేను తాగానుగానీ ఇంత సంతోషం—ఇంత సంతృప్తి నాకెప్పుడూ కలగలేదు' అతని కనుపాపలలో మెరుపు తలవంచుకుని కాఫీ తాగుతున్నాను తమాషా! నాకుకూడా ఆ హోటల్ కాఫీ చాలా రుచిగా వున్నట్లనిపించాయి

నా ఎదురుగా ఇంకొక మోడా తెచ్చి వేసుకుంటూ సంభాషణ మొదలెట్టాడు ప్రభుదాసు.

బి ఎ పాస్ అయి ఇంట్లో వుండిపోయారేమి ? తర్వాత ప్రోగ్రామేమిటి ?'

అతని ఉద్దేశాన్ని చూచాయగా గ్రహించి భయపడ్డాను

'వచ్చే సంవత్సరం సీట్‌వస్తే ఎమ్. ఎ.లో చేరుదామనుకుంటున్నాను' సంభాషణ పెళ్ళిలోకి దిగకుండా వుండడానికి రకీమని

డబ్బుల్లేవని చెబితే వినాలి - అంతేగాని ఇలా బూరవచేస్తే నాకు చిరాకు!



ఆకర్షణ

అబద్ధమాడాను.

'వెరీగుడ్, అలాచేయండి, అన్నీ అవకాశాలున్న వాళ్ళు చదువు మధ్యలో ఆపేస్తే నాకెందుకో బాధగా వుంటుంది.'

కొద్దిగా నిరాశపడ్డమాట వాస్తవం. అతను ఏదేదో చెప్తున్నాడు. అతని మాటల్లో అతని వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. అతని మంచితనం వ్యక్తమవుతుంది.

అతని ప్రతిమాట మధ్యా నా కనిపించేది 'ఇంత మంచివాడు ఎందుకు తాగుతాడు?' అని, ఉండబట్టలేక అడిగేసాను.

'మీరు తాగడం మానేయకూడదూ?'

'మానేయవచ్చు కానీ నా కింతవరకెవ్వరూ చెప్పలేదు మానేయమని' సన్నగా నవ్వాడతను. తను మాట్లాడలేదు మరలా అతనే అన్నాడు చిలిపిగా.

'పోనీ మీ కొఱకు మానేయనా?'

గుండె కొట్టుకోవడం మానేసింది ఒక్కక్షణం.

అతను నవ్వుతూనే వున్నాడు. అతని పెదవులమీద మెదిలిన హాసరేఖ అలా పొడిగిపోతూనే వుంటుంది కాని ఎప్పుడూ చప్పున మాయం కాదు.

'ఇకవెళ్తాను' తలవంచుకుని అన్నాను.

'రండి ఇంటిదాకా దిగబెట్టి వస్తాను'

'మీ కెందుకాశ్రమ' గొణిగాను.

'మా ఇంటికి అతిథిగా వచ్చి నన్ను సంతోషపెట్టిన మీ కొఱకు అంతమాత్రం శ్రమ తీసుకోలేనా?' అతనికళ్ళలో ఒక మెరుపు తీగమెరిసింది. ఇంటి వరకు దిగబెట్టాడు. అతనితో నడుస్తున్నపుడు అదొకరకమైన అనుభూతి. ఇంటి కొచ్చి తనగదిలో మెత్తటి పరుపుమీద వెల్లకిలా పడుకుని ఆలోచిస్తుంటే ప్రపంచ మంతా అతనితోనే నిండిపోయి నట్టనిపించింది. అతనితో కలసి జీవితాన్ని అమృత తుల్యం చేసుకోవాలనిపించింది. అలా ఆమత్తులోనే ఒరిగిపోయి నిద్రపోయాను. నిద్రలేచే సరికి కొంత వరకు ఆమత్తు వదిలిపోయి వాస్తవలోకంలో పడ్డాను. అతనిగురించి, నా జీవితాన్ని గురించీ, ఆలోచించడం మొదలెట్టాను.

అతను అంత అందంగావుండడు, పెద్ద చదువులేదు. అన్నింటికి మించి గుణంకూడా లేదు తనకొఱకు తాగుడు మానేస్తానన్న మనిషి, తనమీద ఎప్పుడైనా కోపం వచ్చినప్పుడు, అతనికి అశాంతి కలిగినప్పుడు, మరలా మొదలుపెట్టడని ఏమిటిగ్యారంటీ. అసలే కోపిష్టి మనిషి. తమ్ముణ్ణి ప్రతి చిన్నవిషయానికీ కసురుకోవడం, చెయ్యి ఎత్తడంకూడా తను చూచింది. కృష్ణుడు అటు వెళ్ళిపోయాక మెల్లిగా అనేవాడు, 'రోజురోజుకీ—కోపం ఎక్కువయిపోతోంది గోపికా. తగ్గించుకోవాలి' అని అతని బలహీనతకు గట్టిగా జవాబు చెప్పాలనే అన్పించేది కానీ అతని కళ్ళల్లోకి చూస్తూ నోరు మెదపగల సామర్థ్యమే లేకుండా పోయేది.


ఒకవేళ ఇప్పుడు ఆ ఆకర్షణలోపడి అతనిని అంగీకరించినా, తర్వాత జీవితమంతా తన క్షణకాలపు ఆవేశానికి సంజాయిషీ చెప్పుకోవలసి వస్తుంది డబ్బు అంత ముఖ్యంకాదని ఈనాడనుకోవచ్చు. కానీ చుట్టూ మనుష్యులను చూస్తుంటే అదెంత అవసరమో తెలుస్తుంది. డబ్బు వున్నందువల్ల సుఖం లేకపోవచ్చునుగాని, అది లేనందువల్ల కష్టం మాత్రంవుంది. డబ్బు లేక తెలివిగల లక్ష్మి చదువు మానేసిన విషయం తెలుసు. డబ్బులేక భర్తకు వైద్యం చేయించుకోలేక పసుపు కుంకుమలను పోగొట్టుకున్న మాలతి కథ తెలుసు తనకు. అటువంటప్పుడు, అవివేకంగా డబ్బులేనివాడిని చేసుకోవడం చాలా తొందరపాటే అవుతుందనిపించింది.

తనకు చిన్నప్పటినుండి పిల్లలంటే ఆసక్తి. అదీ ముద్దుగావుండే పిల్లలకు తల్లికావాలని కోరిక. ఎన్నోమార్లు ఊహించుకుంది, తెల్లగా బొద్దుగా, అందంగావుండే పిల్లలకు తల్లిగా తనను. భర్త అందగాడు కావాలని అంత పెద్ద కోరికేంలేదు కానీ బిడ్డలు అందంగా వుండాలి. ఇది విచిత్రమైన కోరికే.


ఆతర్వాత చదువు. తను డాక్టరు కావాలనుకుంది. కానీ తన జ్ఞానం అంత ఉన్నతికి చేరుకోలేకపోయింది. కనీసం తన భర్త అయినా డాక్టరుకావాలని తీవ్రంగా ఆకాంక్షిస్తోంది.

అన్నిటికీ మించి తనకు మంచితనం కావాలి. అతనిలో ఏ మాత్రం లోపం వున్నా

"అమూల్లోని అమూల్యమైన విటమినులు ఎందుకో చెప్పగలరా?" అన్నాది బుల్లిపాప.



"ఓ, చెప్పగలం" అన్నాయి బుల్లి స్నేహితులు



అమూల్ దుగ్ధాహారము

మీ పాపకు కావలసిన 7 విటమినులు గలవు.

ఆకర్షణ

తను భరించలేదు ..అతనిని తను అర్థం చేసుకుని, అతనిలో కరిగిపోయినట్లే, అతనూ తనను అర్థంచేసుకుని తనలో ఐక్యం కావాలి ఈ అస్థిరమైన ఆకర్షణలో పడి వీటన్నిటినీ విస్మరిస్తే, ఆ ఆకర్షణ తీరిపోయాక, అతి మామూలు సంసారమై పోతుంది. క్షణకాలపు అవివేకానికి జీవితాంతం చింతించాల్సి వుంటుంది.

అందుకే గట్టిగా నిర్ణయించుకుంది, ప్రభుదాసు ఆకర్షణలో పడకూడదని. వీటన్నిటివెనకా ఒక బలమైన కారణముంది. అతని కులం, తనకులం ఒకటి కాదు తన బిడ్డలు, తలిదండ్రులు ఒకానొక బలవత్తరమైన క్షణం తాలూకు, బలహీనమైన కార్యానికి అవమానించ బడాల్సిన కాలమేవస్తే తను మాత్రం ఎలా సహించగలదు ?

ఈ చిత్రమైన ఆలోచనకు నాకే నవ్వొస్తోంది ఇలాటి విషయాలు తలిదండ్రులు ఆలోచించాల్సినవి. నిజానికి తన తల్లిదండ్రులు—ఒక శతాబ్దం తర్వాత పుట్టవలసిన వాళ్లు అంత విశాలమైన భావాలు వాళ్లవి ఒకమారు నాన్నగారు దగ్గరకు పిలిచి చెప్పారు 'చూడు పాపా ! నీ వివేకం మీద మాకు పూర్తి నమ్మకముంది. నీ పెళ్లివిషయం నీకే వదిలేస్తున్నాం అది— మంచైనా చెడ్డైనా కాదనము. చెడునుకూడా మంచిగా మలచుకోవడం నీకు తెలుసు అందుకే మాకు నిశ్చింత. నీకు ఎవరైనా నచ్చితే, అతనిది మన—కులం కాకపోయినా సరే, మన అంతస్థుకు తనివాడైనా సరే, ఆ విషయం మాకు చెప్పడానికి మాత్రం సిగ్గుపడకు తల్లీ !'

ఆ క్షణంలో అనుకున్నాను, 'ఓ విశ్వప్రభూ ! నన్నెంత అదృష్టవంతురాలిగా సృష్టించావు' అని కానీ ఆ సృష్టికర్తే ఒక్కొక్కమారు తమాషాలు చేస్తుంటాడు ఎవరినీ ప్రేమించని తనకు ఇటువంటి తలిదండ్రులు. అదే ఎవరినో గాఢంగా ప్రేమించి, అతనులేందే తనజీవితమే లేదనుకున్న భారతి తల్లిదండ్రులు, అతి సంకుచితులు '

అలా నిర్ణయించుకున్న కొంతకాలానికి అన్నయ్య ఒక డాక్టరు సంబంధంగురించి అమ్మావాళ్లతో ప్రస్తావించడం విన్నాను అన్ని వివరాలు విని 'మాకిష్టమే, ఇక పాపకు నచ్చితే అంతా జరిగిపోతుంది' అన్నారు. తన దగ్గరకొచ్చి అన్నయ్య అతనిని వర్ణించి, అతని గుణగణాలను పొగిడి ఆఖరకు చెప్పాడు, 'నువ్వు అతనికి భార్య కాగలిగితే సుఖపడ్తావు చెల్లాయ్' అని

ఆరోజు సాయంత్రం, అతనిని పార్కులో కలుసుకున్నపుడు అనుకున్నాను.

'అన్నయ్య వర్ణించినట్టు, పొడవుగా, లావుగా, ఠీవిగా, తెల్లగా విశాలమైన ఛాతితో చాలా అందంగా వున్నాడు' అని. కానీ ఆ పెద్దకళ్లలో ఏ మాత్రపు ఆకర్షణా లేదు కళ్లజోడు వెనకాల అవి నల్లగా మూసుకుంటూ, తెరుచుకుంటూ మాత్రం కన్పించాయి సూటిగా కొనదేరిన ముక్కు దానిక్రింద ఎఱుపు నలుపు సమపాళ్లలో కలిసిన లావుపాటి అందమైన పెదాలు కానీ ఆ పెదాలమీద వెలిసే నవ్వులో ఆకర్షణ లేదు నవ్వినపుడు నోరుపెద్దదవడం మాత్రమే తెలుస్తోంది. ప్రభుదాసు పెదవులమీద చిరునవ్వును భరించే—శక్తిలేక లజ్జాభారంతో కనురెప్పలు వాలిపోయినా, వాటి వెనక ఆ చిరునవ్వు తాలూకు నీడ కనుపాపల్లో కదలాడుతూనే వుండేది.

ఇతనితో మాట్లాడుతుంటే, తడబాటుగానీ, సిగ్గుగానీ కలగడమేలేదు. తలవంచుకోవాలనే భావనే రాలేదు. తను చెప్పిన ప్రతిమాటకూ అవునన్నాడు. తను కోరుకునే వాటన్నిటికి చిరునవ్వుతో సరేనన్నాడు నాకాక్షణంలో ఒక క్రొత్త విషయం స్ఫురించింది 'నేను అతిమంచిని కూడా భరించలేనని. ఏస్నేహితురాలికో అయితే 'ఇంత అందమైనవాడిని కాదంటావేమి? వెంటనే ఒప్పేసుకో' అని సలహా ఇచ్చివుండేదానిని. కానీ ఇది నా స్వంతం. ఈ మనసుకు సంబంధించిన విషయం. దానికి స్పందన కావాలి. తనకు ఏదో అవుతాడనేభావంతో ఎదురుగావున్న అతనిని చూస్తున్నా, రోడ్డుమీద పోయే అందమైన మనిషిగా మాత్రమే అగుపిస్తుంటే, ఈ వెధవ మనస్సుకు సర్దిచెప్పడమెలాగ? అదేగాక అతిమంచితనమే

కాని, నన్ను శాశించి, నన్ను నడిపించగల పురుషుడిగా అన్పించడంలేదు.

చేతులు వెనక గడ్డిలో గుచ్చి వాటి మీద శరీరాన్ని వాల్చి, సూటిగా నా కళ్ల ల్లోకి చూస్తూ, గంభీరంగా, మృదువుగా అడిగాడతను.

'మీ అభిప్రాయమేమిటి?'

అప్పుడు కూడా తలవంచుకోవాలనిపించలేదు. ఆలోచనల ముసుగు ప్రక్కకు—తొలగించి అన్నాను.

'క్షణాల మీద నా అభిప్రాయమేమి చెప్పగలను? ఆలోచించి అన్నయ్యకు చెప్తాను.'

'అలాగే చెయ్యండి' తనిక ఆలోచించాల్సింది ఏమీ లేనట్టూ, తను ఒప్పుకుంటే పెళ్లి జరిగిపోయేట్టూ, ఒక వేళ జరగకపోయినా ఇందులో బాధ పడాల్సింది ఏమీ లేనట్టు మాట్లాడాడు. అదే తనకు నచ్చనిది. తనను మాత్రమే కావాలని కోరుకునే పురుషుడే కావాలి తనకు.

ఈనాడు ఇతనితో మాట్లాడుతుంటే మంచితనం కంటే కూడా మరేదో కావాలని అర్థమవుతోంది. కానీ ఆ ఏదో తాలూకు సమగ్రస్వరూపాన్ని తెలుసుకోడానికి భయపడ్డాను.

అతను లేచి నిల్చున్నాడు 'రండి వెళ్దాం'.

అతనితో ఇంకొద్దిసేపు అక్కడ కూర్చోవాలనిపించలేదు. అతను నన్ను ఇంట్లో దిగబెట్టి వెళ్లిన తర్వాత కూడా అతనిని చూడాలనే ఆకాంక్ష కలగలేదు. పదిరోజుల తర్వాత అన్నయ్య అడిగాడు 'ఏమిటి చెల్లాయ్! నీ అభిప్రాయమే చెప్పలేదు?'

'ఏమని జవాబు చెప్పాలి?'— ఈ పది రోజులుగా అదే ఆలోచిస్తోంది. పార్కు నుండి వచ్చేప్పుడు అనుకుంది. 'ఈ గాజు కళ్లు నాకొద్దు బాబోయ్.' అని.

కానీ గంటలు గడిచే కొలదీ ఆవేశం కొద్దిగా తగ్గింది. అతనిని ప్రభుదాసుతో పోల్చి చూచుకుంటే, అన్నిటిలోనూ ఇతనిదే పై చేయి. కాగా తను కోరుకున్న గుణాలన్నీ అతనిలో వున్నాయి. ఒక్క ఆకర్షణ తప్పించి కాదన దగ్గదేదీ — కన్పించలేదు అదైనా తను విమర్శనా దృష్టితో చూడబట్టే తెలియలేదు అతని భార్యగా తను సుఖపడుతుంది.' ఆ నిర్ణయం చేసుకుని ఆ రాత్రి నిద్రపోయాను. తెలతెలవారుతుండగా, మసక వెల్తురులో మెలుకువ వచ్చింది. 'హృదయం నిండుకున్నట్లు, గట్టిగా తనివితీరా ఏడ్చేస్తే బాగుణ్ణన్నట్లు' అనిపించింది. ఆ క్షణంలోనే ప్రభుదాసు గుర్తుకొచ్చాడు. అతనిని పోగొట్టుకో బోతున్నందుకు హృదయం చేసే ఆక్రందన అది. ఈ పదిరోజుల్లో ప్రభుదాసు గుర్తురాని క్షణం లేదు. 'పార్కులో గంభీరంగా కూర్చున్న ఆ అందమైన డాక్టరు ఎందుకు గుర్తుకు రారు!' అని ఆశ్చర్యపోయేది. మనసు ఊగిసలాడి హృదయాన్ని పిప్పి చేస్తోంది. 'ప్రియమైన ప్రభుదాసును పోగొట్టుకో బోతోంది' అనుకున్నపుడు 'అసలు— పెళ్లి చేసుకోకపోతేనేమి?' అని కూడా అనుకుంది. ఆ నిర్ణయం కూడా ఈ మధ్య కాలంలో జరిగిపోయింది. పూర్తిగా స్థిమితపడి, ఇన్ని రోజులకు ఆలోచించడం మొదలెట్టింది. అతనిని ఇంత ఎత్తులో పెట్టాలని సర్వప్రయత్నాలూ చేసింది. అతని గురించి తలచుకుని మధురస్మృతులను తెప్పించుకోవాలని తపనపడింది. అతనిని ఒక పూజ్యస్థానంలో అమర్చాలనే నా ప్రయత్నం ఇంకా పూర్తి గాకుండానే అన్నయ్య అభిప్రాయమడిగాడు.


'ఇదేమి చెల్లాయ్! దీనికింత ఆలోచన. అతను నాకు ప్రాణస్నేహితుడేమీ కాదు నువ్వు బెట్టు చెయ్యక్కరలేదు నా ముందు'

'ఇందులో బెట్టు చెయ్యాల్సింది గానీ మొహమాట పడవల్సింది కానీ ఏమీ లేదన్నయ్యా'

'అయితే నీ ఇష్టం చెప్పు?'

'ఇందులో ఇష్టాల ప్రసక్తి లేదన్నయ్యా. ఈ ఇంటి అల్లుడికి కావలసిన అర్హతలన్నీ అతనిలో వున్నాయి. ఇంతకీ ఎంతకి బేరం చేసారేమిటి డాక్టరుగారిని?' నవ్వు వెనకాతల నా మనస్సును దాచుకోవడానికి వ్యర్థ ప్రయత్నం చేసాను. 'ఛ. ఛ. అతను అసలు కట్నం ఏ రూపంలోనూ తీసుకోనన్నాడు చెల్లాయ్. చూస్తే నీకిష్టం లేనట్లుంది. మనస్ఫూర్తిగా నువ్వు ఒప్పుకోందే ఈ పెళ్లి జరగదు. ఇతను కాకపోతే ఇంకొకరు. ప్రపంచమేమీ గొడ్డుపోలేదు' అతని హృదయ వైశాల్యానికి నా కళ్లు ఆర్ద్రమయ్యాయి. ఆ తడికళ్లతో అతనిపట్ల ఆరాధన ఆ ఆరాధలో తడిసిన మనస్సుతో ఆ సుందరమూ, మంచితనమూ కలిసిన ఆ విగ్రహాన్ని భర్తగా అంగీకరించాను. అందులో ఇంకొక తమాషా కూడా వుంది. అన్నయ్య 'ప్రపంచం గొడ్డుపోలేదు' అనగానే ఎందుకో 'ఇతనినే చేసుకోవాల'నే పట్టుదల కలిగింది. బ్రహ్మ ఏ మత్తులో వుండి, ఈ స్త్రీ హృదయాన్ని తయారు చేశాడోగాని!

ఆలోచనల నుండి, పూర్వ స్మృతుల నుండి వాస్తవానికొచ్చాను. నా కంటూ ఇంకేమీ మిగలలేదనిపిస్తోంది. అంతా



శూన్యంగా వుంది. నాలో చెలరేగిన సంఘర్షణ తాలూకు నీడ కూడా ఎవ్వరికి తెలియదు. చాలా సంతోషంగా, తన చెల్లెలికి యోగ్యుడిని, ఉన్నతుడిని సంపాదించ గలిగాననే సంతోషంతో, గర్వంతో అన్నయ్య ముఖం వెలిగిపోతోంది. పెళ్ళి పనులు చక చక జరిగిపోతున్నాయి. ప్రతి అడుగులోనూ ప్రభుదాసు నీడ వెంటాడుతోంది. ఆ నీడ నన్ను వీడక ముందే పెళ్ళి జరిగిపోయింది.

ఆరోజు నన్ను పెళ్ళికూతురిని చేసి ముత్తయిదువులంతా వెళ్ళిపోయ్యాకవచ్చాడు ప్రభుదాసు. గుండె దడదడలాడింది. ఈ పవిత్రమైన క్షణంలోకూడా ఆ పరాయి పురుషుడివైపు సూటిగా చూచి, అతి మామూలుగా మాట్లాడలేక పోయాను. 'రండి' అనిమాత్రం అనగలగాను అలాగే 'రండి' అని హృదయంలో కాస్త చోటి చ్చుంటే, ఈ సంఘర్షణకు తావులేక పోయేది. అతను నేరుగావచ్చి నా కెదురుగా నిల్చున్నాడు. నేను భయపడ్డాను 'అప విత్రురాలు, మోసగత్తె'లాటి ఏ పదాలతో అయితే నా మనస్సు నన్ను భయపెడ్తోందో ఆపదాలే అతని నోటివెంట వినాల్సివస్తుం దనుకున్నాను. స్త్రీపురుషులమధ్య కలిగే ప్రేమను, ఎవరిముందైనా దాచవచ్చు కాని వాళ్ళల్లో వాళ్ళు దాచుకోలేరు. పైకి చెప్పకపోయినా, సిగ్గుతో భారంగా వాలి పోయే తన కళ్ళూ, ఎర్రబారినా తన ముఖమూ అతనికేనాడో నాభావాన్ని వ్యక్త పరిచేవుంటాయి. ఆ విషయం అతను సూటిగా అడిగితే ఏమని జవాబు చెప్పాలి? కానీ నేను ఊహించినట్టు జరగలేదు కొన్నినిముషాల మౌనం తర్వాత చిన్నగా నిట్టూర్చి అతిసన్నని స్వరంతో అన్నాడు

'ఈ శుభసమయంలో కానుకగా నేను మీకే మివ్వగలను గోపికా. బీదవాడిని.' అని ఆగి కాతరకంఠంతో అన్నాడు,

'ఈ ఇంట్లో అడుగుబెట్టి, మిమ్మల్ని చూచిన క్షణంలో నాకు మిగిలిన విలువైన వస్తువునుకూడా పోగొట్టుకుని మరీ బీద వాడనయ్యాను'

నా నరనరాలూ బాధతో మెలికలు తిరి గాయి ఏదో చెప్పాలనే తపన నన్ను మాట్లాడించేలా చేసింది.

'ఏదైనా సరే...ఇవ్వండి... మీగుర్తుగా' అతను నవ్వాడు సన్నగా.

'ఇవ్వాలనుకున్నది ముందుగానే ఇచ్చాను మీరు దానిని కాదని వేరే అడిగితే''' చెప్పానుగా నేను చాలా బీదవాడినని.'

నేను మాట్లాడలేదు. ఏమి మిగిలిందని మాట్లాడడానికి!

'నన్ను బీదవాడినిచేసి మీరు గొప్పవా రవుతున్నారు గోపికా 'జోక్'వేసినంత హాయిగా నవ్వాడు ఆ హాయి వెనక ఏదో అపశ్రుతి వుంది. అది నిస్తేజమైన నా హృదయాన్ని చైతన్యం చేసింది. నాకంట్లో నుండి రెండు కన్నీటిబొట్లు రాలిపడ్డాయి అతను నవ్వు ఆపేసి దీనంగా చూస్తూ అన్నాడు.

'క్షమించండి గోపికా, ఈ సమయంలో మూర్ఖంగా మీమనస్సు కష్టపెట్టాను. నేను మీదగ్గరనుండి ఏదీ పొందలేకపోయినా, నేను దక్కించుకున్న సంతోషం...అది తాత్కాలికమైనా సరే—మీకు చాలా ఋణ పడివున్నాను. కన్నీళ్ళు తుడుచుకోండి. నాకోసం మీ విలువైన కన్నీళ్ళు వ్యర్థం చెయ్యొద్దు.'

నా చంపలమీద కన్నీళ్ళుధారకట్టాయి.

'అదేమిటి...వద్దు వద్దు. ఉహూఁ ఈ రోజు మీరు ఏడవకూడదు...నావల్ల...... నావల్ల' అతను తడబడ్డాడు. ఎవరైనా చూస్తారని బలవంతంగా నా కన్నీళ్ళకు ఆనకట్ట వేసాను. కళ్ళల్లో నీళ్ళనయితే ఆపేసానుగానీ, అవన్నీ గుండెల్లోచేరి బాధపెడుతున్నాయి!

'గోపికా!' తలెత్తాను. అతని కళ్ళల్లో నీటి పొరవుంది. ఉలిక్కిపడ్డాను.

'వెళ్ళొస్తాను' చమ్మగిలిన కళ్ళతో సెలవు తీసుకొని గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు

అప్పుడే అక్కడకొచ్చిన పెద్దక్క నా చంపమీద కన్నీటిచారలు చూచి—హడావిడి చేసింది.

'అదేమిటి పాపా! ఏడుస్తున్నావా ?' క్కచెయ్యి తలమీదపడగానే కన్నీటికుండ బద్దలయింది. ఆమె ఒళ్ళోచేరి వెక్కి వెక్కి ఏడ్చి కొద్దిగా భారం దించుకున్నాను.

'పాపా ఏమైందమ్మా!' కంగారుగా కుదుపుతూ అడిగింది అక్క.


'నాకసలు ఇప్పుడు పెళ్ళిచేసుకోవాలని కోరిక లేదక్కా.'

'పిచ్చిపిల్లా! ఇంతేనా? ఈరోజు గడ వనీ రేపు మా తలపులే వుండవు నీకు. మమ్మల్నందరినీ వదిలి వెళ్ళిపోతున్నావనే బాధలో ఆనందం తెలియడంలేదు. ఆ తర్వాత అతనే నీకు సర్వస్వం అయి పోతాడు.'

అక్క వెళ్ళిపోయాక ఆమె చెప్పింది నిజమని గుడ్డిగా నమ్మడానికి సర్వవిధాలా ప్రయత్నించాను.


ఏ అనుభూతీ, దాచుకోతగ్గ ఏ మధుర స్మృతీ లేకుండానే పెళ్ళి జరిగిపోయింది వైభవంగా.

(ముగింపు పైవారం)



ఆడదాని సంపాదన

కె. రామలక్ష్మి



అయిదుసంవత్సరాలు దాటిపోయింది పెళ్లి అయి. నేను ఉద్యోగం మానలేదు. చేస్తూనే ఉన్నాను. నాకేమంత కష్టం అనిపించలేదు—సంసారం పెరగకపోడం వల్ల. కాని రోజుకి రోజు నీరసం ఎక్కువ అయిపోతోంది. నీరసంకంటే అలసట అనాలి. ఇంట్లో అవసరంలేదుకదా అని పనిమనిషి లేదు బయట పని ఇంట్లో పని అంతా కలిపి నన్ను కుంగతీస్తున్నాయి. ఇక మావారా? ఆయన ఎప్పుడూ పైపైకి చూస్తూ ఉంటారు. జీవితంలో పైకి రాకలగడంకంటె గొప్పదేముంటుంది? అంటారు. నిజమే అంతా బాగానే వుంది. సాయంత్రం వారిలాగే నేనూ అలసిపోతానని గుర్తించరు. త్వరగా తెములు ఎవరో పార్టీకి పిలిచారనో, కానీయి అంతా ఆరున్నరకల్లా వచ్చేస్తారనో బాంబులా పేలుస్తూ ఉంటారు. నాకా పొయ్యిమీద కుక్కరు ఎక్కించి హాయిగా ఏ పేపరో తిరగేస్తూ కూర్చోవాలనిపిస్తుంది...నా యీ పరిస్థితి వివరించి చెప్పాలని చాలాసార్లు ప్రయత్నించాను. ఎప్పుడు యీమాట ఎత్తినా అవతలికి నడుస్తారు — అక్కడికి నాకేదో ఆయన పైకి రావడం యిష్టం లేదన్నట్టు మాట్లాడుతారు. నాదంతా స్వార్థం తప్పించి వేరు దృష్టిలేదంటారు. ఏం చెప్పాలి? పెళ్లయిన కొత్తలో సమస్యలు చర్చించే కల్గేవాళ్లం, ఒకళ్లు చెప్పే దొకళ్లు అర్థం చేసుకుందుకు కనీసం ప్రయత్నించేవాళ్లం కాని ఇప్పుడేం లేదు— అసలు వినిపించుకోరంతే. ఇంకోమాట— నా జీతం చిల్లర కర్చులుపోను అంతా ఆయనకే యిస్తాను— అది నాకే యిచ్చి యింటి ఖర్చులు సర్దేయమంటారు. ఇక ఆయన జీతం సంగతిగాని వివరాలుగాని ఏమీ చెప్పరు సరికదా, నెలమధ్యలో కూడా పాతికో పరకో సర్దరు—ఎడ్వాన్సుకి పెట్టు అంటారు. నాకీ పరిస్థితి అంతా అయోమయంగా ఉంది. సమస్యలు కలబోసుకుంటే యింత బాధగా ఉండదేమో అనిపిస్తుంది. కాని చెప్పేదెవ్వరు? వినేదెవ్వరు? హాయిగా ఉద్యోగం మానేసి పూర్తిగా గృహిణి బాధ్యత స్వీకరిస్తేనో అనిపిస్తుంది. అప్పుడు ఇల్లు గడవడం ఎలాగ అనిపిస్తుంది?' అంటూ చాలా సుదీర్ఘమైన లేఖ వ్రాసిందో సోదరి. మంచి ఉద్యోగం. చూసి చూసి ఎలా మానడం? అన్నది ఒక సమస్యే. పోతే వినిపించుకోకపోవడం అన్నదెప్పుడు వస్తుందని ఆలోచించాను. ఇంట్లో సన్నని సాధింపుస్వరం అలవాటైపోతే మగవాడు వినిపించుకోవడం మానేస్తాడు. వినిపించుకుంటే అనవసరంగా దెబ్బలాట అని!

అయితే యీ సోదరికి చాలా దారులున్నాయి. అదృష్టవంతురాలు—సామాన్య గృహిణి, అయితే మగవాళ్లమాటలలో చెప్పాలంటే అణిగి మణిగి పడి ఉంటుంది. ఈ చదువు సంస్కారం కల వాళ్లతోనే చిక్కు. వాళ్ల మనస్సు లోకపట్టాన మొద్దుబారవు. మెదళ్లు స్తబ్ధంగా తయారు కావు భర్తగారు కళ్లు తెరవాలని ఘాటుగా అనిపిస్తే ఉద్యోగం గాల్లోకి ఎగరేసి ఊరుకోవచ్చు మొదట అదరిపడతారు. తరువాత అలవాటు పడతారు — పార్టీలూ హోదాలూ తన సంపాదనతోనూ యిల్లూ బాధ్యతా పెళ్ళాం సంపాదనతోనూ అన్న రెండు మెట్ల మనస్తత్వం పోయి— పైకి రావడానికయే కర్చుల విషయంలో కనీసం పొదుపు కనబరుస్తారు. (ఆడదీ మగాడికి మల్లే సంపాదించినా దానికంత విలువ ఇవ్వరు ఎందుకో తెలియదు! పోదూ, బోడి సంపాదనా నువ్వూ— అనేస్తారు!)

అలా కాకుంటే ఇంకోటి చెయ్యవచ్చు. నాకు రాసినట్టు సుదీర్ఘంగా వివరంగా చెప్పకుండా, నిందించుకోకుండా భర్తగారికో ఉత్తరం రాస్తేసరి, 'ఈ సంసారం ఇద్దరి భుజాన ఎత్తుకున్నది — దాన్ని పూర్తిగా నేనే నిర్వహించాలంటే టైము చాలదు. శ్రమ ఎక్కువే — నువ్వు పంచుకుంటావా? నన్ను ఉద్యోగం మానేసి ఆర్థిక బాధ్యత పూర్తిగా నామీద పెట్టి గృహిణి బాధ్యత పూర్తిగా స్వీకరించమంటావా?' అంటూ సూటిగా అడగవచ్చు ... బ్రహ్మాస్త్రంలాగా చక్కని మూడ్‌లో ఉన్నప్పుడు తియ్యగా చెప్పి చూడవచ్చు. ముందీ బ్రహ్మాస్త్రం ప్రయోగించి తరవాతనే పైవి ఉపయోగించి చూస్తేసరి. గుడ్‌లక్.

వెనకటికి నా ఫ్రెండ్ అనసూయ పేరు తరవాత పెళ్లయాక డిగ్రీ తీసేసి ఇ డి. అని వేసుకోడం ప్రారంభించింది. ఆదేమిటే? అంటె ఏముందీ ఆ డిగ్రీ దంపగ ఇది అర్థమున్నది — 'ఎర్నింగు డిపెండెంటు' 'సంపాదిస్తూ ఆధారపడిన' అంటూ అర్థం చెప్పి నవ్వేసింది ... చెప్పొచ్చేదేమిటంటే ఎంత బాధ్యతల బరువుతో భుజాలు వంచి సరదాలు మాని సంపాదించినా...ఆడదాని సంపాదనా? అని పెదవి విరుస్తారు తప్పదు. బాధపడకూడదు. ●



ప్రత్యేక
సదుపాయం!
సరకు ఉన్నంత వరకే
60 పైసల ఖరీదైన
ఆకర్షణీయమైన
ప్లాస్టిక్ గ్లాసు 10 పైసలకు
మాత్రమే ఈ డబ్బాలో
లభిస్తుంది
Cadbury's
Bournvita
...ideal food drink
...ngth and vigour
450g net
Bournvita
FOR STRENGTH AND VIGOUR
ఈ లేబుల్ను చూడండి

వారఫలం

27-9-1968 శుక్రవారం మొదలు 3-10-1968 గురువారం వరకు

మేషం : కొన్ని పనుల్లో శ్రమ కలిగినా, మరి కొన్ని పనులు సులువుగా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

వృషభం వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించ గలదు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం : భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. వారం ఆఖరులో చికాకులు కలుగుతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కర్కాటకం: మీకు యిష్టంలేకపోయినా, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవలసి వస్తుంది. వ్యాపారంలో పోటీవారితో పోటీ పెరుగు తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. పోటీవారితో మాటపట్టింపులు తగవు.

సింహం మీకు ముస్మందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కన్య మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పోటీ వారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

తుల : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

వృశ్చికం: వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు శ్రమ మీద నెరవేరుతాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు వారాంతంలో బాగా ఉంటాయి. బంధు మిత్రులను కలుసు కొంటారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం : కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడు తుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుదు. పోటీ వారిలో గౌరవం లభిస్తుంది.

కుంభం వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడా వ్యవహారాలు లాభించ గలవు. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.


మీనం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

— మహేష్ ●



వీణా బ్యూటీ సోపు మీ చర్మానికి
మరింత అందాన్నిస్తుంది
నిత్యమూ చర్మంగురించి శ్రద్ధతీసుకుంటే వర్చస్సు ఎంతో మనోహరంగా ఉంటుంది. మేలిక సౌందర్య పోషణ నిండు యౌవన శోభలోని సౌందర్యాతిశయాన్ని, మృదుత్వాన్ని రాణింప జేస్తాయి.
స్వచ్ఛమైన, పట్టులాగా మృదువైన చర్మం కలిగి ఉండడంలో మీకు తోడ్పడేందుకూ, మీ వర్చస్సు మరింత యౌవన శోభతో మనోహరంగా రాణించే లాగా చేసేందుకూ వెస్వో మీకు వీణా బ్యూటీ సోపును అందజేస్తుంది. తమ వర్చస్సును అమూల్యమైనదిగా ఎంచేవారికి ఆనందప్రదమైన, మంచినురుగును నిచ్చే వీణాను మించి మేలు చేకూర్చేది మరొకటిలేదు. ఇది రోజంతా నవనవ లాడుతూ ఉండేలాగా చేయగల మనోహరమైన సువాసనలతో నిండినది.
Veena
వీణా
బ్యూటీ సోపు
Veswo PRODUCT
తయారుచేయువారు:
సేఠ్ నాగ్‌జీ పురుషోత్తమ్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
పి. బి. నెం 36
కోజికోడ్-1.
పి. బి. నెం 3254
బొంబాయి-3
25/84 సుబ్బయ్య
మొదలియార్ స్ట్రీట్
కోయంబత్తూరు
48/20
మించిన్ స్ట్రీట్
కర్నూలు
(ఆంధ్రప్రదేశ్)



జరిగిన కథ

రెండో పెళ్లివాడయిన గోపాలంతో సుభద్ర పెళ్లి జరిగింది. అతనికి ఆమెతో వయసున్న కొడుకు శ్రీనివాస్ ఉన్నాడు. గోపాలం మరణం, శ్రీనివాస్ చదువు సుభద్రని కష్టాలపాలు చేశాయి, జగదీశ్ ఆమెని మోసం చేశాడు. తత్ఫలితంగా ఆడపిల్లని కంటుంది. ఫకీరు పంచలో ఆమెకి ఆశ్రయం లభిస్తుంది. రాజేశ్వరి శ్రీనివాస్‌ని వెతుక్కుంటూ వస్తుంది. ఇద్దరూ పెళ్లి చేసుకోవాలనుకుంటారు. రాజేశ్వరికూడా ఉద్యోగంలో చేరింది. అక్కడి పరిస్థితులు నచ్చక మళ్లీ విరమించుకున్నది. ఫకీరు మరణిస్తాడు. రాజేశ్వరి శ్రీనివాస్‌తో పంతంకట్టి అమ్మగారింటికి వెళ్లిపోతుంది. శ్రీనివాస్ సుభద్రని కలుసుకోగలిగాడు.

16

కృష్ణప్రియ తలదించుకుని కూర్చుంది: 'నీకు కొన్ని విషయాలు చెప్పాను. పిన్ని నాకు చెప్పిన సంగతులు యేవీ దాచలేదు. నా జీవితంలో చాలాభాగం కష్టాల్లోనే గడిచిపోయింది.

'చంద్రవదన, భార్యా నన్ను పెళ్లి చేసుకోమన్నప్పుడు నిన్ను చేసుకుంటే యేం అనిపించింది. ఏమంటావు కృష్ణా!' నెమ్మదిగా అడిగాడు శ్రీనివాస్.

కృష్ణప్రియ మాట్లాడలేదు.

'నీకు యిష్టం అవునో కాదో చెప్పు. నేను నారాయణబాబుకి నిన్నరాత్రే చెప్పి వచ్చాను. ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. పిన్నిని కనిపెట్టుకుని పిల్లల్ని చూసుకోవడం నాకేమీ సమస్యకాదు. నేను త్యాగం చేస్తున్నానని అనుకోవడం లేదు. నీకూ యెవరూ లేరు. రాత్రిళ్లు ఎన్నెన్ని ఘోరాలు జరుగుతున్నాయి ఈ వాడలో. నిన్ను అలా నీ ఖర్మకి వదిలేయడం నాకు యిష్టంలేదు.'

క్రిష్ణప్రియ అతని పాదాలమీద చేయి వేసి: 'నన్ను క్షమించండి మాస్టారూ. నేను కొంచెం ఆలోచించుకోవాలి. పెద్ద మనుషులు లేకపోయినా నా చుట్టూ కొంత బలగం వుంది' అంది.

శ్రీనివాస్ అప్రయత్నంగా కృష్ణప్రియ చుట్టూ చేతులు వేశాడు ధైర్యం చెబుతున్నట్లు: 'ఒకటికాదు, రెండుకాదు నీయిష్టం వచ్చినన్నిరోజులు ఆలోచించుకో. ఆలోచించేముందు నా గుండెల్నికోసే నిర్ణయానికి మాత్రం రాకు. నిన్ను చూసి నప్పటినుంచీ వున్న అభిమానం ప్రేమగా మారిపోయింది. నువ్వూ మోసంచేస్తే నేను యీ బ్రతుకంతా దుఃఖంతోనే గడపాలి. నా మీద కొంచెం జాలిచూపించు. నా జీవితాన్నిగురించి కూడా యేదీ దాచకుండా చెప్పాను. నేను ప్రాధేయపడుతున్నాను', అతని వెచ్చని బాహుబంధాల్లో రెండు నిమిషాలు ఆలోచనల మధ్యవుండిపోయింది కృష్ణప్రియ. అతనిదగ్గర సెలవుతీసుకుని యింటివైపు మళ్లింది. అన్నపూర్ణ ముద్దుగా కృష్ణప్రియని 'కోకిల' అనే అంటుంది. బ్రాహ్మణి అయిన ఆవిడను చూస్తే కొండంతధైర్యం వస్తుంది. సమాజాన్నిచూస్తే పిరికిదైపోతుంది కృష్ణప్రియ.

యింటి నాలుగుగోడల మధ్య యేకాకిలా మిగిలిపోయిన కృష్ణప్రియకి దుఃఖం కట్టలుతెంచుకు వస్తోంది. యెవరూ లేని తనకి శ్రీనివాస్ 'నేనున్నాను రావోయ్' అంటున్నట్లే వుంది. నిజం ఆలోచిస్తే, అతను లేకుండా తను బ్రతకలేదేమో అనిపిస్తోంది కూడా. అయినా సంఘం తాకిడికి తట్టుకోగలదా...తెగించి నిర్ణయానికి వచ్చేసింది. యేడుస్తూంటే వుత్తరం ముందుకు సాగడంలేదు. అయినా నిగ్రహంగా పూర్తిచేస్తోంది.

'మాస్టారూ'

హృదయపూర్వక నమస్కారాలు. మీ జీవితం నాముందు పరిచారు. విని నాలాంటి వాళ్లు జాలి చూపించడం తప్ప మరేం

వుంటుంది ? నాకు యెవరూ లేరు. మీరు అత్యంత అనురాగంతో రెండుచేతులూ చాపి మీ బాహుద్వయంలో నాకు రక్షగా ఆశ్రయం యిస్తానంటున్నారు. ఎంతటి అదృష్టం నాది. ముప్ఫయ్ యెకరాలకీ మరికొంత ధనానికీ నేను బానిసను కాలేను ... అమ్మా నాన్నా పోయాక మేనమామ యింట్లో పెరిగాను. మామయ్య దయాభిక్షతో మీ శిష్యరికంతో నా పరీక్ష పూర్తి అయింది దురదృష్టం, మామయ్య కూడా పోయాడు నన్ను మరీ యేకాకిని చేసి.

మీమీద నాకు గౌరవంవుంది. అభిమానం వుంది. వీటి రెండింటినీ కలిపి నేను 'ప్రేమ' అని ఎలా చెప్పగలను ? కొందరికి అర్హతబట్టి అదృష్టం లభిస్తుందిట ... నాకు ఆ అర్హతాలేదు అదృష్టమూ లేదు. అలాగని ఎక్కడో చదివాను అదృష్టం మరికొందరికి పడగ విప్పి గొడుగు పడుతుందిట. నాకు యేమీ లేవు.

మీ బాబుకు తల్లిగా, మీకు యిల్లాలిగా వుండడం ఎంతటి అదృష్టవంతులకి ? నీ కెందుకు లేదు అని నన్ను ప్రశ్న వేస్తున్నారు మీరు. మీకు ఎలా చెప్పను ? నేను యేకాకిగానే బ్రతుకుతున్నాను. నిజమే. కానీ నా చుట్టూ సంఘం నన్ను యేకాకి అని వదిలిపెట్టడం లేదు. కాకుల్లా నా చెవి గూబలు చిల్లులు చేస్తూ అరుస్తూంటే తట్టుకోలేకపోతున్నాను. పెళ్ళి కానీ, ఆలంబన లేని ఆడపిల్ల అంటే అందరికీ అలుసే. ఆశ కూడా వుంటుంది. రత్నాకరం వచ్చాడు. తనని పెళ్ళి చేసుకోమన్నాడు. ఒకప్పుడు మావయ్య అడిగితే కానీ కట్నం యివ్వలేని నీ కోడల్ని చేసుకునేపాటి ఆదర్శం నాకు లేదన్నాడు. అప్పట్లో రత్నాకరం మేరీ ప్రేమలో చిక్కుకుపోయాడు. మేరీ అతన్ని కాదని వెళ్ళిపోయింది. కట్టుకున్న యిల్లాలైతే పడివుంటుందని గ్రహించాడు కాబోలు. అందుకే రాత్రి వచ్చి చాలాసేపు కూర్చుని ఆలోచించుకొమ్మని మరీ మరీ చెప్పాడు. ఆలోచించేందుకేముంది ? ఆనాడు కానీ యిచ్చుకోలేని స్థితిలో మావయ్య వున్నప్పుడు అతనికి ఆదర్శం లేకపోయింది. మేరీ ఒక్కతే అయితే నేనూ చూపించేదాన్ని ఏదో కొంత చదువుకున్న సంస్కారాన్ని. వనజ, లలిత, రోజ్ వీళ్ళంతా యేమైపోయారు ? కుసుమ ఆత్మహత్యకి కారణం రత్నాకరం కాదని సంఘం అంటుందా ? అందుకే నేను ఒద్దనేశాను.

నా గురించి నేను ఆలోచిస్తూంటే బుర్ర పగిలిపోతుందేమో అనిపిస్తుంది. నేను మంచికుటుంబంలో పుట్టాను. ఫలానా ఆయన కూతురు శ్రీనివాస్‌ని చేసుకుంది అని నా చెవుల్లో అంటూంటే నేను యెలా భరించను ? సంఘానికి కావలసింది కులం—గోత్రం, మంచీ—చెడూ. మనం చేసింది మంచి అని నిరూపించినా వూరుకోదు ఈ సంఘం తాకిడికి నేను తట్టుకోలేను. నాకు యెవరూ వొద్దు. పెళ్ళి అనే పదానికి అర్థం అంటూ వుంటే అది మీ అంతరాత్మ విప్పి చెప్పిన క్షణంలో అప్రయత్నంగా మీ కౌగిలిలో కరిగిపోయిన ఆ



ఘడియే సుముహూర్తబలం అయిపోయిందేమో అనిపిస్తోంది. నేను మీతో కాపురం చేస్తూ చిత్రవధ అనుభవించలేను సంఘంతో మనకేమిటి అనచ్చు మీరు ? కానీ మనం అరణ్యాల్లో వుండడంలేదు మాష్టారూ! మీకే పాఠాలు చెబుతున్నాని అనుకుంటున్నారా ? ఈ సమయంలో ఈ కటిక రాత్రిలో భయంకర వాతావరణంలో, కీచురాళ్ల ధ్వనిలో, హోరు గాలి వానలో నాకూ ఒక తోడూ, ఆ తోడు జీవితం అంతా వుండాలని కోరికగావుంది. అయినా యేం చేయను ? సంఘాన్ని యెదిరించే ధైర్యం సాహసం నాకు లేవు. నేనూ అబలనే. నాక్కావలసిందేదో గ్రహించినా అందుకోలేని అదృష్టవంతుల్లో దురదృష్టవంతురాలిని. మిమ్మల్ని చేసుకుంటే ? ... నిజమే నా జీవితం నాతోటే అంతం అయిపోతుంది అనిపిస్తుంది వొక్కోసారి. మరుక్షణం కాటుక కొండల్లాంటి భయం నన్ను ముసురుకొని కర్తవ్యం నూరిపోస్తూ నన్ను అశక్తురాలిని చేస్తున్నాయి. నా మనసు 'వూఁ' 'వుహుఁ' లతో కొట్టుకు పోతోంది. ఇంక మీ సమక్షంలో యిలాగే వుండిపోతే నాకు మనశ్శాంతి వుండదు. ఈ వుత్తరం మీకు అందించాక నేను వెళ్లిపోతాను. నా కోసం వెతికించకండి. జీవితంమీద యే ఆశా లేదు నాకు. అడవిలో మొగలిపువ్వు పూచి అక్కడే రాలిపోయిం దనుకోండి. స్త్రీని అలా పోలిస్తేనే బాగుంటుంది చుట్టూ వున్న ముళ్లపొదల్ని తోసుకుని భూమి మీద రాలిపోలేదు. అందుకే ముళ్లల్లోనే చిక్కుపడి నలిగి, చిరిగిపోతుంది. సమాజంలో నాలాంటివాళ్లు యింతే. అసలు స్త్రీ జాతే అంతేమో. ఎన్ని ముళ్లూ, ఎన్ని డొంకలూ యివన్నీ దాటి రాగలదా మొగలిపువ్వు. ఆ పువ్వు సౌరభంకోసం తహతహ లాడే సహృదయులు తప్పకుండా ధైర్యంగా తీసుకుంటారేమో. కానీ ఆ ప్రాప్తి అన్నిపూలకీ వుండాలికద మీకళ్ల యెదుటే మీ పిన్ని, చెల్లి నేనూ ... అన్యాయం అయిపోయాం అనిపిస్తోంది. పొదలే లేకపోతే ఆ సుబాళింపుకి ప్రపంచం పరవశించి పోయేదేమో. పసివాడికి నా ముద్దులూ, ఆశీస్సులూ, మీకు నా కడసారి నమస్కారాలు.

ఇట్లు

ఎప్పటికీ మీదాన్ని అనుకుని తృప్తిపడే

—మీ కృష్ణప్రియ.

వుత్తరంలో అక్షరాలు చాలా వరకూ తడిసి ముద్దైపోయాయి. అప్పటికే ఒకటికి పదిసార్లు రాసింది కృష్ణ. ప్రతి అంగుళంలో శ్రీనివాస్ ప్రత్యక్ష్యం అవుతూ రెండు చేతులూ చాపి 'ఎందుకోయ్ వొంటరిగా భయపడతావ్? నీకు నేను వున్నాను రా,' అంటున్నాడు విశాల వక్షస్థలం చూపిస్తూ. కంటికీ మింటికీ యేకధారగా యేడుస్తోంది కృష్ణ.

'కృష్ణా వీడు చూశావా? పిన్ని అనగానే నీవైపే వేలుపెట్టి చూపిస్తున్నాడు యేరా రవీ కదూ.'

కృష్ణ సిగ్గుగా ముడుచుకు పోయింది.

'సంఘం అంటే వర్త్ ఫార్స్ కృష్ణా! భయపడితే కాళ్ల క్రిందికి నొక్కేస్తుంది. అగాధంలోకి దింపేస్తుంది. ఎదిరించి చూడు నీ జోలికే రాదు,' శ్రీనివాస్ బుగ్గన సొట్టలు పడుతున్నాయి. అతను చాలా కాలానికి కృష్ణప్రియ సమక్షంలో నవ్వుతున్నాడు.

'నేనేం చేయను మాష్టారూ,' అమాయకంగా అడిగింది.

'ఆలోచించు. ఒకరోజు కాదు. రెండు రోజులు కాదు పోనీ యేడాది. సమయం మించిపోతే మాత్రం విచారించీ లాభం వుండదు. నా కొడుక్కి తల్లివై నాకు భార్యవై యీ జీవిత కాలంలో అయినా కాస్త మనశ్శాంతిని ప్రసాదిస్తావేమో అవే నా అత్యాశ. నేను నీకు తగనా...'

'అది కాదు మాష్టారూ...'

'నీకు యెవరూ లేరు. రత్నాకరం, ఆచారి వీళ్లంతా నిన్ను వొంటరిగా బ్రతకనివ్వరు. పిన్ని సంగతి నేను అబద్ధం చెప్పలేదు. చెల్లిని చూశావు కదా.'


కృష్ణ తల వూపింది.

'పిన్ని సర్వనాశనం అయిపోవడానికీ, ఆవిడిని సంఘం వంచించేందుకు కారణం ఆడది వొంటరిదై పోవడం కాదంటావా'

యెక్కడో పిడుగు పడింది. కృష్ణప్రియ వులిక్కి పడింది. ఎదురుగా అద్దంలో ప్రతిబింబం తనని భయపెడుతోంది.

'నీకు యెవరూ లేరు', గోడలు చిల్లులు పడుతూ ఏదో అదృశ్య శక్తి గోల. అల విదిలించి వుత్తరాన్ని పదేపదే చదువుతోంది కృష్ణప్రియ.

కృష్ణప్రియకి 'నా' అనేవారు యెవరూ లేరు. 'నేను' అని బాసటగా నిలిచిన హేమలత మాటలు నిజమో అబద్ధమో



లిట్ క్విజ్ నెం. 39—18 క్లూలు

1. ఏదైనా మంచి ఉద్దేశం/ఆచారం సహితం జగత్తును భ్రష్టపరుస్తుంది అనే అంశం పట్ల కవితా కల్పనకాదు. కాని నిజంగా ఒక యదార్థ వివరణం.

2. శిక్షణ సన్యసంఘటిత జీవనం యొక్క మూల షరతులలో నొకటి.

3. దయ / సాహసం లేకుండా ఏ నైతికత వుండదు, ఏ ధర్మము వుండదు, ఏ ప్రేమ వుండదు

4. శంక నిజమైన జ్ఞానమును నష్టపరచును మరి అహంకారం అసత్యమైన విశ్వాసమును / సాహసమును కలిగించును

5 మానవ సమస్యలన్నీ ఆమూలంగా సాంస్కృతికం / నైతికం అయివుంటాయి

6 జగత్తు పిల్లాటలకు చాలా గొప్పగా పెరిగి పోయింది కనుక మనకు సాధ్యమైతే ఒక లక్షణ మాత్రమైనా మనం, మనలను మోసగింప/చిక్కులోబడ వేయజాలము, అట్లు చేయరాదుకూడ

7. దేశంయొక్క భాగ్యం / ఆర్థిక క్రమంతో ఎవరినీ జూద మాడనీయరాదు

8 శిక్షణ ధర్మంయొక్క మొదటి సూత్రం వినమ్రత మరియు ఆత్మసంయమం అయి వుండవలెను

9. ఒక సర్వసామాన్య వారసత్వహక్కు/భాష ఐక్యతకు ఒక బలవత్తరమైన శక్తియై వుంటుంది

10 మానవత్వం వినమ్రతగా నుండుటకు ఒకరు తనకు కలిగినది అన్యుల సేవతో వినియోగ పరచవలసి వుంటుంది

11 వైజ్ఞానికుల మరియు విద్వాంసుల సఫల సిద్ధి ఒక కొత్త సాంస్కృతిని మరియు కొత్త మానవత/నైతికతను సమర్పిస్తుంది

12. మానవుని విశిష్టత అతని ఆదర్శవాద బుద్ధి వాదత్వమును బట్టి వుంటుంది

13 భారతదేశం వంటి అభివృద్ధి బొందని దేశంలో నిశ్చిత ప్రాధాన్యతలో మరియు నిర్దిష్ట మరియు సహకార మూలాధారంతో యోజనలు నియమించుట ఆవశ్యకం/అవ్యవహారికం అగుచున్నది

14. సామాజిక నైతిక/సురక్ష మార్పులు సమయానుకూలంగా ఆవశ్యకతను బట్టి మారుతూ వుండే మార్పులు ఎడతెగక కొనసాగుతూనే వుంటాయని, అమాయకపు సామాన్య జనులకు విశద పడుట దుర్లభం.

15. సత్యం మరియు పుణ్యం శుద్ధత మూలాధారపు నైజగుణములు ! న్యాయం మరియు కృప మూలాధారపు సామాజిక గుణములు

16 రాజనీతి/లాభం ముఖ్య లక్ష్యం, అయి వుండేచోట అసలైన మానవతా విచారణ మరియు మూల్యం పుణ్యభూమిలో పరోక్షమున త్రోసివేయబడును.

17. వైజ్ఞానికాన్వేషణయందు వైషమ్యము లేక పక్షపా.../దురభిప్రాయముకు తావులేదు

18 ... మూఢవిశ్వాస / సంశయ తంత్రులతో చుట్టబడియున్నది

No. 39: 18 CLUES

1 That even a good Cause/Custom corrupts the world is no mere poetic fancy but a true statement of fact indeed.

2. Education is one of the basic conditions of Civilised / Organised life.

3 Without Compassion / Courage there is no morality no religion, no love.

4 Doubt destroys true perception, whereas pride produces false Confidence / Courage

5. All human problems are basically Cultural / Moral

6. The world has grown much too old for child's play, we cannot and ought not to Deceive / Involve ourselves a moment too long if we can help it

7. Nobody should be allowed to gamble with the country's Destiny / Economy.

8. The first points of Education / Religion must be humility and self-control

9 A common Heritage / Language can be a strong cementing force

10. To be Human / Humble is to utilise what one has in the service of others

11. The achievements of scientists and scholars will bring a new culture and a new Humanity / Morality.

12. Man's distinctiveness lies in his Idealism / Rationalism.

13. In an underdeveloped country such as India, planning with fixed priorities and on a basis of regulation and co-ordination becomes Imperative / Impractical

14. It is difficult to make the credulous simple folk understand that social Morality / Security is a continuous process of change varying according to the needs of the times

15 Truth and Piety Purity are fundamental personal virtues, justice and benevolence, fundamental social virtues

16. Where Politics / Profit is the primary consideration real human considerations and values are thrown into the background

17. In a scientific enquiry there is no room for Acerbity or Preference / Prejudice

18 The world is wrapped up in the coils of Superstition Suspicion

గమనిక పై క్లూలు భారతీయ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్‌క్విజ్ వీక్లీలో ప్రచురించబడును

మొగలి పొదలు

అర్థం కావడం లేదు. ఆ పిల్లి అన్న ప్రతి విషయం లీలగా కదులుతూంటే, కృష్ణ అంతరంగం ఘోర సంఘర్షణలో కొట్టుకుంటోంది.

'నీకు తెలీదు కృష్ణా. ఈ మగవాళ్లు అందరూ అంతే. నేనున్నానోయ్. నీకేం భయం అంటారు. నిజంగా చెప్పాలంటే ప్రపంచంలో మగవాళ్ల అంత వంచకులు మరెవరూ కనిపించరు నాకు. నువ్వు ఆడ పిల్లవు. వంటరి దానివి సాధ్యం అయి నంతవరకూ వాళ్ల దాహం తీర్చుకుని పీఛే ముడ్ లెఫ్ట్‌రైట్ అంటారు నా మాట నమ్ము. మనసు త్వరగా పడేసుకుంటే జీవితం పొడుగునా యేడ్చే ప్రమాదం వుంది'

'నన్నేం చేయమంటావు నువ్వు చెప్పు? పోనీ నీ దగ్గర యేదీ దాచలేదు అతని వ్యక్తిగత విషయాలు నాకు తెలిసినదంతా చెప్పేశాను.'

'ఒకమాట చెబుతాను నన్ను నమ్ముతావా.'

'చెప్పు. నీ కన్నా నాకు సన్నిహితులు యెవరూ లేరు. అందుకే నీ దగ్గర ఈ విషయాలన్నీ చెప్పి సలహా అడుగుతున్నాను.'

'అతన్నిగురించి నువ్వు విన్నచరిత్ర అబద్ధం'...

'హేమా,' కృష్ణప్రియ ఆశ్చర్యంలో తలమునకలు అవుతోంది ఎన్నోవేల పిడుగులు ఒకటొకటిగా పడుతున్నాయి కృష్ణప్రియ నెత్తిన 'నేను నమ్మలేను హేమా. ఆవిడకూడా వున్నాయి. యిదంతా అబద్ధం అవుతే మరి ఆవిడా, ఆ ఆస్తి..'

'పిచ్చి కృష్ణా! వార్ధక్యంలో వృద్ధుడికి తోచింది చేయడంలో ఆశ్చర్యంలేదు కానీ... అతను భార్యని చిత్రహింస పెట్టేవాడని అందరూ అనుకుంటూనే వుంటారు. ఆ పిల్లడిని బలవంతాన తల్లికి దూరంగా తీసుకు వచ్చేశాడు అండలేని స్త్రీ లగ చాట్లపాలు అయిపోవడం కన్నా ఆ దేవ దాసుని చేసుకోవడంలో రాజేశ్వరి తప్పేమీ చేయలేదంటాను'

'నువ్వు సమర్థిస్తున్నావా. ఆ డది బర్త వుండగా మరోపెళ్లి చేసుకోవడం యిదేం న్యాయం నేను హర్షించను'

లిట్ క్విజ్ నెం 37 పోటీకి ఒక్క ఆల్ కరెక్ట్ యెంట్రీ కూడా అందలేదు ఒక్క తప్పుతో పంపిన 9 మంది విజేతలు ఒక్కొక్కరు రూ 2.2`3/— పొందిరి మినిక్విజ్ "బి" నందు గెలుపొందిన 3 గురు విజేతలు ఒక్కొక్కరు రూ 600 మరియు రూ. 200 విలువ గల థర్మల్ జగ్ పొందిరి.

15 భాషలు 110 ఏజెంట్లు 200 పత్రికలలో ప్రకటనలు

LitQuiz No 39

Rs. 41,000

FIRST PRIZE Rs 21000 | RUNNERS-UP up to 4 errors Rs 10,000 | MiNiQuiZ (A) ALL CORRECTS ONLY Rs 2500 | CHARITY — Rs 1000

MiNiQuiZ (B) UP TO 2 ERRORS Rs 6,500 EVERY ALL CORRECT WILL GET A LATEST MODEL DOLPHINS BARREL TRANSISTOR

లిట్ క్విజ్ నెం. 36 బహుమతులన్నియు పంపబడినవి.

లిట్ క్విజ్ నెం. 39 అధికార ఎంట్రీ ఫారము

ఆఖరు ముగింపు తేదీ 2-10-68 బుధవారం

ADDRESS: LITQUIZ No 39 ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక : (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టి వేయండి. (2) ఒక కూపన్‌మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టి వేయండి (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M O రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 39, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

	1	Re. 1	2	Re. 1	3	Re. 1	4	Re. 1
1	CAUSE	CUSTOM	CAUSE	CUSTOM	CAUSE	CUSTOM	CAUSE	CUSTOM
2	CIVILISED	ORGANISED	CIVILISED	ORGANISED	CIVILISED	ORGANISED	CIVILISED	ORGANISED
3	COMPASSION	COURAGE	COMPASSION	COURAGE	COMPASSION	COURAGE	COMPASSION	COURAGE
4	CONFIDENCE	COURAGE	CONFIDENCE	COURAGE	CONFIDENCE	COURAGE	CONFIDENCE	COURAGE
5	CULTURAL	MORAL	CULTURAL	MORAL	CULTURAL	MORAL	CULTURAL	MORAL
6	DECEIVE	INVOLVE	DECEIVE	INVOLVE	DECEIVE	INVOLVE	DECEIVE	INVOLVE
7	DESTINY	ECONOMY	DESTINY	ECONOMY	DESTINY	ECONOMY	DESTINY	ECONOMY
8	EDUCATION	RELIGION	EDUCATION	RELIGION	EDUCATION	RELIGION	EDUCATION	RELIGION
9	HERITAGE	LANGUAGE	HERITAGE	LANGUAGE	HERITAGE	LANGUAGE	HERITAGE	LANGUAGE
10	HUMAN	HUMBLE	HUMAN	HUMBLE	HUMAN	HUMBLE	HUMAN	HUMBLE
11	HUMANITY	MORALITY	HUMANITY	MORALITY	HUMANITY	MORALITY	HUMANITY	MORALITY
12	IDEALISM	RATIONALISM	IDEALISM	RATIONALISM	IDEALISM	RATIONALISM	IDEALISM	RATIONALISM
13	IMPERATIVE	IMPRACTICAL	IMPERATIVE	IMPRACTICAL	IMPERATIVE	IMPRACTICAL	IMPERATIVE	IMPRACTICAL
14	MORALITY	SECURITY	MORALITY	SECURITY	MORALITY	SECURITY	MORALITY	SECURITY
15	PIETY	PURITY	PIETY	PURITY	PIETY	PURITY	PIETY	PURITY
16	POLITICS	PROFIT	POLITICS	PROFIT	POLITICS	PROFIT	POLITICS	PROFIT
17	PREFERENCE	PREJUDICE	PREFERENCE	PREJUDICE	PREFERENCE	PREJUDICE	PREFERENCE	PREJUDICE
18	SUPERSTITION	SUSPICION	SUPERSTITION	SUSPICION	SUPERSTITION	SUSPICION	SUPERSTITION	SUSPICION

SEND FIRST TWO COUPONS & ENTER MiNiQuiZ (A) FREE — No 39 — SEND FOUR COUPONS & ENTER BOTH MiNiQuiZ (A & B) FREE

6 clues FREE COUPON — MiniQuiZ (A)

CAUSE	CUSTOM
CIVILISED	ORGANISED
COMPASSION	COURAGE
CONFIDENCE	COURAGE
CULTURAL	MORAL
DECEIVE	INVOLVE

12 clues FREE COUPON — MiniQuiZ (B)

DESTINY	ECONOMY	IMPERATIVE	IMPRACTICAL
EDUCATION	RELIGION	MORALITY	SECURITY
HERITAGE	LANGUAGE	PIETY	PURITY
HUMAN	HUMBLE	POLITICS	PROFIT
HUMANITY	MORALITY	PREFERENCE	PREJUDICE
IDEALISM	RATIONALISM	SUPERSTITION	SUSPICION

39 (A-VP)

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరు గారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/-. ఈ పూర్తి ఎంట్రీ ఫారము (4 కూపనులు) ఫీజు రు. 4/-. M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రసీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం............

CAPITAL LETTERS

NAME ....

ADDRESS ....

....

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

ఆఖరు ముగింపు తేది· 2—10—68.
పొల్యూషన్ ఆంధ్రపత్రిక: 6-10-68

* పొల్యూషన్ వెంటనే పొందుటకు 10 పైసల స్టాంపు, స్వంత అడ్రసు గల కార్డును వెంటనే పంపవలెను.
* లిట్‌క్విజ్ వీక్లీ 8 సంచికలకు రు. 2/- పంపవలెను.

మొగలి పొదలు

'ఛస్' హేమలత కొట్టిపడేసింది. 'అవి పూర్వపు రోజులు. కాలం మారింది. మగవాళ్ల దౌర్జన్యాదులకు నలిగిపోయే ఆడదానికి యెక్కడో దొరక్కపోరు సహృదయులు అందుకే ఈ శ్రీనివాస్ దగ్గర కన్నా రాజేశ్వరి ఆ దేవదాసుదగ్గరే సుఖపడుతుంది'

'అయితే నువ్వింక పెళ్లే చేసుకోవా ?' కృష్ణప్రియ ఆశ్చర్యంగా అడిగింది.

హేమలత నెమ్మదిగా నవ్వి అంది: 'చేసుకునే పెళ్లి యిరవై దాటకుండా తలితండ్రుల చేతిమీదుగా జరిగిపోవాలి ముప్పైయేళ్లు ముద్దు ముద్దుగా మీదికి వస్తూంటే యిప్పుడా పెళ్లి? దీనికి యింక అర్థంలేదు మనం ఐహిక సుఖాలకి అతీతులం కాము అని మగవాళ్లు అనేకం అంటారు లొంగలేదని నిందవేసి ప్రపంచంలో పరువూ — ప్రతిష్ఠా లేకుండా చేస్తారు. నాన్నగారు వుండగా చాలా సంబంధాలు వచ్చాయి. కట్నం చాలక అందరూ వెనక్కి వెళ్ళిపోయారు. ఆడపిల్లలు నాలుగు గోడలమధ్య యేడుస్తూ కూర్చునేకాలం మారిపోయింది అందుకే వర్కింగ్ హాస్టల్లో వుంటున్నాను నాకు అసలు చింతలేదు'

'అయితే నువ్వుచెప్పింది...' కృష్ణమనసు క్షణం రెపరెప లాడింది.

హేమ నిశితంగా చూస్తూ 'చూడు కృష్ణా! ఆస్తిపాస్తులూ, అందం, చదువూ యిన్నివున్న శ్రీనివాస్ పైపై మెరుగులు చూసి నేను మోసపోను నీ యిష్టం నీ జీవితాన్ని ముళ్లల్లోకి నడిపించాలనుకుంటే నేనేమి అభ్యంతరం చెప్పను. నిన్ను అతనికి దూరంచేసి నేను అతని సన్నిధి కోరుకునే ప్రలోభంలో వున్నాననుకుంటే క్షమించు అతన్నేకాదు ఈ జన్మకి నేను ఎవరినీకూడా చేసుకోను

'మగవాడోయ్ అలను ఎన్నోమాటలు అంటాడు. అన్నీ నమ్మేయడం ముఖ్యంగా జీవితం విషయంలో అంత మంచిదికాదు కావాలంటే నేను పనిచేసే స్కూల్లో అతని గురించి వున్న అభిప్రాయాన్ని తెలుసుకో. నేను నీ స్నేహితురాలిని. పైగా ఆడదాన్ని, నిన్ను మోసం చేయాలనే వుద్దేశ్యం నాకు యెందుకు వుంటుంది వున్నా నువ్వు నన్ను నమ్మి నష్టపోయేది యేమీలేదు జీవితంలో అసలు నష్టపోయేది పురుషుడి సాంగత్యం లోనే నీ యిష్టం ఆలోచించు, బాగా ఆలోచించి ఒక నిర్ణయానికిరా ..నీకు ఓ తోడు కావాలనుకుంటే పెద్దల అనుమతి తీసుకో. నీకు యెవరూ లేరు అలాంటివాళ్లు ఇటువంటి సమయంలో నీకు నువ్వే తీర్చి దిద్దుకోవాలి నీకు అక్కగా, ఆప్తురాలిగా, నేను వున్నాను ఆపైన. నా అభిప్రాయం యిది' అంది

హేమలత ఒక్కతేకాదు. అతనికి సన్నిహితులైన మరి కొందరు పెద్దలుకూడా అతన్నిగూర్చి అదేమాట అన్నారు యేది నిజం? యేది అబద్ధం ?? కృష్ణప్రియ ఆలోచనలు చెదిరిపోయాయి. ఆడది ఒంటరిగా బ్రతికేందుకూ, నిర్భయంగా తిరిగేందుకూ కావలసినన్ని హాస్టల్స్, చక్కని సౌకర్యాలూ వున్నాయి. యెందుకు జీవితాన్ని కూల్చుకుంటావు?' హేమ యింకా అంటూనేవుంది కృష్ణ మెదడులో దూరి. కృష్ణ ఆలోచనలు అప్పటికప్పుడే తలలు యెత్తి మరోరకంగా చిందులు త్రొక్కు

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

తున్నాయి. శ్రీనివాస్ మోహంలో అమాయకత్వం వట్టి నటనేనా? అతను కుమిలి కుమిలి యేడవడానికి కారణమే లేదా...స్ప యేవిటో మగవాడు యేడిస్తే నమ్మకూడదని అంటారు నిజమేనేమో—

అసలు స్త్రీ జీవితం పునీతం అయేది సంతానంతోటే అంటారు అటువంటిది తను వుండగలదా?

'భలేదానివే కృష్ణా. పెళ్ళికాని ఆడదంటే నీకూ అటువంటి నీచమైన అభిప్రాయం వుంటుందనుకోలేదు. ఏం యెందుకు వుండలేరూ నిగ్రహంగా. హాస్టల్లో నూటికి తొంభై మందికి పెళ్ళిళ్ళు కాలేదు అంటే వాళ్ళంతా పతితలనేనా నీ వుద్దేశ్యం' హేమ కళ్ళు ఎరుపు రంగుకు మారిపోయాయి.

'భ! నేను అనేది నా విషయం' కృష్ణప్రియ కంగారుగా అంది.

'పిచ్చిపిల్లవి నువ్వు. అదో జీవితం. అక్కడ బానిసత్వం లేదు. మనకి బ్రతుకులో కావలసినంత స్వాతంత్ర్యం వుంది. అలాగని మనకి పరిధులు దాటే అవకాశం లేదు. తెల్లవారడం, సంధి పడటం మనం చేయవలసిన మహత్తర కార్యాలకు అసలు యిరవై నాలుగు గంటలు చాలవు ఆలోచిస్తే. చాలా బాగుంటుంది తెలుసా,' హేమలత చెప్పుకుపోతూనే వుంది.

కిటికీలోంచి జల్లులు వచ్చి మొహం మీద పడి తెప్పరిల్లింది. శ్రీనివాస్ ఉత్తరం యింకా చేతిలోనే వుంది. తను రాసిన ఉత్తరంతోబాటు అతని ఉత్తరం యేకం అవుతోంది.

అపురూప శిల్పాల కాలవాలమ్మా
విజయనగరపు శోభ నిరుపమానమ్మా
రత్నాలు ముత్యాలు రాసులుగ పోసి
విక్రయించిరి నాడు విజయనగరమున.

కృష్ణప్రియ చేతిలో పుస్తకం గాలికి రెపరెప లాడుతోంది. వర్షపు చినుకులతో పూర్తిగా తడిసి ముద్ద అయిపోతోంది. ఆ పాట శ్రీనివాస్ నోట్లోంచి అమృత ధారలా, వెల్లువలా, సముద్ర ఘోషలా వస్తూ ప్రకృతిలో కలిసిపోతోంది. ఆ పాట అంటే కృష్ణప్రియకి పంచప్రాణాలు. ఉయ్యాలా గొలుసులు చప్పుడు లయగా మ్రోగుతున్నాయి.

అల్లదే కృష్ణమ్మ చల్లనౌతల్లి
పొంగిపొరలుచునుండె నింగిపై కెగసి
పరిగెత్తుచున్నదీ భాగ్యాలరాశి
గోదావరీమాత కొండలను గడచి
తూగుటుయ్యాలలో వూగు 'పాపాయీ
వూగుచూ కథలన్ని వూకొట్ట వోయీ.

'వూ' 'వుహు' లతో కృష్ణప్రియ మనస్సు పెండ్యులంలా వూగుతోంది. కాగితం పుస్తకం తడుస్తూనే వున్నాయి.

పరుగులు పెట్టే కృష్ణ మనసుని బలవంతంగా కళ్లెం వేసి అదుపులోకి తెచ్చుకుంది.

యెవరో అదృష్టవంతుడైన కవి అందాలుగా పేర్చిన సాహిత్యానికి సంగీతం మరెవరో సమకూరుస్తే కంచు కంఠంతో శ్రీనివాస్ పాడుతున్నాడు, వీధిల్లోకి, వాడల్లోకి ఆ మాధుర్యాన్ని పంపేస్తూ.

కృష్ణప్రియ అడుగులు వెనక్కి పడా

అని అనుకోవడం లేదు. అతని పాట ఆగడం లేదు. బయట గేటు పక్కన చిన్న కుటీరం లాంటి యింట్లో నౌఖరు కృష్ణ దాసు కునికి పాట్లు పడుతున్నాడు. అతన్ని లేపి అంది కృష్ణప్రియ: చూడు కృష్ణ దాసూ! ఈ వుత్తరం అయ్యగారికి యిచ్చేయి.'

'అమ్మా' వాడు వులిక్కి పడ్డాడు తెప్పరిల్లి. 'మీరు యింక రారామ్మ? అయ్యగారు మీమీద......'

'అన్నీ తెలుసు కృష్ణదాసూ. నేను వెడుతున్నాను. నా దగ్గర యేమీలేదు నీకు యివ్వాలన్నా.'

'అదేమిటమ్మా ఒక్కసారి ఆయనతో చెప్పి వెళ్లండి.'

'వుహుఁ నేను వెళ్లను. అక్కడికి వెళ్ళానంటే మళ్లీ బయటికి రానివ్వరు,' మాటలు పూర్తి చేస్తూంటే కృష్ణ ప్రియ కళ్లల్లో నీళ్లు ధారాపాతంగా కురుస్తున్నాయి. గేటు చప్పుడు అవుతూ 'కీ'చుమంది. కృష్ణదాసు పరుగులు పెట్టాడు శ్రీనివాస్ యింటివైపు.

కృష్ణప్రియ తలదించుకుని వడివడిగా ముందుకు నడుస్తోంది కటిక చీకట్లో, గాఢాంధకారంలో. ఘోరున కురిసే వర్షంలో.

(అయిపోయింది) ●

[ఈ నవలలోని పాత్రలూ, పాత్ర ధారులూ కేవలం కల్పించినవి. ఎవరినీ ఉద్దేశించి రాయలేదనీ, వీలుకోసం ఆర్య సమాజాన్ని ఉపయోగించుకోవడం జరిగిందని, ఆదర్శాలకి మారుపేరైన ఆర్య సమాజానికి నా కృతజ్ఞత తెలుపుకుంటూ మనవి చేసుకుంటున్నాను.

—రచయిత్రి]

అంకితం:

ఉన్నాడో లేడో అనే భ్రమలో అల్లకల్లోలం అయిపోయిన మనసుతో శూన్యంలోకి చూస్తూంటె, 'నేనెక్కడికి వెడతాను పిచ్చిదానా' వున్నాను. యిక్కడ ఈ 'కొండల మీద' అంటున్నట్లే వుంది.

శ్రీ వేంకటేశ్వరస్వామికి
భక్తితో
—గంటి వెంకటరమణ.

మీరు పుట్టిన ఇంగ్లీషు తేదీని అనుసరించి మీ స్వభావం? మీ మిత్రులు?

మీనం

ఇది రాసులలో ఆఖరుది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీ మొదలు మార్చి 21 వ తేదీ వరకు సాయనసూర్యుడు మీనరాశి యందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను పుట్టినవారు మీనరాశి యందు జన్మించినవారుగా పరిగణింప బడుతున్నారు. ఏ సంవత్సరంలోనైనా సరే యీ తేదీల మధ్యను జన్మించినవారికి మీనరాశి ఫలితాలే వర్తిస్తాయి. దీనికి జననకాలంతోగాని, జన్మ నక్షత్రంతోగాని నిమిత్తంలేదు.

రాశి ప్రారంభంలో అనగా ఫిబ్రవరి 20—23 తేదీల మధ్యను జన్మించినవారి మీద అంతకుముందు ఉన్న కుంభరాశి ప్రభావం కూడా ఉంటుంది అలాగే రాశి ఆఖరున అనగా మార్చి 18—21 తేదీల మధ్యను జన్మించినవారి మీద రాబోయే మేషరాశి ప్రభావం కూడా ఉంటుంది

ఒకదాని తోక వైపు, మరొక దాని ముఖము కలిగిన రెండు చేపలు మీనరాశిగా పరిగణింప బడుతున్నాయి ఇది ద్విస్వభావ రాశి జలానికి సంబంధించిన రాసులలో యిది మూడవది దేవగురువైన బృహస్పతి యీరాశికి అధిపతి

ఈ రాశియందు జన్మించినవారు పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తిస్తూ తమ పనులను నెరవేర్చుకొంటారు. వీరు చాలా సున్నితమైన మనస్సు కలవారు కావడం వలన ఇతరుల వ్యవహారంలోను సాధారణంగా మితిమీరి ప్రవర్తించరు.

ప్రతి పనిలోను వీరు ప్రతిఫలాన్ని కోరుతుంటారు. చాలా విషయాల్లో వీరికి పరస్పర విరుద్ధాభిప్రాయాలు ఉంటాయి. అందుచేత ఒక్కొక్కప్పుడు వీరి అభిప్రాయం యేమిటో, యితరులకే కాకుండా వీరికి తెలియని పరిస్థితి కూడా యేర్పడుతుంది

అన్నివ్యవహారాలు క్రమబద్ధంగా జరగాలని వీరు కోరుతుంటారు వీరి జీవితంలో ఆకస్మికంగా మార్పులు వస్తే, వీరు తొట్రుపాటు పడి చేజిక్కిన అవకాశాలను కూడా కోల్పోయే ప్రమాదం ఉంది

సమాజంలో వీరికి గౌరవస్థానం లభిస్తుంది. అపరిచితులకు కూడా వీరి మాట మీద విశ్వాసం ఉంటుంది వీరికి యితరుల మీద దయా, అభిమానం ఉంటాయి ఏ పనిలోనైనా సరే లోపం యెక్కడ ఉందో వీరు సులభంగా గ్రహించగలరు

ప్రతి విషయంలోను వీరికి తమ స్వంత ఆలోచనలు ఉంటాయి కాని తమ ఆలోచనలను అనుసరించి జరపడానికి కావలసిన దృఢనిశ్చయం లోపిస్తుంది. వీరికి కార్యదక్షులు అయిన మిత్రులు లభిస్తే యుద్ధరకూ ప్రయోజనం ఉంటుంది.

వీరు అందరితోను కలసిమెలసి ఉంటారు. కాని తాము మిగిలిన వారికంటే గొప్పవారమనే భావం వీరి మనస్సులో యెప్పుడూ ఉంటుంది. అయినా వీరు నాయకత్వం కోసం ప్రాకులాడరు.

వీరు తరుచుగా మానసికంగా యేకాంతాన్ని పొందుతుంటారు. వీరు ఒకసారి నిరాశకు లొంగిపోతే జీవితంలో అభివృద్ధిని సాధించడం చాలా కష్టం. మొత్తంమీద వీరు సమాజంలో స్నేహపాత్రులు.

ద్రేక్కాణ ఫలం

మీనరాశిలో మొదటి ద్రేక్కాణానికి (ఫిబ్రవరి 20 మొదలు మార్చి 1) శని అధిపతి ఈ సమయంలో పుట్టినవారు జీవితంలో చాలా ఒడుదుడుకులను యెదుర్కోవలసి వస్తుంది. వీరు నిజాయితీగా వ్యవహరించడంవలన మిత్రులే వీరిని వ్యతిరేకిస్తారు. కుటుంబ సంబంధమైన చికాకులకు గురి కాగలరు వీరి ఆత్మశక్తియే యిబ్బందుల నుండి వీరిని తప్పించగలదు. బాల్యంలో ప్రమాదాలకు గురి కావచ్చును. పట్టుదల అధికంగా ఉంటుంది వైద్యం, వ్యవసాయం, ప్రభుత్వోద్యోగం వీనిలో రాణించగలరు

రెండవ ద్రేక్కాణానికి (మార్చి 2 మొదలు 11) గురుడు అధిపతి ఈ సమయంలో పుట్టినవారు జీవితంలో విజయాన్ని సులభంగా సాధించగలరు స్నేహితుల ద్వారా సంఘంలో గౌరవాన్ని పొందగలరు. అందరి యెడలా దయతో వ్యవహరిస్తారు ఒక్కొక్కసారి మొండి పట్టుదలతో వ్యవహరించడం వలన యిబ్బందులకు గురి కాగలరు. వీరికి వ్యవహారజ్ఞానం అధికంగా ఉంటుంది. వీరితో ముఖపరిచయం లేనివారు కూడా వీరిని గౌరవిస్తారు పరిశోధన, ఉపాధ్యాయ వృత్తి, న్యాయశాస్త్రం వీనిలో రాణిస్తారు.

మూడవ ద్రేక్కాణానికి (మార్చి 12 మొదలు 21) కుజుడు అధిపతి ఈ సమయంలో పుట్టినవారు చిన్నపనులకు కూడా పెద్ద ప్రయత్నాలు చేయవలసి వస్తుంది వీరు ఉద్రేకానికి లొంగిపోతుంటారు. కొంతమంది వ్యక్తులు వీరికి మిత్రులుగా నటిస్తూనే మోసం చేస్తుంటారు. వీరు దూరప్రయాణాలు చేసి కార్యసాధన చేయగలరు. వీరు మాట పట్టుదలలకు లొంగిపోవడం వలన జీవితంలో కొన్ని అవకాశాలను కోల్పోతారు కుటుంబ వ్యవహారాలు బాగా వుండవు. వైద్యశాఖ సేవ, ప్రభుత్వోద్యోగం వీనిలో రాణిస్తారు.

సూచన—మొదట చెప్పబడిన రాశిఫలితానికి తరువాత చెప్పబడిన ద్రేక్కాణ ఫలితానికి తేడా ఉన్నప్పుడు ద్రేక్కాణ ఫలితాన్నే గమనించాలి. ద్రేక్కాణ ఫలితం సరిగ్గా సరిపోతున్నట్లు చాలా మంది అభిప్రాయం.

మీనరాశియందు జన్మించిన భర్తతో వ్యవహరించడం యెలా?

ప్రతి వ్యవహారమూ తాము అనుకొన్నట్లుగానే జరగాలని వీరు కోరుతుంటారు. అందుచేత వీరి వ్యవహారాలలో జోక్యం చేసికోవడం మంచిదికాదు. వీరిని పొగడడం ద్వారా వీరిచేత యెటువంటి పనినైనా చేయించవచ్చును. వీరు అప్పుడప్పుడు నిరాశకు లొంగిపోతుంటారు కాబట్టి అటువంటి సమయంలో వీరికి ఉత్సాహాన్ని కలిగించడం అవసరం. చిన్న చిన్న విషయాలకు కూడా వీరికి తరుచుగా కోపం వస్తుంది కాబట్టి వీరి కోపాన్ని గురించి అంతగా పట్టించుకొనకూడదు. తరువాత వారే పశ్చాత్తాపాన్ని పొందుతారు వీరికి విలాసయాత్రల మీద సరదా ఉంటుంది.

మీనరాశియందు జన్మించిన భార్యతో వ్యవహరించడం యెలాగ?

ఈమెకు సంబంధించిన వ్యవహారాల్లో భర్త జోక్యం చేసికోకూడదు అటువంటి జోక్యం వలన యీమె ఆత్మవిశ్వాసం తగ్గిపోతుంది ఈమెకు ఆవేశం అధికంగా ఉంటుంది కుటుంబ సమస్యల్లో యీమె సలహాను తీసికోవడం మంచిది దాని వలన యీమె చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తుంది అప్పుడప్పుడు యీమె దుబారా చేస్తుంది కాని దాన్ని ఆమెయే వెంటనే గుర్తించి తరువాత జాగ్రత్త పడుతుంది. బహుమతుల ద్వారా యీమెకు సంతృప్తిని కలిగించవచ్చును. ప్రయాణాలమీద యీమెకు కుతూహలం ఉంటుంది

మీనరాశియందు జన్మించినవారికి మిత్రులు ఎవరు?

మీనరాశి యందు జన్మించిన మిత్రులును వీరును ఒకే స్వభావాన్ని కలిగి ఉంటారు కాబట్టి వీరి స్నేహం చాలా కాలం ఉంటుంది వీరి మధ్య యేవిధమైన భేదాభిప్రాయాలు ఉండకపోవచ్చును. కాని ఒకరు చెప్పిన దానిని యింకొకరు వెంటనే అంగీకరించడం వలన వీరి మైత్రి ఉత్సాహకరంగా ఉండదు

మీనరాశి యందు జన్మించినవారికి మేషరాశి (మార్చి 22— ఏప్రిల్ 20) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వీరి మధ్య


మీరుపుట్టిన ఇంగ్లీషు...

ఆకర్షణ బలంగా ఉంటుంది కాబట్టి వీరి మైత్రి చాలాకాలం ఉంటుంది. వీరు యే విషయంలోను యేకాభిప్రాయానికి రాలేరు కాని అది వీరి మైత్రికి భంగాన్ని కలిగించదు. వీరి మైత్రిలో మేషరాశి వారిదే పైచెయ్యిగా ఉంటుంది. కాని వారు మితి మీరి ప్రవర్తిస్తే అత్యవసర పరిస్థితిలో మీన రాశివారు మేషరాశి వారిని వదలి వేసే ప్రమాదం ఉంది. మేషరాశి వారు కొంచెం నిగ్రహంతో ప్రవర్తిస్తే వీరి మైత్రి ప్రయోజనకరంగా ఉంటుంది.

మీనరాశి యందు జన్మించినవారికి, వృషభ రాశి (ఏప్రిల్ 21— మే 21) యందు జన్మించిన వారికి మైత్రి ధృడంగా ఉంటుంది. మీనరాశి వారు వృషభరాశి వారి యెడల గౌరవంతో వ్యవహరిస్తారు. వృషభరాశివారు మీనరాశివారు యెడల అభిమానం చూపిస్తారు. వీరిలో యెవరూ మితి మీరి ప్రవర్తించరు కాబట్టి వీరి మైత్రికి భంగం కలగదు. వీరి మైత్రివల్ల యిరువురకూ ప్రయోజనం సమానంగా ఉంటుంది. తమ మధ్యను మూడవవారి జోక్యాన్ని వీరు సహించకూడదు.

మీనరాశి యందు జన్మించిన వారికి, మిధున రాశి (మే 22— జూన్ 21) యందు జన్మించిన వారికి సాధారణమైన మైత్రి ఉంటుంది. వీరి యిద్దరి మధ్యను అభిమానం సామాన్యంగా ఉంటుంది కాని ఒకరి వల్ల యింకొకరు ప్రయోజనాన్ని కోరుతుంటారు. మీనరాశివారు పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తిస్తుంటారు అది మిధునరాశి వారికి నచ్చదు కాని దీనివల్ల వీరి మైత్రికి భంగం కలగదు. వ్యాపారం మొదలైన వాటిలో వీరి కలయిక చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

మీనరాశి యందు జన్మించినవారికి కర్కాటక రాశి (జూన్ 22— జూలై 22) యందు జన్మించిన వారికి సహజమైన మైత్రి ఉంటుంది. వీరి స్వభావాల్లో పోలికలు ఉన్నా, ఆచరణలో భేదం ఉంటుంది. వీరు యిద్దరూ సున్నితమైన మనస్సు కలవారే కాబట్టి వీరి మైత్రికి సాధారణంగా భంగం కలగదు. వీరి మైత్రి కేవలం మైత్రిగానే ఉంటుంది కాని దానివల్ల ప్రయోజనం అంతగా ఉండకపోవచ్చును. బలవత్తరమైన కారణం వలన వీరు విడిపోయినా, వీరి మధ్యను ఉండే అభిమానానికి కొరత ఉండదు. వీరి స్నేహం వలన ఒక్కొక్కప్పుడు మూడవ వ్యక్తికి ఉపయోగం ఉంటుంది.



మీనరాశి యందు జన్మించినవారికి, సింహరాశి (జూలై 23— ఆగస్టు 22) యందు జన్మించిన వారికి మైత్రి చాలా అరుదుగా ఉంటుంది. వీరి స్వభావాల్లో చాలా భేదం ఉంటుంది కాని ఒక్కొక్కప్పుడు ఆ భేదమే వీరి మధ్యను ఆకర్షణను కలిగించవచ్చును. మీనరాశివారు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించగలరు కాబట్టి సింహరాశి వారితో తమకు భేదాభిప్రాయాలు ఉన్నా, వాటిని పైకి కన్పించనీయరు. వీరు యెక్కువ సన్నిహితంగా ఉండడం కంటే దూరంగా ఉండడం వల్లనే యిద్దరకూ ప్రయోజనం ఉంటుంది.

మీనరాశి యందు జన్మించినవారికి, కన్యారాశి (ఆగస్టు 23— సెప్టెంబరు 22) యందు జన్మించిన వారికి మైత్రి సాధారణంగా ఉంటుంది వీరు యిద్దరూ కూడా పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించేవారే. ఒకరి వల్ల మరొకరు ప్రయోజనాన్ని కోరుతుంటారు. ఒకరివల్ల మరొకరికి ఉపయోగం లేదని తేలిన యెడల వీరి మైత్రికి భంగం కలగవచ్చును. మొత్తంమీద వీరి మైత్రి అంతంత మాత్రంగానే ఉండవచ్చును. వ్యాపారంలో వీరి మైత్రి లాభదాయకంగా ఉంటుంది.

మీనరాశి యందు జన్మించినవారికి, తులారాశి (సెప్టెంబరు 23— అక్టోబరు 22) యందు జన్మించిన వారికి మైత్రి అరుదుగా ఉంటుంది. వీరి స్వభావాల్లో చాలాభేదం ఉంటుంది కాని ఆభేదమే ఒక్కొక్కప్పుడు వీరి మధ్యను ఆకర్షణను కలిగించవచ్చును. తులారాశివారు యెప్పుడూ ఆలోచనలో మునిగి ఉండడం మీనరాశివారికి సహించదు. మీనరాశివారు ప్రతివిషయంలోను ప్రతిఫలాన్ని కోరుతుంటారు. అది తులారాశి వారికి సహించదు. బలవత్తరమైన కారణాల వలన వీరు సన్నిహితులు అయినా, వీరి మైత్రి హృదయపూర్వకంగా ఉండదు.

మీనరాశి యందు జన్మించిన వారికి, వృశ్చిక రాశి (అక్టోబరు 23— నవంబరు 21) యందు జన్మించిన వారికి మైత్రి బాగా ఉంటుంది. వీరి అభిప్రాయాల్లో పోలికలు చాలా ఉంటాయి కాని ఆచరణలో చాలా భేదం ఉంటుంది. మీనరాశి వారు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తుంటారు. అది వృశ్చికరాశి వారికి సరిపడదు. వృశ్చికరాశి వారి తీవ్ర స్వభావం మీనరాశివారికి నచ్చదు అయినా ఒకరి యెడల మరొకరు చాలా గౌరవాన్ని చూపిస్తారు. వృశ్చికరాశి వారు కొంచెం నిదానంగా వ్యవహరిస్తే వీరి మైత్రి ఆదర్శప్రాయంగా ఉంటుంది.

మీనరాశి యందు జన్మించినవారికి ధనూరాశి (నవంబరు 22— డిశంబరు 21) యందు జన్మించిన వారికి మైత్రి చిత్రంగా ఉంటుంది. వీరు ఒకరినొకరు తరుచుగా విమర్శిస్తుంటారు కాని సమయానికి వీరు యేకం కాగలరు. మీనరాశివారు ప్రతి వ్యవహారంలోను ప్రయోజనాన్ని కోరుతుంటారు. అది ధనూరాశి వారికి నచ్చదు. ధనూరాశివారి సాహస స్వభావం మీనరాశి వారికి సరిపడదు. మీనరాశి వారు నిదానంతో వ్యవహరిస్తే వీరి మైత్రి ప్రయోజనకరంగా ఉంటుంది. కారణాంతరాల వలన వీరు విడిపోయినా, ఒకరి మీద ఒకరికి అభిమానం ఉంటుంది.

మీనరాశి యందు జన్మించిన వారికి, మకర రాశి (డిశంబరు 22— జనవరి 20) యందు జన్మించిన వారికి మైత్రి సాధారణంగా ఉంటుంది. వీరు యిద్దరూ ప్రతి పనిలోను ప్రతిఫలాన్ని కోరేవారే కాని మీనరాశివారు సున్నితమైన మనస్సు కలవారు. మకరరాశివారు అప్పుడప్పుడు దుడుకుగా వ్యవహరిస్తుంటారు. అందుచేత వీరి మధ్యను అప్పుడప్పుడు స్వల్ప భేదాభిప్రాయాలు వస్తుంటాయి. మకరరాశి వారు కొంచెం నిదానంగా వ్యవహరిస్తే వీరి మైత్రి ఉభయ ప్రయోజనకరంగా ఉంటుంది. వీరి మధ్యను మూడవ వారి జోక్యాన్ని సహించకూడదు.

మీనరాశి యందు జన్మించిన వారికి కుంభరాశి (జనవరి 21— ఫిబ్రవరి 19) యందు జన్మించిన వారికి స్నేహం చిత్రంగా ఉంటుంది. వీరు యిద్దరూ యే విషయంలోను యేకాభిప్రాయానికి రాలేరు. కాని అవసరం వచ్చినప్పుడు వీరు యేకం కాగలరు. కుంభరాశి వారి ఉదారస్వభావాన్ని మీనరాశివారు దుర్వినియోగం చేయకూడదు. మీనరాశివారు తరుచుగా తమ అభిప్రాయాలను మార్చుకొంటుంటారు. అది కుంభరాశి వారికి నచ్చదు. మీనరాశివారు చిత్తశుద్ధితో ప్రవర్తిస్తే వీరి మైత్రి బాగా ఉంటుంది. వీరి మధ్యను మూడవవారి జోక్యాన్ని సహించకూడదు.

ఆరోగ్యం వగైరా

ఆరోగ్యం బాగా ఉంటుంది. శారీరక బలం కంటే మానసిక బలం అధికంగా ఉంటుంది. వీరు ఆహార విహారాల్లో 'అతి'గా ఉండడం వలన అనారోగ్యం చేస్తుంది. పాదాలకు సంబంధించిన అనారోగ్యం చేస్తుంది.

వీరికి అదృష్టాన్ని కలిగించేవి

రంగు-- పసుపు రంగు, గోధుమరంగు, లేత పచ్చరంగు కూడా మంచిదని కొందరి అభిప్రాయం.

ధరించవలసినవి— ధూమ్రవరము గల మణి (Amethyst)

సంఖ్యలు— 3, 12, 21, 30, 39, 48, 57 వగైరా.

వారాలు—గురువారం.

నెలలు—ఫిబ్రవరి 20 మొదలు మార్చి 21
జూన్ 22 మొదలు జూలై 22
అక్టోబరు 23 మొదలు నవంబరు 21

సంవత్సరాలు (వయస్సు)— 3, 12, 21, 30, 39, 48, 57, 66 వగైరా.

(అయిపోయింది)

సినిమా

ఆ రోజు ఆదివారం; వడపళిని గుడి కెళ్లి స్వామి దర్శనం చేసుకున్న నా కాళ్లు ప్రక్కనే వున్న విజయ వీనస్ స్టుడియోలోకి లాగాయి. లోపలికెళ్లగానే రికార్డింగ్ థియేటరు నుండి మధురాతి మధురమయిన గానం నా హృదయాన్ని పులకించింది. పాడేదెవరు అని తెల్సుకోవా లనే ఆదుర్దా యెక్కువైంది. లోపలికెళ్లి మైకు ముందు నిలబడ్డ జమునను చూచి విభ్రాంత పోయాను. అతిశయోక్తి కాదు గానీ—జమున కమ్మగా పాడింది. గొంతులో మాధుర్యం, పాడడంలో లాలిత్యం, శ్రీరావ్ కూర్చిన సంగీతానికి బలాన్నిచ్చింది. ఈమె పరిశ్రమకు వచ్చి విభిన్న పాత్ర పోషణ ద్వారా మన అభిమాన కథానాయిక అయింది— యిక ముందు మన అభిమాన గాయకి కూడ కాగలదు అని 'పెళ్లిరోజు' చూస్తే మీరే నా మాటకు వోటు వేస్తారు. ఈమె పాడిన పాటను రాజశ్రీ వ్రాసాడు. ఆమెతో పి. బి. శ్రీనివాస్ వాయిస్ కలిపాడు.

'పెళ్లివారమండీ మగపెళ్లివారమండీ
మా బాధ వినేదెవరండీ
ఉడికీ ఉడకని వడ్డనలు
చాలీ చాలని కట్నాలు' అంటూ

జమున ప్రారంభిస్తుంది. దానికి బదులుగా

'పెళ్లివారమండీ, ఆడపెళ్లి వారమండీ
మా పాట్లు వినే దెవరండీ
అడిగిన రొక్కం కక్కాలి
అడుగుల మడుగులు ఒత్తాలి' అంటూ

హరనాథ్ (పి. బి. ఎస్. వాయిస్) అందుకుంటాడు. నేడు ఆచారంలో వున్న పెళ్లిళ్ల పట్టింపులు, పంతాలు, కట్నాలు, కానుకలు యెలా విజృంభించి సంఘాన్ని కలుషితం చేస్తున్నాయో యీ పాట మీకు తెల్పుతుంది. అక్టోబరు మొదటి వారంలో మీ కళ్లముందు 'పెళ్లిరోజు' చిత్రాన్ని వుంచే బాధ్యతను శ్రీ అత్యం సోమశేఖర రావు తీసుకున్నారు. మానాపురం దర్శకత్వంలో నిర్మితమయిన యీ చిత్రంలోని ముఖ్య పాత్రలను జమున, హరనాథ్, పద్మనాభం, గీతాంజలి, రేలంగి నాగరాజ రావు పోషించారు. చిత్రం యొక్క సాంకేతిక శాఖలను శ్రీయుతులు అన్నయ్య (కెమెరా), రాజేంద్రకుమార్ (కళ), హరి నారాయణ (కూర్పు), శ్రీరావ్ (సంగీతం) నిర్వహించారు.

ఊహా జగత్తులో సుందర స్వప్నం

మంత్రి కుమారుడు రామకృష్ణ, పూల పిల్ల విజయలలితను గాఢంగా ప్రేమిస్తాడు. ఆమెను విడచి ఒక్క క్షణం అయినా వుండలేడు. రామకృష్ణను తలచి తలచి వలపు తలపుల్లో మునిగి తేలుతూ వుంటుంది విజయలలిత. ఒక వెన్నెలరాత్రి ప్రేమికులు యిద్దరూ కల్సుకుంటారు. విరహాగ్నితో విహరించే వారి మనస్సుకు వెన్నెలకాంతి చల్లదనాన్ని యేర్పరిచింది. ఇద్దరి తనువులూ యేకమయ్యాయి. ఒకరి వాడిలో మరొకరు తలదాచుకుంటూ ఊహా జగత్తును నిర్మించుకుని సుందర స్వప్నాల్లో స్వర్గ సుఖాల్ని అనుభవిస్తూ మనస్సులోని కోరికల్ని పాట ద్వారా వికసింప చేసారు. ఏమిటా పాట? ఎవరు వ్రాసారు? ఎవరు పాడారు? అని మీకు చెప్పాల్సిన బాధ్యత నా పై వుందిగా.

'వో జవరాల నా సుమబాల
మదిలో మ్రోగిన మంజుల వీణ
వో నెలరాజ, వెన్నెలరాజ
ఎదలో దాగిన వో వలరాజా'—యిదీ

పాట. ఈ పాటను వ్రాసింది విజయరత్నం అనే యువరచయిత. ఈ చక్కటి పాటకు కోదండపాణి కమ్మటి సంగీతం విన్పించారు; సుమధుర సంగీతానికి జానకి, బాలసుబ్రహ్మణ్యంలు తమ కంఠస్వరంతో అమృతగానం చేసారు. ఈ సన్నివేశం పి. ఎస్. ఆర్. పిక్చర్సు 'పేదరాశి పెద్దమ్మ' చిత్రంలో కన్పించి మీ మనస్సుల్లో తియ్యటి వూహల్ని యేర్పరుస్తుంది. శ్రీ గిడుతూరి సూర్యం సలహాలకు హెచ్. ఎస్. వేణు తన ఛాయాగ్రహణ ప్రతిభను చూపెట్టి యే కోణం నుండి చూచినా చిత్రం కన్నుల పండువుగా వుండేట్లు సహకరిస్తున్నారు. శ్రీ నాగేశ్వరరావు భారీ సెట్లను తక్కువ వ్యవధిలో యెక్కువ అందంగా వుండే విధంగా నిర్మిస్తూ నిర్మాత వేసుకున్న షెడ్యూలు సక్రమంగా జరిగేందుకు తోడ్పడుతున్నారు. చిత్రంలో నాయకీ నాయకులుగా కృష్ణకుమారి, కాంతారావులు నటించే యీ జానపదంలో చిల్లర భావనారాయణరావు కలం బలం కొత్త పుంతల్ని తొక్కింది. ఈ చిత్రాన్ని డిసెంబరుకు విడుదల చేసి శ్రీ ఎన్. టి. రామారావు నాయకుడిగ, శ్రీ విఠలాచార్య నిర్దేశకుడిగా బ్రహ్మాండమయిన చిత్రాన్ని నిర్మించడానికి నిర్ణయించినట్లు నిర్మాత శ్రీ పింజల సుబ్బారావు వెల్లడించారు.

మనసులోని మాట?

ఎన్. టి. ఆర్. లారీ డ్రైవర్; మాటకు కట్టు బడే మనస్తత్వం యితనిది;



'పెళ్లి రోజు'లో జమున, హరనాథ్.

కుటుంబ భారాన్నంతా తనపై వేసుకుంటాడు, దయ, దాక్షిణ్యాలకు ప్రతిరూపం రామారావు కర్తవ్యాన్ని మరచి పోయిన ప్రభాకరరెడ్డిని సరిదిద్దించి మంచి దోవకు తెచ్చేందుకు ప్రయత్నిస్తాడు. అందుకే ఉన్నయ్యచేసిన బాకీ, పదివేల రూపాయలను తాను తీరుస్తానంటాడు. ఎన్. టి. ఆర్ మాటలపై రేలంగికి అనుమానం కల్గుతుంది; మనస్సులోని మాటను ముఖాన అనేస్తాడు. రామారావు అన్న మాటలేమిటి? దానికి రేలంగి సమాధానం యేమిటి?

ఎన్. టి. ఆర్: ఆ పదివేల రూపాయల్ని నేను తీరుస్తాను.

రేలంగి: నీవు ఒక లారీ డ్రైవరువు.

సినిమా

నీ వేలా యింతపెద్ద బాకీని తీరుస్తావయ్యా.

ప్రక్కనేవున్న పద్మనాభం తనకు తోచిన మాటల్ని విసుర్తాడు.

పద్మనాభం: దోపిడిచేసి యిస్తాడులే.

వీళ్ల సంభాషణ జరిగేప్పుడు ప్రభాకరరెడ్డి పెల్లంకొట్టినరాయిలాగా అక్కడ నిలబడి వుంటాడు. ఆడినమాట ప్రకారం ఎన్. టి. ఆర్. బాకీ తీరుస్తాడా లేక బు[illegible] యిస్తాడా అనేదానికి సమాధానం 'నిండు సంసారం' చిత్రం వస్తే మీకే తెలుస్తుంది. ప్రతి సంసారంలో జరిగే సుఖ, దుఃఖాలను అతి సహజంగా చిత్రించడానికి శ్రీ సి.ఎస్. రావ్ తన అనుభవ సారాన్నంతా వినియో-



శ్రీరామకథ'లో జయలలిత.

గించి 'నిండు సంసారం' తెలుగువారి మనస్సుల్లో కలకాలం నిలిచేవిధంగా చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రకథ సామాన్యులకే గాక విజ్ఞానులకు కూడ నచ్చే విధంగా చిత్రకథ తయారైంది. శ్రీ గంగాధరరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి రచన సినిశెట్టి, ఛాయాగ్రహణం సత్యనారాయణ, సంగీతం వేణు, కళ మారన్న నృత్యం చిన్ని — సంపత్, కూర్పు వీరప్ప నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో రామారావు చెల్లెలి పాత్రను ఒక కొత్త అమ్మాయి ధరిస్తుంది. తొలి అవకాశం శ్రీ సి. ఎస్. రావ్‌లాంటి పెద్ద దర్శకుని వద్ద రావడం యీ అమ్మాయికి చక్కటి భవిష్యత్తును యేర్పరచ గలదనే నమ్మకం రష్ చూడడంతో తేలింది. చిత్రంయొక్క ముఖ్య పాత్రలను రామారావు, కృష్ణకుమారి, పద్మనాభం, రేలంగి, ప్రభాకరరెడ్డి, రమణారెడ్డి, ఎస్వరలక్ష్మి, హేమలత, జయకృష్ణ, నాగయ్య పోషిస్తున్నారు.

సమపాళ్లలో నవరసాలు

విజయనిర్మల, హరనాథ్‌ల శృంగారం; విజయలలిత, రాజబాబుల హాస్యం; రాజ

సినిమా డైరీ

● కె. బి. ఫిలింస్ నిర్మించే "ఒప్పందం" చిత్రాన్ని శ్రీ టి. ఎస్. రామారావు ఈ నెల 25 న ఎ వి ఎం స్టుడియోలో డైరెక్టు చేస్తారు. జమున, హరనాథ్ నాయకీ, నాయకులుగా నటించే యీ చిత్రానికి రాజేశ్వరరావు సంగీత దర్శకుడు.

● కె సుబ్బరామదాస్ రాజా పిక్చర్స్ నిర్మించే జానపదాన్ని, శ్రీ వై. వి. రావ్ నిర్మించనున్న క్రుం[illegible] శ్రీ విశ్వప్రసాద్ తయారు చెయ్యబోయే సాంఘికాన్ని డైరెక్టు చెయ్యడానికి అంగీకరించారు.

● పాదరన్ థియేటర్స్ "ఎవరు మొనగాడు" చిత్రంలో టి. ఎల్. కాంతారావు కుమారుడు చిరంజీవి రాజా ఒక ముఖ్య పాత్రను ధరించాడు.

● శ్రీ ఆర్ట్స్ పిక్చర్స్ నిర్మించే సాంఘిక చిత్రాన్ని శ్రీ కమలాకర కామేశ్వరరావు డైరెక్టుచేస్తారు. శ్రీ రామారావు కథానాయకుడిగా నటించేందుకు అంగీకరించారు.

● రష్యాలో జరుగనున్న చిత్ర ప్రదర్శనోత్సవంలో బాపు, రమణల సృష్టి "సాక్షి" పాల్గొంటూంది

● శ్రీ రాజాఆర్ట్స్ కె. ఎస్. గోపాలక్రిష్నన్ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రంలో ఒక ముఖ్య పాత్రను కృష్ణకుమారి ధరిస్తూంది. ఈ పాత్రను మొదట్లో హేమలత కొంతభాగం నటించింది.

● గోపాలక్రిష్ణా ప్రొడక్షన్స్ "కథానాయకుడు" చిత్రం యొక్క షూటింగు సెప్టెంబరు 8 నుండి 14 వరకు ప్రసాద్ స్టూడియోలో జరిగింది. శ్రీ రామారావు, పద్మనాభం, పాల్గొన్నారు. శ్రీ హేమాంబధరరావు డైరెక్టు చేసారు.

● బాబా మూవీస్ "ఉండమ్మా బొట్టుపెడతా" శ్రీ ఫిలింస్ ద్వారా సెప్టెంబరు 27 న విడుదలౌతుంది.


● పద్మావతీ వెంకటేశ్వరా ప్రొడక్షన్స్ వారి "గిరిజాగంగా కళ్యాణం"లో జమున, జగ్గయ్య కాంతారావు శోభన్‌బాబు, మిక్కిలినేని, రమాప్రభ, సురేఖ ముఖ్యపాత్రలను ధరిస్తున్నారు. శ్రీ కమలాకర కామేశ్వరరావు డైరెక్టు చేస్తున్నారు.

● డాక్టరు రాజారావుగారి 5 వ వర్ధంతి త్యాగరాయనగర్‌లోని బెంగాల్ అసోసియేషన్ హాలునందు 8—9—68 న జరుపబడింది.

● ఒుడు ఎ. వి. సుబ్బారావు (జూనియర్) సెప్టెంబరు 13 న ఉదయం 6 గంటలకు బ్లడ్ ప్రెషర్ అధికమై నాగార్జున నగర్‌లో మరణించారు.

● హాస్యనటనలో ప్రత్యేకతను కనబర్చిన లంకాసత్యం తన యింట్లో కాఫీ త్రాగుతూ గుండె ఆగిపోయి మరణించారు.

● ప్రముఖ హాస్యనటుడు నాగేష్ భార్య రజినా జామీనుపై విడుదలైంది. కేసును హైకోర్టులో అప్పీలు చెయ్యడం జరిగింది.


నవభారత్
ఫిలిమ్స్
అగ్గి మీద గుగ్గిలం
దర్శకత్వం: జి. విశ్వనాధం
నిర్మాతలు
పి. ఎస్. ప్రకాశరావు
ఎ. పూర్ణచంద్రరావు
విడుదల!
ఆంధ్ర: పూర్ణా నైజాం: విజయ డిస్ట్రిబ్యూటర్స్
సీడెడ్: జయ లక్ష్మి మైసూర్: సుధా చిత్ర

వాల దౌష్ట్యం, నాగభూషణం మార్య కాంతంల వింత ప్రణయం, సత్యనారాయణ కాంతం సమపాళ్లల్లో వుండి ప్రేక్షకుల్ని నవరసాల్లో నింపేరీతిగా 'నడమంత్రపు సిరి' చిత్రాన్ని తాతినేని రామారావు డైరెక్టుచేసారు. ప్రతిద్రేశ్యం అందంగా కన్పడే విధంగా స్వామి కెమెరా పనిచేసింది. ప్రతి పాట మీ నోట వచ్చేవిధంగా చలపతి రావు సంగీతం సుమధురంగా సమకూరింది. అన్నిరకాల ప్రేక్షకులకు వినోదాన్ని, వికాసాన్ని కల్గించే కథను నిర్మించిన నిర్మాతలు సాంబశివరావు, వందనం ఆశించిన ఫలితాల్ని మీరు తప్పక యివ్వగలరని ఆశిస్తున్నాం. ఈ నెల 20 న రాయలఫిలింస్ నడమంత్రపు సిరిని మీకు చూపించే సన్నాహాలను చేస్తున్నారు.

తండ్రీకొడుకుల పదవీ వ్యామోహం

అది ధూళిపాళ యిల్లు. ఆయన యొక్కైక కుమారుడే సత్యనారాయణ. ఇద్దరికీ పదవీ వ్యామోహం యెక్కువ. ఎవర్ని యెలా నమ్మించాలో, యెలా హెూదాను సంపాయించాలోనని యిద్దరూ తమబుర్రల్ని బ్రద్దలు చేసుకుంటుంటారు. తండ్రి, కుమారులమధ్య జరిగిన సంభాషణను మీరూ తెల్సుకోండి.

సత్యనారాయణ: మీరు మంత్రి—నేను వీరుణ్ణి. మీరు నన్ను సేధిపతిగా నియమిస్తే రాజాగారు కాదనగలరా!

ధూళిపాళ: అదికాదు శకటారీ! మనం సేనాపతికి విషం పెట్టించిన వైద్యుణ్ణి ఎవరో చంపేశారుకదా! వాళ్లెవరో వాళ్ల యెత్తు లేమిటోనని ఆలోచిస్తున్నాను.

సత్యనారాయణ: అతడు బ్రతికి వుంటే మన మోసం బయపడుతుందేమోనని చల్లగా ఆపని నేనే చేసాను.

ధూళిపాళ: బ్రతికించావు, కానీ నీవు కూడ రాజకీయాల్లోకి దిగితే కష్టం, నీ దేహబలాన్నే బాగా వృద్ధిచేసుకో, సేనాధిపతి కావలసిన వాడివి.

సత్యనారాయణ: అయితే సరేలే, అంటూ వెళ్లిపోతాడు. ఈ సన్నివేశం నవభారత్ ఫిలింస్ వారి 'అగ్గిమీద గుగ్గిలం' చిత్రం లోనిది. ధూళిపాళ, సత్యనారాయణలు వన్నిన వన్నాగం, సేనాపతిని చంపించిన కథనంకు కారణం చిత్రం చూస్తే మీకే తెలుస్తుందిగా! చిత్రం చూసేదినం చేరువలోనే వుంది. ఇప్పుడు రీ—రికార్డింగులో పడింది. ఈ చిత్రాన్ని నిర్మాతలు పి. ఎస్. ప్రకాశరావు, ఎ. పూర్ణ చంద్రరావు మీకు కావలసిన హంగులన్నీ పెట్టి భారీ ఎత్తున నిర్మించారు. శ్రీ జి. విశ్వనాథం దర్శకత్వం

మీకు తెలుసా?

అక్కినేని నాగేశ్వరరావు చిత్ర పరిశ్రమకువచ్చి సరిగ్గా 25సంవత్సరాలయింది.

హాస్యనటుడు పద్మనాభం మద్రాసుకు వచ్చి సరిగ్గా 25 సంవత్సరాలయింది

ప్రభాకరరెడ్డి సినిమాల్లో రాక మునుపు బుర్రకథలు చెప్పేవారు

'ఇల్లాలు' చిత్రంలో గీతాంజలి ద్విపాత్రాభినయం చేసింది.

ప్రముఖ నటుడు నాగభూషణం ప్రతినెలా మొదటివారంలో తన ట్రూప్‌తో నాటకం ప్రదర్శిస్తారని మీకు తెలుసా?

వేణు ఛాయాగ్రహణం, సత్యం సంగీతం సమపుజ్జీగా రంగరించుకున్న 'అగ్గిమీద గుగ్గిలం' మీకు చూపించే బాధ్యత పూర్ణా వారిది.

ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణ

గుమ్మడి, అల్లురామలింగయ్య హాలులో కూర్చునివుంటారు. ప్రభాకరరెడ్డి మరి కొంతమంది దీనంగా అక్కడికి వస్తారు శ్రీమతి జమున ఆవేదన ఆందోళనలతో సతమత మవుతూవుంది. అమ్మలక్కలు గుసగుసలు ప్రారంభించారు. అల్లు రామలింగయ్య గొంతు సర్దుకుని ముందుకు వచ్చి యిలా అంటాడు.

రామలింగయ్య: ఉష్! ఎవరి మటుకు వాళ్లు మాట్లాడితే ఏం ప్రయోజనం ? నాకూ వుంది బాధ. వాళ్లు బ్రతకటానికి ఆధారమేదో అది చెప్పండి.


ప్రభాకరరెడ్డి: కావలసినోడ్ని, నాకు తప్పదుగా నాయింటికే తీసుకు పోతాను

రామలింగయ్య: మంచిదే, కానీ లోకం హర్షించదు. శాస్త్రాలు సమ్మతించవు. సూత్రధారణ లేనిదే ఆమె నీ యింటవుంటె ఊరు ముక్కుమీద వేలేసుకోదూ!


గ్రామస్థుడు: పంతులుగారు చెప్పింది ధర్మమే.

\ అల్లురామలింగయ్య ధర్మమా, వేదం


27—9—68



'నడమంత్రపుసిరి'లో రాజ్ బాబు, విజయలలిత


నవజ్యోతి పిక్చర్సు
నడమంత్రపుసిరి
నిర్మాతలు
సాంబశివరావు, వందనం
దర్శకుడు
తాతినేని రామారావు
రాయల
రిలీజ్
KE

పరిచయం:



సహకార దర్శకుడు

రావు గోపాలరావు

శ్రీభమిడిపాటి రాధాకృష్ణ విరచితం బయిన "కీర్తిశేషులు" నాటకంలోనిమురారి పాత్రను అద్భుతంగా పోషించి విజ్ఞుల, పాత్రకేయుల ప్రశంసల నందుకున్న శ్రీ రావు గోపాలరావు షుమారు 20 నాటక, నాటికల్లో ప్రముఖ పాత్రనులను పోషించడమేగాక వాటికి దర్శకత్వం వహించి ఆంధ్రదేశంలో ఖ్యాతి గడించారు. ఒకరోజున దర్శకులు శ్రీ రామినీడు యితగాడి నాటకాన్నొకదాన్ని చూచి, ముగ్ధుడై వెంటనే 'భక్తపోతన'కు సహకార దర్శకుడిగా నియమించారు.

"భక్తపోతన" కాగానే పూరువెళ్ళి నాటక రంగంలోని లక్షణ లక్ష్యాలను గూర్చి అనేక సభల్లో ప్రసంగిస్తూ వచ్చారు. ఒకానొక రోజున రామినీడు వద్ద నుండి టెలిగ్రాం రావడం, పెట్టే బేడాతో మద్రాసుకు రావడం, "బంగారు సంకెళ్ళు"కు అసోసియేట్‌గా పని చెయ్యడం జరిగింది.

దర్శకునికి సహకరిస్తూ, ఆర్టిస్టుకు సన్నివేశాన్ని విపులీకరించి చెప్తూ, సంభాషణలను పరిశీలిస్తూ, సన్నివేశ ఔచిత్యాన్ని గుర్తెరిగి తనకిచ్చిన కార్యాన్ని సక్రమంగా నెరవేర్చడమే సహకార దర్శకుని ధర్మం అంటూ దర్శకునికి తన సహకార దర్శకునిపై సంపూర్ణ విశ్వాసం అవసరం అంటాడు రావు గోపాల రావు.

శ్రీ రామినీడు తనకు స్వేచ్ఛను, బాధ్యతను అప్పగించి దర్శక శాఖను క్షుణ్ణంగా తెల్సుకునే ఆసక్తిని కల్గించారని చెప్తూ, ముమ్ముందు ఎడిటింగ్ శాఖలో ప్రవేశం యేర్పరచు కొని ఒక మంచి దర్శకునికి తగ్గ సహకార దర్శకుడనిపించుకోవాలని వుంది. అని ముగించాడు రావు గోపాలరావు.

సినిహా

బసవయ్యగారూ చూశారుగా పరిస్థితి. మీకు తప్పదు.


గుమ్మడి: నేను మాత్రం కాదంటున్నానా? నిరభ్యంతరంగా యిక్కడే వుండమనండి.

అల్లు రామలింగయ్య: మొత్తానికి బసవయ్య అనిపించుకున్నారు. అమ్మా మాణిక్యమ్మగారూ! యీ గ్రామానికి మీరు కన్నతల్లి వంటివారు, పుట్టెడు దుఃఖంలో వున్న వీళ్ళని మీరే కడుపులో పెట్టుకుని వోదార్చాలి! అమ్మాయ్ తులసీ! అదృష్టవంతురాలివి. మంచి అండ దొరికింది.

ప్రభాకరరెడ్డి: పంతులుగారూ! ఆ అక్షింతలు తొందరలో పడేలాగ కాస్త దుర్భిణీ వేయించాలి!' హృదయ స్పందన కల్గించే ఈ సన్నివేశం బాలా ప్రొడక్షన్స్ 'బంగారు సంకెళ్ళు' లోనిది. శ్రీ వి. సత్యనారాయణ నిర్మించిన యీ చిత్రానికి శ్రీరామినీడు దర్శకులు. ఇందులో బసవయ్యగా గుమ్మడి, జోగులుగా ప్రభాకరరెడ్డి, తులసిగా జమున, మాణిక్యమ్మగా టి. జి. కమలాదేవి, పంతులుగా అల్లురామలింగయ్య నటించారు. తులసి బసవయ్య యింట్లో యెందుకు వుండాల్సి వచ్చింది; జోగులుకు తులసి యేమవుతుంది అన్న ప్రశ్నలకు సమాధానం 'బంగారు సంకెళ్ళు' చిత్రం చూసినప్పుడు తెలుస్తుంది. ఈ చిత్రంలో జమున ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణ. నాయకుడు హరనాథ్, ఒక ముఖ్యపాత్రను బాలయ్య, అతిథిగా రామకృష్ణ నటించిన యీ చిత్రానికి సంగీతాన్నిపూర్ణచంద్రరావు, కెమరాను స్వామి, కళను రాజేంద్రకుమార్, కూర్పును అంకిరెడ్డి, రచనను దాసం గోపాలకృష్ణ నిర్వహించారు.

హాస్యనటుని రజితోత్సవం

ఈవారం పత్రిక మీ చేతిలో వుండేసరికి హాస్యనటుడు పద్మనాభం రజతోత్సవ సంవత్సరం ప్రారంభమవుతుంది. గత 25 సంవత్సరాలుగా హాస్యనటనలో నూతన రికార్డులను సృష్టిస్తూ తనపై ప్రేక్షకులకు ప్రత్యేక అభిమానం యేర్పరచుకున్న పద్మనాభం యీ సంవత్సరం దర్శకుడిగా మీకు పరిచయం కాబోతున్నారు. 'శ్రీ రామకథ' విడుదల కాగానే మరొక భక్తిరస ప్రధానమైన కథను నిర్మించడానికి నిశ్చయించినట్లు వెల్లడించారు. పరిశ్రమలో మార్పులు వస్తున్నాయిగానీ — పద్మనాభంలో గోరంత అహమో, అహంభావమో యేర్పడలేదు ఈ సంవత్సరంనుండి పాత్ర స్వభావాలు బాగుంటేనే స్వీకరిస్తూ, ప్రేక్షకులకు యెల్లప్పుడూ తన పాత్రలో కొత్తదనాన్ని చూపించడానికి ప్రయత్నించేందుకు పూనుకుంటానని వ్యక్తపర్చారు. ఈ సంవత్సరం పరిశ్రమకు, యిహానికి దూరమయిన నటుడు కోటేశ్వరరావుకు కొంత ద్రవ్యాన్ని ప్రోగుచేసి వారి కుటుంబానికి యిచ్చేందుకు నిశ్చయించారు. —శ్రీనివాస్



'బంగారుపిచిక'లో చంద్రమోహన్, విజయనిర్మల

సమీక్ష :

బంగారు పిచిక

చలనచిత్రరంగాన్ని కొత్త మలుపు తిప్పి చైతన్యవంతం చెయ్యాలని బంగారు కలలు కనేవారిలో 'బాపు, ముళ్ళపూడి వెంకట రమణల' జట్టు ఒకటి. శ్రీ గణేశ్ పిక్చర్స్‌వారి 'బంగారు పిచిక'లో వీరి ఆదర్శాన్ని మరొకసారి నిలదొక్కుకున్నారు.
మామూలు చిత్రాలలాగా ఈ చిత్ర కథలో కూడా రొమాన్సు వుంది. అయి రొమాన్సులో కథ వేరు. ఒక అబ్బాయి ...మ్మాయి రొమాన్సుని అందంగ ...పించిన కొద్ది చిత్రాల్లో ఇదొకటి. ...తే కొన్నిబాక్సాఫీసు సూత్రాలని కూడా ...టలో వుంచుకున్నందువల్ల కథ ...ంభంలోను అంతంలోను అంతగా ...దనం కనిపించదు. చిత్రీకరణలో ...్యకత ఈ వరసవారీతనాన్ని కొంతవరకు ...ప్పడానికి ప్రయత్నం చేసింది. కథలో ...తగ్గనందువల్ల విసుగు కలిగినా- ...వినోదం, సంగీతం ప్రేక్ష ...వలకుండా కూర్చోబెడతాయి ...యువకుల్ని బాగా ఆకర్షించే చిత్రీ ...రాస్తుంటే — ఇది యువతరం ...ంచిన 'చిత్రమా' అనిపించకపోదు ...న్నదిగా కన్పించినా అందులో ...నీతికూడా వుంది కొడుకు ...మాహించిన ఒకానొక రాజా ...ఇంట్లోనుంచి పారిపొమ్మం ...పోయిన ఆ బంగారు పిచికకి ...రు చిలక తోడవుతుంది ...యిమూ తారసపడి నందు ...థ కంచికి
...గా చంద్రమోహన్ నటన ...వృతగ్గది కప్పుడున్న హీరో ...నటన కనబరిచి చిత్రాన్ని ...అతని జోడీ విజయనిర్మల ...నటించింది తదితర ముఖ్య ...రామన్నపంతులు, శాంతకుమారి, ...ంజలి, రాజబాబు, రంగారావు, ...ణం మొదలైన వారి పాత్రోచితమైన ...కథని పట్టుగా నడిపించింది ...ద పాటలు, కె వి మహదేవన్ ...చిత్రానికి బీపగ్రం. ముళ్లపూడి ...రమణ రచన చేశారు దర్శకుడు ...నిర్మాతలు కె వెంకట్రామరాజు, ...సన్ మూర్తి

— సీతారాజు



పాత బొమ్మలు - కొత్త కబుర్లు

ఈ బొమ్మలో వున్న అమ్మాయి ఎవరో తెలుసా? జ్ఞాపకం తెచ్చుకోవాలని మీలో కొందరు చాలా గట్టిగా ఆలోచిస్తున్నా జ్ఞాపకానికి రానంతటి పాత చిత్రంలోని దీ స్టిల్ అయినా మరోసారి ప్రయత్నించి చూడండి!

ఇపుడు చెప్పగలరా—నే చెప్పనా?

ఈ బొమ్మలోవున్న అమ్మాయి ఒకనాటి నాయిక వాహినీవారు 1940 లో నిర్మించిన "సుమంగళి" చిత్రంతో కుమారి మద్రాసు న్యూటోన్ స్టూడియోలో తయారయిన యీ చిత్రానికి శ్రీ బి ఎన్ రెడ్డి దర్శకత్వం వహించారు

* * *

ఈ అమ్మాయి పేరు సరస్వతి తన క్లాస్ మేట్ ఉన్నత విద్యకోసం దూరతీరాలకు వెళు తుంటే స్టేషన్‌కివెళ్ళి అతన్ని రైలెక్కించి వీడ్కోలుచెప్పి యింటికి తిరిగి వస్తోంది అతను కేవలం క్లాస్‌మేటేకాదు మనసిచ్చిన వాడూ, తన మనసుకు నచ్చినవాడూ — కాబోయే తన జీవిత భాగస్వామిని సాగనంపి వస్తున్నపుడు ఏర్పడ్డ సంతోష తరంగాల మధ్య తేలిపోతున్న దృశ్యం

* * *

"నాటి రోజుల్లో పనిమీద దృష్టి కనపరచి శ్రమించేవారు నంబర్ ఆఫ్ పిక్చర్స్ ఇవ్వ వచ్చేవికావు ఆర్టిస్టులకి మంత్లీ ఎలవెన్సులూ ఆ తర్వాత కొంత మొత్తం ఇచ్చేవాళ్ళం చిత్ర నిర్మాణ కాలం పూర్తయ్యేంతదాకా నటీ నటులు మాతో ఉండాల్సి వచ్చేది

"ఇన్నేళ్ళు గతించినా నాటి ఉత్సాహం, శ్రద్ధ నేటికీ నాలో ఉన్నాయి" అన్నారు నవ్వుతూ—ప్రసిద్ధ దర్శక నిర్మాత శ్రీ బి ఎన్ రెడ్డి

—మోహన్‌కుమార్

...బృహత్కథామంజరి

(11-వ పేజీ తరువాయి)

జాలపాదుడు ఏమీ మిగుల్చకుండా చరువును తినడం వల్ల దేవదత్తునికి ఏమీ లేకపోయింది. "చూచావా? ఈ కృతఘ్నుడు నన్ను మోసంచేశాడు" అని ఆలోచిస్తూ దుఃఖంతో అతనిపై కసి తీర్చు కుందామని అనుకున్నాడు. కాని, ఎట్లా తీర్చుకో గలడు? జాలపాదుడు గగన విహారం చేస్తున్నాడు. తనేమో భూమిమీద వున్నాడు. అతనికి కసి తీర్చుకో డానికి ఒకే ఉపాయం కనిపించింది. బేతాళుణ్ణి వశపరచుకుంటే, అంతా సవ్యంగా జరుగుతుం దను కున్నాడు. తన మాంసాన్నే కోసి నివేదించి, సాధన చేశాడు. బేతాళుడు అతనిని అనుగ్రహిం చాడు. బేతాళునే ఎక్కి గగన మార్గంలో వెళ్ళి, విద్యాధర లోకంచేరి, అక్కడ జాలపాదుణ్ణి చూచాడు. యక్షజాతి శాపం నుంచి విముక్తురాలైన విద్యు న్మతి కూడా అక్కడే వుంది. దేవదత్తుడు జాల పాదుని చంపక, బేతాళుని ద్వారా అతనిని మళ్ళీ భూలోకంలో పడవేయించాడు. తను విద్యాధర రాజయ్యాడు. అలాగే నీవూ ముందు శుభాల పడయ గలవు.

ఈ కథ విని శక్తిదేవుడు సంతోషించాడు.

బిందులేఖ మళ్ళీ ఇలా అతనితో "ఇక నీవు త్వరగా నా గర్భం భేదించు. ఇది నీకు అశుభం కలిగించదు" అని అన్నది. అంతలోనే ఆకాశం నుంచి "శక్తిదేవా త్వరలో ఈమె గర్భాన్ని భేదించు. భేదించు. నీవు కనకపురికి రాజువై వ్యోమచారుడి అవుతావు." అని ఆ శరీరవాణి వినిపించింది.

శక్తిదేవుడు ఇక మారు చెప్పక ఆ విధంగానే చేశాడు. అతడు బిందులేఖ గర్భం చీల్చగానే, ఆమె తన శరీరం వదలి ఆకాశానికి ఎగిరింది. అక్కడి నుంచే, "ఆ గర్భం కంఠాన్ని బాగా పిసుకు. గట్టిగా పిసుకు." అని బిందులేఖ అన్నది. ఆ మహా శయుడు, ఆమె మాట ప్రకారం ఆ పిండం కంఠాన్ని పిడికిలితో గట్టిగా పట్టుకున్నా. అలా గట్టిగా పిసకగానే ఆ పిండం పెద్ద మైంది. నల్లతాచు పాములాగ మెరిసిపోసాగి దాని కాంతికి ఆకాశంలో నల్లకలువల వనాలు సించినట్లు అయింది. శక్తిదేవుడు విస్తుపో చూస్తూ వుండిపోయాడు.

బిందులేఖ వెళ్ళిపోగానే, దాశరాజకన్య బిం మతి అతని వద్దకు వచ్చింది, "ప్రియుడా, లభించిన ఈ ఖడ్గం, విద్యాధర పదవిని ప్ర దించేది. నేను, కనకరేఖ, ఇప్పుడు వెళ్ళిపోయి బిందులేఖ నీవు కనకపురిలో చూచిన పక్షి చచ్చి పడినట్టి వారము. మేమందరం ఈ జన్మలు పొందాము. మా పెద్దక్క ప్రభ కనకపురిలోనే వుంది. మా శాపం తొలిగింది. త్వరగా రా. కనకపురికి వెళ్ళ అని అన్నది.

శక్తిదేవుడు ఆ ఖడ్గం పట్టుకుని, పాటే ఆకాశానికి ఎగిరాడు. కనకపురి మన్మథ సముద్రానికి చంద్రిక లనదగిన కన్యలను వివాహమాడాడు. విద్యాధరు మహానందంతో గడిపాడు. తర్వాత ఆ ఖడ్గ విద్యానిపుణుడు కావడంవల్ల పేరు పొందాడు.

"బహు కాలానికి ఇలాటి పదవి పొందిన శక్తివేగుణ్ణి నేనే, వత్సరాజ కుమారుడు నరవాహన దత్తుని వచ్చాను. సర్వవిద్యా ధరులకు అధి కుమారుణ్ణి చూచాను. స్వస్తి. ఇ మళ్ళీ కలుసుకుందాము" అన్నాడు.


వత్సరాజు అతని తియ్యని మాట అతనికి అమృత వర్షంలో తడిసినట్టం షంతో నవ్వులు వెలువడ్డాయి. ఆ ప్రవాహం అతని కుమారుణ్ణి ము అతని కీర్తి మరింత ధవళమయింది.

మహాసత్వవంతుడైన విద్యాధర రాజు శక్తి దేవుడు వత్సరాజు వద్ద సెలవు పుచ్చుకొని, ఆ శానికి ఎగిరాడు. అతడు ఎగిరిపోతూంటే అత చెవిలోని మెరిసిపోయే కుండలాలు కదిలాం అది చూస్తే దిక్కులకు సూర్యుల దండలు నట్టు అనిపించింది.

(ఇంకా ఉం

ఆటలు

బలవంతపు విరాళాలు



నయిరోబీనుంచి వింతవార్త. అక్కడి పత్రికలు భారత—కెన్యా హాకీపోటీలకి వెళ్ళరుట! ఇది ఎందుకు జరిగిందీ, అంటే అక్కడి హాకీ ఎసోసియేషన్ వారు ఫోటో గ్రాఫర్లకీ, రిపోర్టర్లకీ ఉచితంగా పాస్‌లు ఇవ్వమన్నారుట. ఒక్కొక్క పాస్‌కీ సుమారు45 రూపాయల చార్జి కట్టమన్నారుట. దానికి పత్రికల వాళ్ళు ఒప్పుకోలేదు. తర్వాత ఎసోసియేషన్ ఉచితంగా ఇస్తామన్నా అక్కర్లేదన్నారు.....

హాకీ సంఘం అధికారులు తమకి ఆర్థిక మయిన ఇబ్బందులు ఉండటంచేత ఈ పని చేశామని వాదిస్తున్నారు.

నయిరోబీలో "సన్‌డే నేషన్" అనే పత్రిక ఉంది. అది ఆగాఖాన్‌ది. ఆ పత్రిక భారత హాకీ బృందానికి ఒక తంతి పంపి చింది. తాము పోటీలకి రాలేనందుకు క్షమా ర్పణ కోరుకుంది.

ఇది చర్చనీయమయిన విషయం. పత్రి కలవారు టిక్కెట్టు కొనుక్కోలేరని కాదు. వారు ప్రజలకి తగిన సమాచారం ఇవ్వా లనే కర్తవ్యాన్ని మరిచి పోతున్నారనీ కాదు.

ఏ ఆటకయినా తగిన ప్రచారం ఉంటేనే దాని స్థాయి పెరుగుతుంది. ఆటగాళ్ళలోనూ, అధికారులలోనూ కూడా బాధ్యత పెరిగే అవసరం ఈ ప్రచారం వల్ల పెరుగు తుంది. సమాజ జీవితానికి సంబంధించిన ఏ విషయ మయినా ఇంతేకదా!

ఆర్థిక మయిన ఇబ్బందులు ఉండటం ఒకటి— వీటివల్ల కొన్ని పాస్‌లు ఇవ్వలే మనటం మరొకటి. సామాజిక వ్యవహా రాలన్నిటిలోనూ పత్రికలు ఎటువంటి ప్రచారం ఇవ్వటానికీ, ఆ విధంగా సమా జానికి మంచి చెయ్యటానికీ వెనుతియ్య లేదు. పత్రికలవారు హాకీ పోటీలని గురించి రాస్తే, బొమ్మలు వేస్తే ఆ పోటీలకి మంచి ప్రచారం జరుగుతుందేకాని కష్టం రాదు. అసలు కలెక్షన్లు ఎక్కువ అవుతాయి.


పోటీలకి రాకపోతే ఎక్కువ నష్టపోయేది ఆటగాళ్ళేకాని పత్రికలు కావు. అవసర మయితే పాస్‌లని 'రేషన్' చెయ్యవచ్చు. అంతేకాని, బిగించి కూర్చున్నంత మాత్రాన కలిగే లాభం ఏమీలేదు.

పత్రికా విలేఖరిగా నా అనుభవంలో కొన్ని పత్రికలు, విలేఖరులు ఉచితమయిన పాస్‌ల కోసం ఎగబడతారని నాకు బాగా తెలుసు. అతిగా అడిగేవారికి ఇవ్వకపోతే సరి!

పోటీలు కేవలం ధర్మం కోసం వేశారను కోండి, అప్పుడు పత్రికలవారిని విరాళాల కోసం అడగవచ్చు. ఇలా అడిగిన సందర్భాలూ, ఇచ్చిన సందర్భాలూ కూడా ఉన్నాయి. నాకు తెలుసు. 'యుద్ధ నిధు'లకి నేను స్వయంగా విరాళాలు ఇచ్చాను— ఆటల పోటీల కలె క్షన్లు నిధులకి వెళ్ళిన సందర్భాలలో. అదంతా ఇష్టపడి ఇచ్చినవి. పాస్‌లు ఇవ్వననటం బల వంతపు విరాళాలు అడగటమే.

—కె. ఎస్. నరసింహన్

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.




వైద్యులు అభిలషిస్తారు
ఎవరెడి
టార్చ్ టైపు నం. 459
ఇది చిన్నది, చేతికి అనువుగా ఉ
మంచి కాంతి పుంజాన్ని కలిగిస్తుంది
వ్యక్తికి ప్రత్యేక అవసరాలకు ఎవరెడి
విధానించబడ్డాయి.
విస్తృతశ్రేణి సైజులలో రకాలలో
కావలసినవి తీసుకోండి.
తయారీ:
యూనియన్ కార్బైడ్
భారతదేశంలో అనుభ
టార్చి తయారీదారు